సూర్య
నేటి దినపత్రిక
19 వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శుక్రవారం | 5 డిసెంబర్ 2025 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 45
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతఋతువు, మార్గశిర మాసం శుక్ల పక్షం బహుళ పాడ్యమి తె.3.04, రోహిణి మ.1.34, వర్జ్యం రా.6.47 నుంచి 8.17 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.32 నుంచి 9.16 వరకు తిరిగి మ.12.12 నుంచి 12.56 వరకు

## పుతిన్ పర్యటనలో
# ప్రోటోకాల్ బ్రేక్

- భద్రతా నియమాలు పక్కన పెట్టి పుతిన్‌కు ప్రధాని ఆలింగనం
- రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీకి చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్
- విమానాశ్రయానికి స్వయంగా వెళ్లి స్వాగతం పలికిన ప్రధాని మోడీ
- ఇరువురు నేతలు ఒకే కారులో ప్రయాణించి స్నేహబంధాన్ని చాటుకున్న వైనం
- రక్షణ, వాణిజ్యం, ఇంధన రంగాలపై జరగనున్న కీలక చర్చలు
- ఉక్రెయిన్ యుద్ధం తర్వాత పుతిన్ భారత్‌లో పర్యటించడం ఇదే ప్రథమం



6 లో

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారతదేశానికి చేరుకున్నారు. ఢిల్లీ శివార్లలో ఉన్న పాలం ఎయిర్ పోర్టులో దిగిన ఆయనకు ప్రధాని నరేంద్ర మోదీ ఘన స్వాగతం పలికారు. మోదీ తన భద్రత నియమాలు పక్కన పెట్టి, పుతిన్ వద్దకు వెళ్లి ఆత్మీయ ఆలింగనం చేసుకోవడం ఇరు దేశాధినేతల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలను తెలియజేసింది.

## విలక్షణంగా రాజధాని
# భవన నిర్మాణాలు

- రాజధానిలో గవర్నర్ నివాసం లోక్ భవన్ నిర్మాణానికి అథారిటీ ఆమోదం
- రూ.7380 కోట్ల నాబార్డు రుణ స్వీకరణకు అంగీకారం
- తెలుగు వైభవంగా నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహం
- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం



2 లో

రాజధాని అమరావతిని ఓ క్రియేటివ్ సిటీగా తీర్చిదిద్దనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మించే ప్రతీ భవనం విలక్షణంగా ఉండాలని ఆయన సూచించారు. నిర్మించే ప్రతీ భవనం ప్రస్ఫుటంగా కనిపించే విధంగా, పచ్చదనంతో అలరారేలా నిర్మించాలని పేర్కొన్నారు. రాజధాని నగరంలో భవనాల డిజైన్ల కోసమే గతంలో విస్తృతంగా అధ్యయనం నిర్వహించామని సీఎం స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశమైంది. సీఆర్డీఏ, ఏడీసీ ప్రతిపాదించిన కొన్ని అంశాలకు ఆమోదాన్ని తెలియచేసింది. అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్ లో గవర్నర్ నివాస సముదాయం లోక్ భవన్ నిర్మాణం కోసం చేసిన ప్రతిపాదనలకు అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. రూ.169 కోట్ల వ్యయంతో లోక్ భవన్ నిర్మాణాలు చేపట్టనున్నారు. రూ. 165 కోట్ల వ్యయంతో ఏపీ జ్యూడిషియల్ అకాడెమీ నిర్మాణ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది.

## ప్రతిపక్ష నేతను ఎందుకు కలవనివ్వడం లేదు?

- పుతిన్ పర్యటనలో విపక్షానికి ప్రాధాన్యం ఉండదా?
- కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ



6 లో

## జిల్లాను వ్యవసాయ పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చేస్తా



2 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## కూటమి నాయకుల ఐక్యతే
# రాష్ట్రాభివృద్ధికి మూలం

- 15 ఏళ్లు ఇదే స్ఫూర్తి కొనసాగితే అభివృద్ధి సుస్థిరమవుతుంది
- వైసీపీ పాలనలో దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెడుతున్నాం
- చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్స్ ఉంటే కలిసి మాట్లాడుకుందాం
- చిత్తూరులో కూటమి పార్టీల నాయకులతో ప్రత్యేకంగా సమావేశమైన ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్

"వర్షించని మేఘం... శ్రమించని మేధావి" ఉన్నా, లేకపోయినా ఒక్కటే. అలాగే కూటమి ప్రభుత్వానికి ఇంత బలం ఉండి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవస్థల్లో మార్పులు తీసుకురాకపోతే మనకు ఎన్ని పదవులు ఉన్నా నిష్ప్రయోజనమే అని ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో సమూల మార్పులు తీసుకురావాలనే రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసులు ప్రారంభించామని, ఏళ్ల తరబడి ప్రమోషన్లకు నోచుకోని 10 వేల మంది పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించగలిగామని అన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా పదోన్నతి ఎంత కీలకమో తెలుసు కాబట్టే... ఎటువంటి పైరవీలకు తావు లేకుండా అర్హతే ఆధారంగా ఉద్యోగులకు పదోన్నతలు కల్పించామన్నారు.



2 లో

## పుష్కరాలకు ముందే
# పోలవరం ప్రాజెక్ట్ పూర్తి

- జగన్ విధ్వంసంతో మళ్లీ నిర్మిస్తున్న డయా ఫ్రమ్ వాల్ ఫిబ్రవరికి పూర్తి
- ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్ష చేసిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. 'నిమ్మల'

ఆంధ్రుల జీవనాడి, రాష్ట్ర ప్రజలకు వరం అయిన పోలవరం ప్రాజెక్టును నిర్ణయించిన గడువు 2027 డిసెంబరు కన్నా ముందుగానే, అదే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలు నాటికే పూర్తిచేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లాలో పోలవరం ప్రాజెక్టు పనులను, పురోగతిని ఆయన గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు పవిత్ర గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేసే విధంగా అధికారులు, ఇంజనీరింగు నిపుణులు, నిర్మాణ ఏజెన్సీలు మరింత చురుగ్గా పనిచేయాలని సూచించారు.



2 లో

## లాభాల్లో స్టాక్
# మార్కెట్‌లు



5 లో

- ఆర్బీఐ పాలసీకి ముందు మార్కెట్ల రికవరీ
- 150 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- అమెరికా డాలర్‌తో పోలిస్తే బలపడిన రూపాయి విలువ
- మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీల్లో కొనసాగిన బలహీనత
- ఆర్బీఐ పాలసీ నిర్ణయంపై వేచిచూస్తున్న ఇన్వెస్టర్లు

## అంతా ఇంతే!





ఏ పురుగును చూసినా భయం అవుతోంది మావా !

## పట్టిసీమలో
# 'మెగా' దోపిడీ!

- అమర్చని పైపులకూ బిల్లులు!
- 21.99 ప్రీమియం 600 కోట్లు అదనపు ఖర్చు
- పీఏసీలో పట్టిసీమ అవినీతిపై కూటమి సభ్యుల ఎదురు దాడి
- పట్టిసీమ లెక్కలు తెరిచితే పాలనలో దాగిన పెద్ద దందా బయటపడింది

పట్టిసీమ ఎత్తిపోతల పథకంలో జరిగిన అవినీతిపై టీడీపీతో జత కట్టిన జనసేన, బీజేపీ సభ్యులే తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రెండు రోజులపాటు వివిధ ప్రభుత్వ పథకాల అమలు, అక్కడి అవినీతపై చర్చించి ప్రభుత్వానికి నివేదిక పంపాల్సిన పీఏసీ సమావేశం ఒక్కరోజుతోనే అర్ధంతరంగా ముగిసిపోయింది. పట్టిసీమలో జరిగిన అవినీతిపై వైసీపీ శాసన సభ్యులు ఎప్పటి నుంచో తీవ్రస్థాయిలో ఆరోపణలు చేస్తున్నారు. అవన్నీ వాస్తవాలకు దగ్గరగానే ఉన్నాయని కూటమి ప్రభుత్వంలోని జనసేన, బీజేపీ శాసన సభ్యులు మంగళవారం నాటి సమావేశంలో ధ్వజమెత్తుతుంటే టీడీపీ శాసన సభ్యులు బిత్తరపోయారు.



7 లో

## అబద్ధాలకు అంబాసిడర్
# పులివెందుల ఎమ్మెల్యే

- పాలన ఓర్వలేకనే జగన్ నీచ ఆరోపణలు
- జగన్ 5 ఏళ్ల పాలన అబద్ధాలన్నీ 18 నెలల్లో కూటమి బట్టబయలు చేసింది
- రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వని జగన్‌కు మాట్లాడే అర్హతే లేదు
- గత ప్రభుత్వం 1674 కోట్లు ధాన్యం బకాయిలు చెల్లించకపోతే కూటమి ప్రభుత్వం చెల్లించింది
- మద్దతు ధరల కోసం రైతులకు 16 నెలలో 800 కోట్లు ఖర్చుచేశాం
- వాస్తవాలపై బహిరంగ చర్చకు జగన్‌తో తాను సిద్ధమని సవాలు విసిరిన మంత్రి అచ్చెన్న

రైతులను, ప్రజలను ఎప్పటికప్పుడు తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్యే వైఎస్ జగన్ మరోసారి అబద్ధాలతో ప్రచారం చేయడం దారుణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. గత ఐదేళ్ల పాటు జగన్ నడిపిన తుగ్లక్ పరిపాలనే వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయడానికి ప్రధాన కారణమని, ఇప్పుడు ఆ వైఫల్యాలను దాచిపెట్టేందుకు అబద్ధాల అంబాసదర్‌లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు, పంట కొనుగోళ్ల వేగం, తక్షణ సహాయ చర్యలపై స్పష్టమైన సమాచారాన్ని ఉన్నట్టుండి వక్రీకరించి ప్రజలో గందరగోళం సృష్టించడం జగన్‌కు అలవాటైపోయిందని మంత్రి పేర్కొన్నారు.



2 లో

18 నెలల్లో రూ.20 లక్షల
## కోట్ల పెట్టుబడులు



2 లో

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సీబీఎన్ బ్రాండ్ తో పెద్ద ఎత్తున ఇన్వెస్టర్లు ముందుకు రాగా 18 నెలల్లోనే 20 లక్షల కోట్ల వరకూ పెట్టుబడులు సాధించగలిగామని మంత్రులు కందుల దుర్గేష్, భరత్ వెల్లడించారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని పబ్లిసిటీ సెల్ విభాగంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఐపీబీలో ఆమోదం పొందిన పెట్టుబడులను వివరించారు.




# విలక్షణంగా రాజధాని భవన నిర్మాణాలు

**• రాజధానిలో గవర్నర్ నివాసం లోక్ భవన్ నిర్మాణానికి అథారిటీ ఆమోదం • రూ.7380 కోట్ల నాబార్డు రుణ స్వీకరణకు అంగీకారం • తెలుగు వైభవంగా నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహం • ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధాని అమరావతిని ఓ క్రియేటివ్ సిటీగా తీర్చిదిద్దనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మించే ప్రతీ భవనం విలక్షణంగా ఉండాలని ఆయన సూచించారు. నిర్మించే ప్రతీ భవనం ప్రస్ఫుటంగా కనిపంచే విధంగా, పచ్చదనంతో అలరారేలా నిర్మించాలని పేర్కొన్నారు. రాజధాని నగరంలో భవనాల డిజైన్ల కోసమే గతంలో విస్తృతంగా అధ్యయనం నిర్వహించామని సీఎం స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశమైంది. సీఆర్డీఏ, ఏడీసీ ప్రతిపాదించిన కొన్ని అంశాలకు ఆమోదాన్ని తెలియచేసింది. అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్ లో గవర్నర్ నివాస సముదాయం లోక్ భవన్ నిర్మాణం కోసం చేసిన ప్రతిపాదనలకు అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. రూ.169 కోట్ల వ్యయంతో లోక్ భవన్ నిర్మాణాలు చేపట్టనున్నారు. రూ. 165 కోట్ల వ్యయంతో ఏపీ జ్యూడిషియల్ అకాడెమీ నిర్మాణ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. అలాగే 2024-25 వార్షిక గణాంకాల నివేదికలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పనకు నాబార్డు నుంచి రూ. 7,380 కోట్ల రుణాన్ని తీసుకునేందుకు సీఎం అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ అంగీకారాన్ని తెలిపింది. ఇ-3 సీడ్ యాక్సెస్ రహదారిని ఎన్ హెచ్ 16 జాతీయ రహదారితో అనుసంధానించేందుకు రూ.532 కోట్లతో టెండర్లను పిలిచేందుకు కూడా అథారిటి ఆమోదాన్ని తెలియచేసింది.

**తెలుగు ప్రజల ప్రాజెక్టుగా ఎన్టీఆర్ విగ్రహం**

రెండో విడత భూసమీకరణకు సంబంధించిన నోటిఫికేషన్, ఎల్పీఎస్ ప్రణాళికలకు ముఖ్యమంత్రి ఆమోదాన్ని తెలిపారు. ప్రస్తుతం రాజధాని పరిధిలో చేపట్టిన నిర్మాణాల్లో 85 పనులు జరుగుతున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వ భవనాలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అఖిల భారత సర్వీసు అధికారులు, జడ్జిలు, ప్రభుత్వ ఉద్యోగుల నివాస భవనాలతో పాటు రహదారులు, విద్యుత్, నీటి సరఫరా, ఎల్పీఎస్ లే అవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన లాంటి వేర్వేరు పనులు వేగంగా జరుగుతున్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యతపై ఎక్కడా రాజీ వద్దని తేల్చి చెప్పారు. నిర్దేశిత గడువు కంటే ముందే భవన నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. సీఆర్డీఏ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో బ్యూటిఫికేషన్ పనులు కూడా చేపట్టాలని సీఆర్డీఏను ఆదేశించారు. తెలుగు ఆత్మగౌరవానికి, వైభవానికి ప్రతీకగా నీరుకొండ వద్ద ఎన్టీఆర్ విగ్రహం నిర్మించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.

ఈ విగ్రహం ఏర్పాటుకు సంబంధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న వేర్వేరు ప్రాజెక్టులను అధ్యయనం చేయాలని అన్నారు. తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు, అల్లూరి, పొట్టిశ్రీరాములు లాంటి విశిష్ట వ్యక్తుల జీవిత విశేషాలు, రాష్ట్రానికి ఉన్న వనరులు, స్ఫూర్తిదాయక, చారిత్రక కట్టడంగా విగ్రహాన్ని నిర్మించాలన్నారు. తెలుగు ప్రజలందరి భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టాలని సీఎం సూచనలిచ్చారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సీఎస్ కె.విజయానంద్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు హాజరయ్యారు.

## 18 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సీబీఎన్ బ్రాండ్ తో పెద్ద ఎత్తున ఇన్వెస్టర్లు ముందుకు రాగా 18 నెలల్లోనే 20 లక్షల కోట్ల వరకూ పెట్టుబడులు సాధించగలిగామని మంత్రులు కందుల దుర్గేష్, భరత్ వెల్లడించారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని పబ్లిసిటీ సెల్ విభాగంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఐపీబీలో ఆమోదం పొందిన పెట్టుబడులను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇవాళ జరిగిన 13వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో రూ.20,444 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించిందన్నారు. మొత్తం 26 సంస్థలకు రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపామన్నారు. తద్వారా 56,278 మందికి ఉద్యోగాలు దక్కుతాయని స్పష్టం చేశారు. ఇవే కాకుండా ఎర్లీబర్డ్ ప్రోత్సాహకాల కింద మరో ఆరు కంపెనీలకు కూడా ఆమోదం తెలిపామని వెల్లడించారు. ఇటీవల విశాఖ సీఐఐ సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న 6 కంపెనీలకు కూడా ఇవాళ ఆమోదం తెలిపామన్నారు. అదే విధంగా విశాఖ పెట్టుబడుల సదస్సు లో కుదుర్చుకున్న ఎంఓయూల పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రివ్యూ చేశారని దీని కోసం ఓ పోర్టల్ ను కూడా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఎంఓయూలు సాకారమై ప్రాజెక్టులు గ్రౌండింగ్ చేసేందుకు నేరుగా ముఖ్యమంత్రి, సీఎస్, మంత్రివర్గ ఉపసంఘం, ఆయా శాఖలకు చెందిన మంత్రులు కూడా నిరంతరం పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లో పాల్గొనేందుకు వెళ్ళేలోగా వీలైనన్ని ఎంఓయూలు గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని సీఎం నిర్దేశించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. మొత్తం కుదుర్చుకున్న ఎంఓయూల్లో 50 శాతం మేర పెట్టుబడులకు ప్రాసెస్ ప్రారంభమైపోయిందని అన్నారు. ఇప్పటి వరకూ పెట్టుబడుల సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో రూ.7.69 లక్షల కోట్ల మేర పెట్టుబడులు, ఆయా కంపెనీలకు సంబంధించిన ప్రాసెస్ కూడా ప్రారంభమైందని తెలిపారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిలో రూ.1.69 లక్షల కోట్లు, అమరావతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో సుమారు రూ.87 వేల కోట్లు, తిరుపతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో సుమారు.73 వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఇప్పటి వరకూ 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామన్నారు. తద్వారా 7,62,148 మందికి ఉద్యోగాలు ప్రత్యక్షంగా లభించనున్నాయన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పిస్తామనే హామీని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఘంటాపథంగా తెలిపారు. ఇప్పటి వరకూ వచ్చిన కంపెనీల్లో ప్రపంచ ఐటీ దిగ్గజం గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, ఆర్సెలార్ మిట్టల్, రేమాండ్స్, రిలయన్స్ లాంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు సంబంధించి విద్యుత్ ఉత్పత్తి, టూరిజం, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, హెల్త్, ఆటోమొబైల్, ఏరో స్పేస్, డిఫెన్స్ తదితర రంగాల్లో పెట్టుబడులు తాము ఆకర్షిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి ఇదే నిదర్శనమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్సే కాదు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తరచూ నిర్దేశించే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే ఏమిటో క్షేత్రస్థాయిలో కనిపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం టూరిజం సెక్టార్ కు పారిశ్రామిక హోదా కల్పించిందని, భారీ ఎత్తున హోటళ్లు, రిసార్ట్స్ లు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. ప్రతి రంగంలో ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వల్ల అనతి కాలంలో భారీగా పెట్టుబడులు సాధించామన్నారు. 18 నెలల కాలంలో ఇన్వెస్టర్లలో నమ్మకం కల్గించామని, విశ్వాసం, విశ్వసనీయతతో తాము పని చేస్తూ సరైన రీతిలో సహకారం అందిస్తున్నామన్నారు.

# కూటమి నాయకుల ఐక్యతే రాష్ట్రాభివృద్ధికి మూలం



**• 15 ఏళ్లు ఇదే స్ఫూర్తి కొనసాగితే అభివృద్ధి సుస్థిరమవుతుంది • వైసీపీ పాలనలో దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెడుతున్నాం • క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకగా మారుదాం • చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్స్ ఉంటే కలిసి మాట్లాడుకుందాం • చిత్తూరులో కూటమి పార్టీల నాయకులతో ప్రత్యేకంగా సమావేశమైన ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : "వర్షించని మేఘం... శ్రమించని మేధావి" ఉన్నా, లేకపోయినా ఒక్కటే. అలాగే కూటమి ప్రభుత్వానికి ఇంత బలం ఉండి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవస్థల్లో మార్పులు తీసుకురాకపోతే మనకు ఎన్ని పదవులు ఉన్నా నిష్ప్రయోజనమే అని ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో సమూల మార్పులు తీసుకురావాలనే రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసులు ప్రారంభించామని, ఏళ్ల తరబడి ప్రమోషన్లకు నోచుకోని 10 వేల మంది పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించగలిగామని అన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా పదోన్నతి ఎంత కీలకమో తెలుసు కాబట్టే... ఎటువంటి పైరవీలకు తావు లేకుండా అర్హతే ఆధారంగా ఉద్యోగులకు పదోన్నతలు కల్పించామన్నారు. గురువారం చిత్తూరు రెడ్డిగుంట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసును ప్రారంభించిన అనంతరం జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఈ రోజు కూటమి ప్రభుత్వం వ్యవస్థల ప్రక్షాళనపై ఇంత బలంగా ముందుకు వెళ్తుందంటే దానికి కారణం మీ అందరి మద్దతు. మీరు ప్రభుత్వానికి అండగా నిలబడడంతోనే ఇదంతా సాధ్యమైందన్నారు. కూటమిలో ఉన్న మూడు పార్టీల నాయకులకు విభిన్న భావజాలాలు ఉన్నా... మనందరం "రాష్ట్రం బాగుండాలి- అరాచకాలు ఉండకూడదు " అనే సదుద్దేశంతో ఒక గొడుగు కిందకు వచ్చి కూటమిగా ఏర్పడ్డాం. మనలో మనకు చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్స్, మనస్పర్థలు ఉండటం సహజం. ఒక చోట కూర్చొని మాట్లాడుకుంటే అన్ని సమస్యలు తీరతాయి. ఆ రోజు చిన్నగా మొదలుపెట్టిన కూటమి ఈ రోజు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వానికి ఎంతో బలమైన శక్తిగా మారింది. ఈ రోజు ఇంతమందికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వగలిగామంటే కారణం మనందరి ఐక్యతే. ఇదే ఐక్యతతో మరో 15 ఏళ్లు కష్టపడితే రాష్ట్రానికి సుస్థిర అభివృద్ధి సాధ్యం అవుతుంది.

**కష్టపడితేనే... ప్రతిఫలం :** నేను 2008 నుంచి రాజకీయాల్లో ఉన్నాను. ఏనాడు కూడా గుర్తింపు కోరుకోలేదు. సమాజంలో నిస్సహాయులైన వ్యక్తులకు అండగా నిలబడడమే నాయకుడి లక్షణం. నిస్వార్థంగా మన పని మనం చేసుకుపోతే గుర్తింపు, పదవి వాటికవే వస్తాయి. అంతే తప్ప పదవే పరామావధిగా భావించి పని చేస్తే అందలం ఎక్కడం కష్టం. ఏ వ్యక్తికి అయినా పదవి అనేది బాధ్యత తప్ప అలంకారంగా మారకూడదు. మన జిల్లాకే తలమానికం అయిన శేషాచలం అడవులను అడ్డగోలుగా దోచేశారు. ఇప్పటి వరకు దొరికిన సంపద కేవలం 10 శాతం మాత్రమే... దొరికిన పది శాతం విలువే వేలకోట్లలో ఉంటే... ఇప్పటి వరకు దొరకని సంపద విలువ ఎన్ని వేల కోట్లు ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చు. అలాంటి వాళ్లను మనం నిలువరించాలి. అవినీతిని అరికట్టి బలహీనుల గొంతుగా మారాలి. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన శ్రీ చంద్రబాబు గారినే రాష్ట్రంలో ఒక నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వం అని గత పాలకులు మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ ఎన్నికలను ఏకగ్రీవం చేయడానికి భయపెట్టాలని చూడటం మనం చూశాం. అయినా జనసేన ఎక్కడా తగ్గలేదు. పంచాయతీ ఎన్నికల్లో ప్రాణాలకు తెగించి నిలబడ్డారు. జనసేన పార్టీ ముఖ్య లక్ష్యం సమాజంలో కోల్పోయిన ధైర్యాన్ని నింపడం. ఆ దిశగా పార్టీ అడుగులు వేస్తుంది. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకొని మరి గుర్తింపు ఇస్తాం. గ్రామ స్థాయి నుంచి లోక్ సభ నియోజక వర్గం వరకు ఐదుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తాం" అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, అరణి శ్రీనివాసులు, కె. మురళీమోహన్, అరవ శ్రీధర్, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్, శ్రీకాళహస్తి ఆలయ ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**స్వచ్ఛరథాలు పరిశీలన :** స్వచ్ఛాంధ్ర స్ఫూర్తిని పల్లె ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి పంచాయతీరాజ్ శాఖ ఇటీవల ప్రయోగాత్మకంగా చేపట్టిన స్వచ్ఛరథాలను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. తిరుచానూరు, కరకంబాడి పంచాయతీల నుంచి తీసుకొచ్చిన స్వచ్ఛ రథాల దగ్గరకు వెళ్లి ప్రజలకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. పొడి చెత్త, పనికిరాని వస్తువులు తీసుకొస్తే ప్రజలకు అందిస్తున్న నిత్యావసరాలను పరిశీలించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అధికారులను అభినందించారు.

## పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్ట్ పూర్తి



ఏలూరు, ఉమ్మడి ప.గో.జిల్లా సూర్య బ్యూరో : ఆంధ్రుల జీవనాడి, రాష్ట్ర ప్రజలకు వరం అయిన పోలవరం ప్రాజెక్టును నిర్ణయించిన గడువు 2027 డిసెంబరు కన్నా ముందుగానే, అదే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలు నాటికే పూర్తిచేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లాలో పోలవరం ప్రాజెక్టు పనులను, పురోగతిని ఆయన గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు పవిత్ర గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేసే విధంగా అధికారులు, ఇంజనీరింగు నిపుణులు, నిర్మాణ ఏజెన్సీలు మరింత చురుగ్గా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశానికి ముందు ప్రాజెక్టు పరిధిలోని గ్యాప్ -1 లో ప్రధాన డ్యామ్ రాక్ ఫిల్లింగ్ పనులు, గ్యాప్ -2 లో డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు, కుడి కాలువ అనుసంధానం పనుల్లో భాగంగా జంట సొరంగాల్లో జరుగుతున్న క్లిష్టమైన లైనింగ్ పనులను మంత్రి స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన సమాధానాలకు, గడువు ఆధారంగా జరుగుతున్న పనులకు పూర్తి సంతృప్తి చెందారు. వారిని మనస్ఫూర్తిగా అభినందించి 2027 డిసెంబరు కంటే ముందుగా పుష్కరాలకు పూర్తి చేస్తే ఒక చరిత్ర సృష్టించిన వాళ్ళమవుతామని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ డయాఫ్రంవాల్ నేటికి 950 మీటర్లు నిర్మాణం జరిగి 75 శాతం పూర్తి చేసినట్లు చెప్పారు. 2014-2019 హయాంలో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి చేసిన 72 శాతం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం 17 నెలల కాలంలో పూర్తి చేసిన 12 శాతం పనులు కలుపుకొని నేటికి పోలవరం ప్రాజెక్ట్ పనులు 88 శాతం పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. పోలవరం పనులు జగన్ 5 ఏళ్లలో 2శాతం చేస్తే, నేడు మొదటి ఏడాదిలోనే 12శాతం చేసినట్లు ఆయన చెప్పారు. క్లిష్టమైన టన్నెల్స్ లైనింగ్ తో ఉన్న రైట్ కనెక్టివిటీస్ 82 శాతం, లెఫ్ట్ కనెక్టివిటీస్ 62 శాతం పనులు పూర్తి చేశామన్నారు. బట్రస్ డ్యాం పూర్తి చేసి, వర్షా కాలం లో కూడా ప్రాజెక్టు పనులు ఆగకుండా వేగవంతం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. 18 నెలలు శ్రమించి నిర్మాణం చేసిన డయాఫ్రం వాల్ ను జగన్ ధ్వంసం చేస్తే , నేడు 900 కోట్లు ఖర్చు పెట్టి వచ్చే ఫిబ్రవరి కల్లా కొత్త డయాఫ్రం వాల్ ను పూర్తి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు చరిత్రలో ఒక్క ఏడాదిలోనే నిర్వాసితులకు 2వేల కోట్లు ఇచ్చి వారికి అండగా నిలబడిన ఘనత కూటమి ప్రభుత్వానికి, గౌర ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రూ.600 కోట్లతోఎడమ ప్రధాన కాలువ పనులు పూర్తిచేసి 2026 సీజన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి జలాలు తరలిస్తామని స్పష్టం చేశారు. వైసిపి పాలనలో మంత్రులు, ముఖ్యమంత్రి జగన్ సైతం, పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో, అసలు పూర్తవుతుందో లేదో కూడా చెప్పలేమని చేతులెత్తేసిన చేతకానితనాన్ని మంత్రి నిమ్మల ఈ సందర్భంగా గుర్తు చేసి ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో విధ్వంస మైన పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు ఏ రకంగా ట్రాక్ లో పెట్టారో కళ్లకు కట్టినట్లు వివరించారు.

# జిల్లాను వ్యవసాయ పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చేస్తా



**విజయనగరం జిల్లా కలెక్టరేట్లో జిల్లా సమీక్షా సమావేశంలో హెూం మంత్రి వంగలపూడి అనిత**

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, డిసెంబర్ 04 : విజయనగరం జిల్లాను అన్ని రంగాలలో ముందు ఉంచేందుకు ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళుతున్నామని విజయనగరం జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లో డిడిఆర్సి సమీక్ష సమావేశాన్ని సంబంధిత అధికారులతో కలిసి ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి రెండు నెలలకు ఒకసారి కార్యచరణను రూపొందించి దానిని అమలు చేసేందుకు ముందుకెళ్తామన్నారు. జిల్లాకు ప్రధాన నీటి వనరువైన తోటపల్లి రిజర్వాయర్ పెండింగ్ విషయాల గురించి సంబంధిత అధికారులతో ఆమె చర్చించారు. రిజర్వాయర్ పనులలో భాగంగా పూడిక తీసివేతకు 32 కోట్ల ఎస్టిమేషన్ ను పంపించడం జరిగిందన్నారు. ఇరిగేషన్ పై రానున్న ప్రతి రోజుల్లో అవగాహన కోసం మరొక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. వచ్చే ఖరీఫ్ రబీ సీజన్లకు పూర్తిస్థాయిలో సన్నద్ధమోదమన్నారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని దీనికి అడుగులు ముందుకు వేయాలన్నారు. వ్యవసాయ రంగం మీద చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ధాన్యం కొనుగోలులలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోళ్లలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హార్టికల్చర్ ను పెద్ద ఎత్తున ప్రోత్సహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో హౌసింగ్ స్కీమ్ కింద లబ్ధిదారులకు డబ్బులు రాలేదు వారి సంబంధించి సమగ్ర నివేదికను అందించాలని వారికి పూర్తిస్థాయిలో ప్రోత్సాహం మందేలా చర్యలు చేపడతామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి సమస్యను తీసుకెళ్లి పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని తెలిపారు. పేద కుటుంబాలకు గ్రామీణ స్థాయిలో మూడు సెంట్లు అర్బన్ స్థాయిలో రెండు సెంట్లు స్థలం అందించేందుకు సర్వే చేస్తున్నామని వారికి త్వరలోనే స్థలాలు కేటాయిస్తామన్నారు. నివేషణ స్థలం అందించిన ఏడాదిలోపే ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు. స్క్రబ్ టైఫాస్ వైరస్ విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏమైనా లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్సలు చేయించుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రేపు జరగబోయే పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఇటీవల చిన్నారులు చేపట్టిన మాక్ అసెంబ్లీ ఎంతో అద్భుతంగా జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో బూతులు మాట్లాడే పరిస్థితి ఉండేది అన్నారు. విద్యార్థులకు ఎతికల్ తో కూడిన విద్యను అందించాలని సూచించారు. కూటమి 16 నెలల పాలనలో జగన్మోహన్ రెడ్డి 16 రోజులు కూడా ఏపీలో లేరని తెలిపారు. ఈ 16 నెలల కాలంలో ఆయన ఎంత మంది దగ్గరకు వెళ్లి పరామర్శించారో చెప్పాలన్నారు. చిత్తశుద్ధితో పనిచేయండి చిత్తశుద్ధితో అడగండి మేము కూడా సమాధానం చెబుతామన్నారు. రైతులు ధాన్యం అమ్మిన 24 గంటలలోనే డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు... కొండ్రు మురళి, అదితి గజపతిరాజు, లోకం మాధవి, బేబినాయన, ఎమ్మెల్సీలు కావలి గ్రీష్మ, ఇందుకూరి రఘురాజు, పెనుమత్స సురేష్ బాబు, డి.సి.సి.బి ఛైర్మన్ కిమిడి నాగార్జున, బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మీనాయుడు, హాజరైన జిల్లా కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, జేసి సేతు మాధవన్, జిల్లా స్థాయి అధికారులు.

# అబద్ధాలకు అంబాసిడర్ పులివెందుల ఎమ్మెల్యే



**• పాలన ఓర్వలేకనే జగన్ నీచ ఆరోపణలు • జగన్ 5 ఏళ్ల పాలన అబద్ధాలన్నీ 18 నెలల్లో కూటమి బట్టబయలు చేసింది • రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వని జగన్‌కు మాట్లాడే అర్హతే లేదు • గత ప్రభుత్వం 1674 కోట్లు దాన్యం బకాయిలు చెల్లించకపోతే కూటమి ప్రభుత్వం చెల్లించింది • మద్దతు ధరల కోసం రైతులకు 16 నెలలో 800 కోట్లు ఖర్చుచేశాం • వాస్తవాలపై బహిరంగ చర్చకు జగన్‌తో తాను సిద్ధమని సవాలు విసిరిన మంత్రి అచ్చెన్నాయుడు**

అమరావతి, డిసెంబర్ 04: రైతులను, ప్రజలను ఎప్పటికప్పుడు తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్యే వైఎస్ జగన్ మరోసారి అబద్ధాలతో ప్రచారం చేయడం దారుణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. గత ఐదేళ్ల పాటు జగన్ నడిపిన తుగ్లక్ పరిపాలనే వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయడానికి ప్రధాన కారణమని, ఇప్పుడు ఆ వైఫల్యాలను దాచిపెట్టేందుకు అబద్ధాల అంబాసడర్‌లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు, పంట కొనుగోళ్ల వేగం, తక్షణ సహాయ చర్యలపై స్పష్టమైన సమాచారాన్ని ఉన్నట్టుండి వక్రీకరించి ప్రజలో గందరగోళం సృష్టించడం జగన్‌కు అలవాటైపోయిందని మంత్రి పేర్కొన్నారు. రైతుల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం పారదర్శకంగా, శాస్త్రీయంగా ఉంటుందని, గత ప్రభుత్వం మాదిరిగా రాతపూర్వక హామీలను కూడా నిలబెట్టుకోకుండా మోసం చేయడం ఈ ప్రభుత్వ లక్ష్యం కాదని స్పష్టం చేశారు. జగన్ చేస్తున్న ఈ బాధ్యతారహిత ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు, ప్రభుత్వ యంత్రాంగం కష్టపడుతుండగా అడ్డంకులు సృష్టించే రాజకీయాలను ప్రజలు తిరస్కరిస్తారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. జగన్ పాలనలో రైతులు ఆర్థిక, మానసికంగా కుంగిపోయారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయం, వ్యవసాయాధారిత రంగాలను దేశంలోనే ఆదర్శంగా నిలిపేలా పునరుజ్జీవింపజేస్తోందని మంత్రి చెప్పారు. జగన్ రికార్డు స్థాయిలో పంట ధరలు పతనమయ్యాయని ఆరోపించడం హాస్యాస్పదమని, వాస్తవానికి రైతులకు తక్షణ మార్కెట్ జోక్యం అందించేందుకు ప్రభుత్వం 2025%-%26 బడ్జెట్‌లోనే రూ.300 కోట్లు కేటాయించిందని, అవసరాన్ని బట్టి ఇప్పటికే 800 కోట్లకు పైగా మద్దతు ధరల రూపంలో ఖర్చుచేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. పొగాకు 271 కోట్లు, మామిడి 261 కోట్లు, ఉల్లి 125 కోట్లు, కోకో 14 కోట్లు, టమాటా 12 కోట్ల రూపాయలను రైతులకు అందచేసామని, అదే 201924 వైఎస్సార్సీపీ హయాంలో రూ.2,140 కోట్లు కేటాయించి కేవలం ?1,475 కోట్లు మాత్రమే ఖర్చుచేసి, ?7,700 కోట్లు ఖర్చు చేసినట్టు అబద్ధ ప్రచారం చేసిన నీచ రాజకీయం జగన్ దేనని మంత్రి మండిపడ్డారు. 2023%-%24లో 500 కోట్లు బడ్జెట్‌లో చూపి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయని నల్లచరిత్ర జగన్ దేనన్నారు. మిర్చి, పొగాకు, మామిడి, కోకో, ఉల్లి, టమాటా ధరలు పడిపోయినప్పుడు రైతుల పక్షాన నిలిచింది కూటమి ప్రభుత్వం మాత్రమేనని, వైసీపీ పాలనలో రైతులు నట్టేట మునిగిపోయారని మంత్రి వివరించారు. రైతుల సానుభూతి కోసం ప్రాకులాడుతూ ఇంత నీచ రాజకీయాలకు దిగజారడం సిగ్గు చేటుగా ఉంది. రికార్డు స్థాయిలో పంట ధరలు పతనమైనా.. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల వైపు కన్నెత్తి చూడటం లేదు అని అన్నావు. మరి ఒక్కో పంటకు నీ కాలంలో నువ్వేం చేసావో, ఈ 18 నెలల కాలంలో మేమేం చేసామో బహిరంగ చర్చకు నువ్వు సిద్దమా అంటూ సవాలు విసిరారు.

రీ సర్వేలో భూమి తగ్గింపు..

# సర్వేయర్ నిర్లక్ష్యంపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు



- డీ పట్టా భూమి ఆక్రమణ.. న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి
- ట్రేడింగ్ పేరుతో ఏలూరు యువకుడికి భారీ మోసం
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు
- ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారాజు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామానికి చెందిన రంగమ్మ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.210లో య.0.85 సెంట్ల భూమి కలదు. దీనికి 2001లో పట్టాదారు పుస్తకాలు మంజూరు చేశారు. అయితే తమ గ్రామంలో రీసర్వే జరిగిన తర్వాత య.0.85 సెంట్లకు బదులు య.0.55 సెంట్లు మాత్రమే చూపిస్తుంది. రీ సర్వేలో జరిగిన పొరపాటు సరిచేయమని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేస్తే సర్వేయర్ వచ్చి భూమి కొలకుండనే కొలచినట్లు లెటరు ఇచ్చారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని నేతలు ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజులకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నెం.1159లో సుమారు య.9.00 ప్రభుత్వ బంజరు భూమిని తుప్పలుకొట్టి సాగులోకి తీసుకువచ్చి, అందులో జీడిమొక్కలు పెంచి వాటి ఫలసాయమును అనుభవిస్తున్నాం. అప్పటి తడికలపూడి వి.ఆర్.వో. జి.గంగాధరరావు (లేట్) తమ సాగులో వున్న సర్వే నెం.1159, య.9.00 భూమిలో తూర్పువైపున ఒక మాజీ సైనికోద్యోగికి సర్వే నెం.1159-6 తో య.3.02ట్లు పట్టా మంజూరు చేశారు. తమ తండ్రి అది తెలుసుకుని వి.ఆర్.వో.ని అడుగగా ఆయన నా ఇష్టం అంటూ చాలా దురుసుగా మాట్లాడినాడు. ఆ విధంగా ఆయనను తమ తండ్రి అడిగినారనే కక్షతో సైనికోద్యోగికి ఇవ్వగా మిగిలిన య.6.00 లలో పడమర వైపు తమ తండ్రి పేరున కేవలం య.2.20 ట్లకు పట్టా ఇచ్చారు. మధ్యన మిగిలివున్న భూమికి తమకు డి-పట్టా ఇవ్వకుండా తమపట్ల కక్షపూరితంగా వ్యవహరించాడు. అయినప్పటికీ సదరు య.6.00 భూమి తమ కుటుంబ స్వాధీనానుభవములోనే వుండెడిది. సదరు వి.ఆర్.వో. ప్రవర్తన కారణంగా తమ తండ్రి మానసిక వత్తిడి లోనయి పక్షవాతంతో మూడు సంవత్సరాలు బాధపడి మరణించారు. సదరు సైనికొద్యోగి తనకు ఇచ్చిన యల్.డి.పట్టా భూమిని బోట్ల గంగాధరరావు అనే వ్యక్తికి విక్రయించాడు. ఈ గంగధరరావు అనే వ్యక్తి తాను కొన్న య.3.02 సెంట్ల డీ పట్టా భూమికి పడమర వైపున తమ సాగులోని య.6.00లలో గల మరికొంత భూమిని ఆక్రమించి రాళ్లు గుట్టలు వేసి దౌర్జన్యం చేస్తున్నాడు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు. ఏలూరుకు చెందిన సజ్జా సురేష్ బాబు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తనకు అక్టోబర్ 6న అఫెక్స్ ట్రేడింగ్ సెంటర్ అనే సంస్థ నుండి ట్రేడింగ్ ఆఫర్ రావడంతో అకౌంట్ ఓపెన్ చేసి ట్రేడింగ్ ప్రారంభించాను. అక్టోబర్ 10 వరకు రోజూ 10 శాతం లాభం వచ్చింది. దీంతో నమ్మకం పెంచుకున్న సంస్థ ప్రతినిధులు ఐపీవోలో షేర్లు ఇచ్చినట్లు చెప్పి రూబికాన్ షేర్ల పేరుతో రూ. 26 లక్షలు, ఆపై మిడ్వెస్ట్ షేర్ల పేరుతో రూ. 18 లక్షలు వసూలు చేశారు. మొత్తం డబ్బును బ్యాంకు ద్వారా చెల్లించాను. అక్టోబర్ 26న షేర్లు అమ్మి డబ్బు ట్రాన్స్ఫర్ కోరగా రూ.5 లక్షలు సర్వీస్ ఛార్జ్ పేరుతో మళ్లీ డబ్బు అడిగారు. ఈ డిమాండ్ను తిరస్కరించిన తరుణంలో సంస్థ నిరాకరించడంతో ఇది మోసపూరిత కంపెనీ అని గ్రహించిన అక్టోబర్ 31న 1930 నేషనల్ సైబర్ సెక్యూరిటీకి ఫిర్యాదు చేశాను. తమ దగ్గర ఆధారాలు తీసుకోని కేసు నమోదు చేశారు. తర్వాత స్థానిక పోలీస్ స్టేషన్ కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేశాను. నెల రోజుల దాటిన ఎలాంటి న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం భీమవరం గ్రామానికి చెందిన త్రివేణి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ తల్లిదండ్రులు సర్వే నెం. 799/ 20 సెంట్ల భూమి వ్రాసి ఇచ్చారు. దానిలో 10 సెంట్లు మాత్రమే ఆన్ లైన్ చేశారు. మిగతా 10 సెంట్లు ఆన్ లైన్ చేయాలని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. కావునా తమయందు దయవుంచి తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు. చిత్తూరు జిల్లా నగరి మండలం కాకివేడు గ్రామానికి చెందిన దావీదు రాజా గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం.120/1లో య. 0.28 సెంట్ల స్థలం ఉంది. ఈ భూభాగంలో 2 సెంట్లు చర్చి నిర్మాణానికి కేటాయించగా మిగిలిన 0.26 సెంట్లు ఖాళీగా ఉంది. అయితే తహసీల్దార్ 0.21 సెంట్లకు మాత్రమే పట్టా ఇస్తున్నారు. మిగతా 0.5 సెంట్లకు పట్టా ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారు. కావునా తమయందు దయవుంచి తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు. ఏలూరు జిల్లా కలిదిండి మండలం పడమటిపాలెం గ్రామానికి చెందిన కుమారి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తన మామగారికి ప్రభుత్వం వారు కోరుకొల్లు శివారు చైతన్యపురం లంకలో సర్వే నెం. 836-4లో య.1.83 సెంట్ల భూమిని ప్రభుత్వం పట్టాగా ఇచ్చింది.

ఆయన మరణానంతరం భూమిని తన భర్త చెన్నంశెట్టి సత్యనారాయణ, ఆయన సోదరి అందె జయలక్ష్మి అనుభవించగా వారు ఇద్దరూ మరణించిన తరువాత తమ కుమార్తె లక్ష్మీ శైలజ, జయలక్ష్మి కుమార్తె శ్యామల అనుభవించాలి. కానీ వలవల పాండురంగారావు భూమిని అక్రమంగా ఆక్రమించి అనుభవించుచున్నాడు. ఇతర రైతుల భూములతో కలిపి 30 ఎకరాలు చెరువుగా సాగు చేస్తూ తమ వారసులకు ఎలాంటి లబ్ధి లేకుండా చేస్తున్నాడు.

దీనిపై ప్రశ్నించగా తమపై బెదిరింపులకు దిగుతున్నాడు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

## దేశంలో మహిళలకు అత్యంత సురక్షిత నగరం విశాఖ

### రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : భారతదేశంలో మహిళలకు అత్యంత సురక్షితమైన నగరంగా విశాఖపట్నం ఘనత సాధించడం పై రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు. నారి 2025 గుర్తింపు సాధించడం పై ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. విశాఖపట్నం బీచ్ లో నిర్వహించిన ర్యాలీలో రాష్ట్ర హెూంశాఖ మంత్రి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. అనంతరం ఏ.యూ. కన్వెన్షన్ హాల్ లో సమావేశంలో హెూం మంత్రి పాల్గొన్నారు. హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ మహిళల భద్రతతే ఎన్డియే ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని తెలిపారు. రాష్ట్రంలో సంఘటన జరిగిన వెంటనే శిక్షలు పడుతున్నాయి అని తెలిపారు. విశాఖ అంటే ఎంతో సుందరమైన నగరం అని కొనియాడారు. విశాఖపట్నం అనునిత్యం పర్యాటకులతో రద్దీగా ఉంటుందన్నారు. విశాఖ రోజురోజుకు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అత్యంత సురక్షితమైన నగరంగా విశాఖపట్నం గుర్తింపు పొందడం సంతోషం అని తెలిపారు. పోలీస్ ఉద్యోగంలో సంతృప్తి చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. శక్తి టీమ్స్,శక్తి యాప్ ద్వారా మహిళలకు రక్షణ కల్పిస్తున్నామన్నారు. శక్తి టీమ్స్ ఎంతో సమర్థవంతంగా పని చేస్తున్నాయని తెలిపారు. పురుషులతో పాటు మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అని తెలిపారు. ఎన్డియే ప్రభుత్వంలో ఫోక్సో కేసుల్లో పురోగతి కూడా చూస్తున్నామన్నారు. గంజాయి,డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నాం అని తెలిపారు. ప్రభుత్వం ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపడుతోందన్నారు. మీరు మీ వంతుగా గంజాయి,డ్రగ్స్ పై అవగాహన కల్పించండన్నారు. పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించడం వలన సమాజం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. అమ్మకు చెప్పలేనంత పని పిల్లలు చేయకూడదని చాగంటి చెప్పారన్నారు. విశాఖ ప్రగతిని జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన విశాఖ పోలీసులను హెూం మంత్రి అనిత అభినందించారు. నేరస్తులకు తక్కువ సమయంలో శిక్ష పడేలా చేసిన అధికారులను సన్మానించారు.

# అంతర్జాతీయ సినిమా ఉత్సవాల్లో తెలుగు సినిమా జెండా ఎగురవేద్దాం

- ఎఫ్ డీసీ ఎండీ విశ్వనాథన్‌కి మంత్రి కందుల దుర్గేష్ సూచన
- సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎఫ్ డీసీ ఎండీ విశ్వనాథన్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అంతర్జాతీయ సినిమా ఉత్సవాల్లో తెలుగు సినిమా జెండా ఎగురవేద్దామని మంత్రి కందుల దుర్గేష్ ఎఫ్ డీసీ ఎండీ కె.ఎస్. విశ్వనాథన్ కు సూచించారు. గురువారం సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను వెలగపూడి సచివాలయంలో ఎఫ్ డీసీ ఎండీ కే.ఎస్ విశ్వనాథన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవంబర్ 20 నుండి 28 వరకు నిర్వహించిన గోవా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రదర్శించిన రాష్ట్ర శకటానికి వచ్చిన ప్రథమ బహుమతిని మంత్రి దుర్గేష్ కు చూపించారు. ఎఫ్ డీసీ నుండి మొట్టమొదటిసారిగా హార్ట్ బీట్ ఆఫ్ ఇండియన్ సినిమా ఇతివృత్తంతో ప్రత్యేక శకటం 20 మంది డూప్ లైవ్ నటీనటులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చిత్రోత్సవాల్లో కనువిందు చేసిందని వివరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ అనంతరం రాష్ట్ర చలన చిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థ(ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలపై చర్చించారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ లో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికపై మాట్లాడారు. నంది అవార్డులు, నందినాటకోత్సవాల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఇకపై ప్రతి ఏటా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి దుర్గేష్ ఎఫ్ డీసీ ఎండీ కె.ఎస్. విశ్వనాథన్ కు సూచించారు. ఏప్రిల్ 16న తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాటక రంగంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కళాకారులకు అందించే కందుకూరి ప్రతిష్టాత్మక, విశిష్ట అవార్డుల అంశం చర్చకు రాగా వచ్చే ఏడాది సంబంధిత ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.



# రాష్ట్రంలో 12 కొత్త రైల్వే లైన్లు

### 27 డంబ్లింగ్ పనులు

- కొత్త రైళ్లు మంజూరు - పలుచోట్ల కొత్త రైల్వే స్టేషన్లు ఏర్పాటు
- మచిలీపట్నం-రేపల్లె రైల్వే లైన్‌పై స్పష్టం చేసిన కేంద్ర రైల్వే మంత్రి



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఏపీకి గుడ్ న్యూస్ చెప్పారు. ఎంతో కాలంగా వేచి చూస్తున్న అంశం పైన కీలక ప్రకటన చేసారు. మచిలీపట్నం-రేపల్లె మధ్య కొత్త రైల్వే లైన్ పైన స్పష్టత ఇచ్చారు. అదే విధంగా రాష్ట్రంలో 12 కొత్తలైన్లు, 27 డబ్లింగ్ పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఏపీలో కొత్త స్టేషన్లతో పాటుగా కొత్త రైళ్ల మంజూరు.. వందేభారత్ రైళ్ల ప్రతిపాదనలు ప్రస్తుతం రైల్వే శాఖ వద్ద ప్రతిపాదనల పైనా రైల్వే శాఖ సానుకూలంగా స్పందిస్తోంది.మచిలీపట్నం-రేపల్లె మధ్య 45.30 కిలోమీటర్ల కొత్త లైన్ నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ తయారీకోసం క్షేత్రస్థాయి సర్వే మొదలుపెట్టినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ రైల్వేలైన్ చాలా ముఖ్యమైందన్నారు. ఈ ప్రాజెక్టుకు చాలా ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. దీనికితోడు మచిలీపట్నం-నర్సాపురం మధ్య 74 కిలోమీటర్లు, రేపల్లె-బాపట్ల మధ్య 46 కిలోమీటర్ల కొత్తలైన్లు, గూడూరు-విజయవాడ మధ్య 293 కిలోమీటర్ల నాలుగో లైన్, 49 కిలోమీటర్ల పొడవైన విజయవాడ బైపాస్ లైన్(ఇందుపల్లి-దుగ్గిరాల)లకు డీపీఆర్ల తయారీకి అవసరమైన సర్వే చేపట్టడానికి అనుమతులు మంజూరు చేశామని కేంద్ర మంత్రి తెలిపారు.కాగా, ఏపీకే రూ.9,417 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించినట్లు వివరించారు. విజయవాడ-తెనాలి మధ్య మూడో లైన్ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. గుడివాడ-దుగ్గిరాల మధ్య లైన్ నిర్మాణంపై ప్రస్తుతం సర్వే జరుగుతోందని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు. గుడివాడ-భీమవరం-నర్సాపురం డబ్లింగ్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయన్నారు. 2009-14 మధ్యకాలంలో 363 కిలోమీటర్ల ట్రాక్లు కొత్తగా అందుబాటులోకి వస్తే 2014-25 మధ్యకాలంలో 1,582 కిలోమీటర్ల ట్రాక్లు ప్రారంభమయ్యాయని చెప్పారు. 12 కొత్తలైన్లు, 27 డబ్లింగ్ పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. 4,498 కిలోమీటర్ల పొడవైన ఈ పనులకోసం ప్రభుత్వం రూ.70,231 కోట్లు ఖర్చు పెడుతుందని రైల్వే మంత్రి వివరించారు.



# ధాన్యం కొనుగోలు, ఎరువుల లభ్యతపై సిఎస్ సమీక్ష

- గోనె సంచుల కొరత లేకుండా చూడండి
- సిఐఐ సమ్మిట్లో ఎంఓయులపై చర్యలు గురించి ఆరా
- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి
- వీడియో సమావేశంలో కలెక్టర్లకు కె విజయానంద్ ఆదేశాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు,ఎరువుల లభ్యత,సీజనల్ వ్యాధుల నియంత్రణ ఇతర ప్రాధాన్య ఆరోగ్య అంశాలు, పాజిటివ్ పబ్లిక్ పెరస్పన్, డాక్యుమెంట్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్ తదితర అంశాలపై గురువారం ఎపి సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎక్కడా గోనె సంచులు కొరత లేకుండా చూడాలన్నారు.కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి వేగవతంగా ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని ఈవిషయంలో ఎక్కడైె రైతుల నుండి ఫిర్యాదులు రాకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం ఎరువుల సరఫరా పై మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లాల వారీగా ఎరువుల డిమాండు ప్రస్తుతం ఉందుబాటులో ఉన్న వివిధ రకాల ఎరువుల లభ్యతపై కలక్టర్లతో సమీక్షించారు.ఎక్కడా ఎరువుల కొరత రాకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లను ఆదేశించారు.అనంతరం దిత్వా తుఫాను వల్ల కలిగిన నష్టంపై నెల్లూరు,చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్ల నుండి జరిగిన నష్టం గురుంచి ఆరా తీశారు.ఎక్కడెక్కడ రోహదార్లు దెబ్బతింది,ఇతర నష్టం అంచనాలపై ఆయా కలక్టర్ల నుండి వివరాలు సేకరించారు.దిత్వా తుఫానుతో జరిగిన నష్టం పునరుద్దరణ చర్యలకు సంబంధించి వెంటనే విపత్తుల నిర్వహణ సంస్థకు ప్రతి పాదనలు సమర్పించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణకు కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.స్క్రబ్ టైఫస్ వ్యాధిపై స్టాండర్డ్ గైడెన్స్ జారీ చేసినట్టు తెలిపారు.టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడుల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్ వర్చువల్ గా పాల్గొని మాట్లాడుతూ సిఐఐ సమ్మిట్లో ఎంఒయులు చేసిన వివిధ కంపెనీల గ్రౌండింగ్ పై కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్ మాట్లాడుతూ వాటర్ బోర్న్, వెక్టార్ బోర్న్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.అల్లూరి,మన్యం తదితర జిల్లాల్లో మలేరియా వ్యాధి నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.ఫుడ్ బోర్న్ సంబంధిత వ్యాధులపై ఫుడ్ సేఫ్టీ విభాగం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రెగ్యులర్ ఫుడ్ టెస్టులు,అన్ని వసతి గృహాలు ఇతర చోట్ల వంటశాలలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.స్క్రబ్ టైఫస్ వ్యాధి నియంత్రణకు కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి టెస్టులు నిర్వహించాలని ప్రతి శనివారం డ్రై డే నిర్వహించాలని చెప్పారు. ఈవీడియో సమావేశంలో డైరెక్టర్ ఐఅండ్ పిఆర్ కెఎస్ విశ్వనాధన్,ఆర్టీజిఎస్ సిఇఓ ప్రఖర్ జైన్ తదితర అధికారులు పాల్గొన్నారు.అలాగే వర్చువల్ గా మార్క్ఫెడ్ ఎండి మనజీర్ జిలాని,జిల్లా కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

మైనర్ విద్యార్థిని మృతిపై

# మహిళా కమిషన్ సీరియస్

### బాలిక ఆత్మహత్య పై సత్యసాయి జిల్లా ఎస్పీని వివరణ కోరిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ 'రాయపాటి శైలజ'



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం పులేటిపల్లికి చెందిన ఓ మైనర్ విద్యార్థిని మృతిపై రాష్ట్ర మహిళా కమిషన్ బుధవారం సీరియస్ అయింది. ఎనిమిది రోజుల కిందట తనను ఓ విద్యార్థి వేధించాడంటూ పోలీసులకు ఫిర్యాదిచ్చిన బాలిక మృతి చెందడంతో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ తక్షణమే స్పందించారు. సత్యసాయి జిల్లా ఎస్పీతో ఫోన్ లో ఆమె మాట్లాడారు. ఆత్మహత్యకు పాల్పడి ఎనిమిది రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బాలిక మృతిచెందడంపై.. తల్లిదండ్రుల ఆవేదనను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అయితే, బాలిక ఫిర్యాదుపై వెంటనే కేసు నమోదు చేశామని.. వేధింపులకు పాల్పడిన వ్యక్తిని కూడా అరెస్టు చేశామని ఎస్పీ చెప్పారు. పోలీసుల తరఫు నుంచి ఎక్కడా అలసత్వం జరగలేదని మహిళా కమిషన్ చైర్ పర్సన్ కు ఎస్పీ వివరణ ఇచ్చారు.

# అంతర్జాతీయ స్థాయి పరిశోధనలే లక్ష్యం

- ఆ దిశగా వెటర్నరీ వర్సిటీ అడుగులు
- జాతీయ సదస్సులో వక్తల పిలుపు

తిరుమల : పశువైద్య విద్యార్థులు వెటర్నరీ రంగంలో భవిష్యత్తును మరింత బలోపేతం చేసే దిశగా అంతర్జాతీయ స్థాయి పరిశోధనే లక్ష్యంగా ఎస్వి వెటర్నరీ విశ్వవిద్యాలయం అడుగులు వేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఎస్వి పశువైద్య విశ్వవిద్యాలయంలోని వెటర్నరీ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో యుజి, పిజి విద్యార్థులకు పరిశోధన నూతన ఆవిష్కరణలు పశువుల ఆరోగ్యం ఉత్పాదనపై ప్రభావం అనే అంశంపై గురువారం కళాశాల ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభమైంది. చెన్నై ప్రకాశ్ ఫుడ్స్ అండ్ ఫీడ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.వి.ఆర్.ప్రకాశ్ రావు ముఖ్యఅతిథిగా, విశిష్ట అతిథిగా ఎస్వి వెటర్నరీ పశు వైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా.జె.వి.రమణ, గౌరవ అతిథిగా ఆంకో సీక్ కంపెనీ చైర్మన్ డా.పూసల సురేష్ పాల్గొని జాతీయ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.వి.ఆర్.ప్రకాశ్ రావు మాట్లాడుతూ బహు ప్రయోజన కోసం కాలానికి అనుగుణంగా నూతన పరిశోధనలు అవసరమన్నారు. విశ్వవిద్యాలయాలు పరిశ్రమలు అందరి సహకారంతో ముందుకు సాగాలన్నారు. వెటర్నరీ రంగంపై అధునాతన వైద్య ఆవిష్కరణలు భవిష్యత్తు ఉందని, ఈ రంగంలో అవకాశాలు అపారంగా పెరుగుతున్నాయని, విద్యార్థులు ప్రతి అంశాన్ని పట్టుకొని ఎదగాలని ఆకాంక్షించారు. విసీ డాక్టర్ జెవి రమణ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధి, జాతీయ-అంతర్జాతీయ ప్రమాణాలపై పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడంపై ఆయన దృష్టి సారించినట్లు తెలిపారు.డాక్టర్ సురేష్ మాట్లాడుతూ అనిమల్ రీసెర్చ్ ల్యాబ్ ప్రాముఖ్యతపై కళ్ల ముందుంచే విధంగా ఆసక్తికరమైన అనుభవాలను పంచుకున్నారు.

శాస్త్రీయ పురోగతి కోసం ల్యాబ్ జంతువుల పాత్ర అపూర్వంఅన్నారు. నాణ్యమైన పరిశోధనకు సరైన ఆచారాలు, అవగాహన అనివార్యం అని తెలిపారు. డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ వెటర్నరీ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పరిశోధనల భవిష్యత్ దిశ, అవసరాలు, అవకాశాలను తెలియజేశారు.డాక్టర్ కిషోర్ ప్రయాగ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వెటర్నరీ పరిశోధనలపై కష్టపడి పనిచేసి విద్యార్థులు భవిష్యత్తును మరింత ఉన్నత స్థితికి చేరుకునేందుకు ఆ దిశ మార్చే శక్తి ప్రేరణాత్మకంగా చెప్పారు. ఈ జాతీయ సదస్సుకు ఎనిమిది రాష్ట్రాల నుంచి 120 మంది విద్యార్థుని విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సదస్సు చైర్మన్, వెటర్నరీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి జగపతిరామయ్య, డాక్టర్ కే సుధీర్, డాక్టర్ వై మురళీధర్, డాక్టర్ రాజా, డాక్టర్ బి రాంబాబు నాయక్ పాల్గొన్నారు.




# కృష్ణా జలాలపై కూటమికి చిత్తశుద్ధి లేదు

- రాష్ట్రంలోని రైతుల దుస్థితి దారుణం
- నిలిచిన ఆరోగ్య శ్రీ సేవలు
- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ పెద్ద స్కాం
- మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి ఆగ్రహం



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం కృష్ణా జలాల విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన అనేక కీలక అంశాలు పట్టించుకోకపోవడం బాధాకరమని చెప్పారు. తాడేపల్లిలో బుధవారం జరిగిన ప్రెస్మీట్లో రాష్ట్రంలోని రైతుల దుస్థితి, పంటల బీమా నిలిపివేత, ఇన్పుట్ సబ్సిడీ బకాయిలు, ధరలు లేక పంటలు అమ్ముకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులను జగన్ వివరించారు. తమ హయాంలో వ్యవసాయం పండగలా ఉండగా, ప్రస్తుత ప్రభుత్వంలో దండగలా మారిందని విమర్శించారు. హాస్టళ్లలో కలుషిత నీరు, ఆహారం వల్ల పిల్లల మరణాలు జరగడం రాష్ట్ర విద్యా-వసతి వ్యవస్థ పతనానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలతో వైద్యసేవలు నిలిచిపోవడం, 108-104 సేవల్లో అవకతవకలు పెరిగిన విషయాలు ప్రస్తావించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడం మరో భారీ స్కామ్ అని, ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ భూమి, ప్రభుత్వ జీతాలే అయినా యాజమాన్యం మాత్రం ప్రైవేటు చేతుల్లోకి వెళ్లే విధంగా చర్యలు చేపట్టారని విమర్శించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ జరుగుతోందని, ఈ నెల 16న గవర్నర్కు పత్రాలు సమర్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు కూడా తీవ్రమైనవని, డీఏలు, పీఆర్సీ, జీతాల బకాయిలతో ఉద్యోగులు నష్టపోతున్నారని చెప్పారు. ఉద్యోగులు కారణం కాకుండా, సొంత ఖనిజ గనులు లేకపోవడమే సంస్థ నష్టాలకు నిజమైన కారణమని వివరించారు.రెడ్బుక్ పాలన పేరుతో విపక్ష నాయకులపై వేధింపులు, తప్పుడు కేసులు, నకిలీ మద్యం వ్యవహారంలో అసలు నిందితులను వదిలేయడం, జోగి రమేష్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, విద్యార్థి నాయకుడు కొండారెడ్డి వంటి పలువురిపై అకారణ కేసుల గురించి కూడా ఆయన ప్రస్తావించారు.అధికారంలో ఉన్నవారే నకిలీ మద్యం తయారీలో పాల్గొంటున్నా. రాష్ట్రంలో పాలన పూర్తిగా తప్పుదోవ పట్టిందని, ప్రజల సమస్యలు, రైతుల బాధలు, విద్య-వైద్య రంగాల పతనం, ఉద్యోగుల ఆందోళనలు అన్నీ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిలో భాగమే అని వైయస్ జగన్మోహన్రెడ్డి విమర్శించారు.

# ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషి...

- దేవాలయాల పునర్నిర్మాణానికి నిధులు
- ఏడు దేవాలయాలకు రూ.8.40 కోట్లు మంజూరు
- వేణుగోపాలస్వామి ఆలయానికి రూ.1.75 కోట్లు
- భీమేశ్వరాలయానికి రూ.1.50 కోట్లు
- వేణుగోపాలస్వామి ఆలయానికి రూ.1.00 కోట్లు
- విగ్నేశ్వర,విశ్వేశ్వర ఆలయాలకు రూ.1.00 కోట్లు
- వేణుగోపాలస్వామి ఆలయం రూ.1.05 కోట్లు
- చెన్నకేశవ దేవాలయానికి రూ. 1.05 కోట్లు
- శ్రీరామలింగేశ్వర ఆలయానికి రూ.1.05 కోట్లు
- ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

ఏలూరి : పర్చూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషి సిఫార్సుతో రాష్ట్ర ప్రభుత్వం ఏడు దేవాలయాల పునర్మాణానికి రూ.8.40 కోట్ల సిజిఎఫ్ నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సి జి ఎఫ్ నిధులు (కామన్ గుడ్ ఫండ్)మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవ,కృషితో ఆలయాల పునర్నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. దీంతో పర్చూరు నియోజకవర్గంలో పలు ఆలయాలు పూర్వవైభవం సంతరించుకొనున్నాయి. పర్చూరులోని వేణుగోపాలస్వామి ఆలయానికి రూ.1.75 కోట్లు ,భీమేశ్వరాలయానికి రూ.1.50 కోట్లు, దేవరపల్లి లోని వేణుగోపాలస్వామి ఆలయానికి రూ.1.00 కోట్లు, గర్నెపూడి లోని విగ్నేశ్వర,విశ్వేశ్వర ఆలయాలకు రూ.1.00 కోట్లు, అనంతవరంలోని వేణుగోపాలస్వామి ఆలయం రూ.1.05 కోట్లు , సురవరపుపల్లి లోని చెన్నకేశవ దేవాలయానికి రూ. 1.05 కోట్లు, సంతరావూరు లోని శ్రీరామలింగేశ్వర ఆలయానికి రూ.1.05 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులకు 33% మ్యాచింగ్ గ్రాండ్స్ తో ఆలయాల పునర్నిర్మాణం చేపట్టనున్నారు. పర్చూరులో ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి ఎమ్మెల్యే ఏలూరి కృషి అభినందనీయమని ప్రజలు తెలిపారు.

ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన పలు పురాతన దేవాలయాలు ఇప్పుడు పునరుద్ధరణ వైపు అడుగులు వేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డిలకు నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే ఏలూరి కృతజ్ఞతలు తెలిపారు.

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## సంక్షోభంలో 'రూపాయి'

భారత కరెన్సీ రూపాయి విలువ అమెరికా డాలర్‌తో పోలిస్తే చారిత్రక కనిష్ట స్థాయికి పడిపోవడం అనేది తాజాగా దేశ ఆర్థిక వ్యవస్థలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. డాలరుకు ప్రతిగా రూపాయి మారకం విలువ 90 మార్కును కూడా దాటి సరికొత్త రికార్డును నెలకొల్పింది. రూపాయి విలువ పడిపోవడం అనేది కేవలం గణాంకమే కాదు, ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా సామాన్య ప్రజల దైనందిన జీవితంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది, ఎందుకంటే మనం దిగుమతి చేసుకునే అనేక వస్తువుల ధరలు పెరుగుతాయి.ఙఈ పతనానికి ప్రధానంగా అంతర్జాతీయ పరిస్థితులు ,దేశీయ అంశాలు కారణమవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అమెరికా డాలర్ విలువ అనూహ్యంగా బలపడటమే రూపాయి బలహీనపడటానికి ముఖ్య కారణంగా ఉంది. అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచవచ్చనే ఊహాగానాల నేపథ్యంలో, పెట్టుబడిదారులు అధిక రాబడి మరియు భద్రత కోసం తమ పెట్టుబడులను తిరిగి అమెరికన్ మార్కెట్లలోకి తరలిస్తున్నారు.

దీని కారణంగా, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్ ఐఐలు) భారత మార్కెట్ల నుంచి భారీగా పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. డాలర్ బలపడటంతో, పెట్టుబడిదారులు సురక్షితమైన ప్రదేశంగా భావించే అమెరికన్ మార్కెట్లలో తమ డబ్బును ఉంచుకోవడానికి మొగ్గు చూపుతున్నారు, దీనినే పెట్టుబడుల ఉపసంహరణ అంటారు. ఈ విధంగా భారత ఈక్విటీ మరియు కరెన్సీ మార్కెట్లపై ఒత్తిడి పెరిగి, మార్కెట్‌లో డాలర్‌కు డిమాండ్ పెరగడంతో రూపాయి విలువ క్షీణత వేగవంతమవుతోంది.

దీనికితోడు, ముడి చమురు ధరలు అంతర్జాతీయ మార్కెట్లో అధిక స్థాయిలో ఉండటం రూపాయి పతనానికి మరో పెద్ద దెబ్బ. భారత్ తన మొత్తం ముడి చమురు అవసరాలలో దాదాపు 85 శాతం విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. చమురు కొనుగోలుకు భారీగా డాలర్లను ఖర్చు చేయాల్సి రావడంతో, మార్కెట్‌లో డాలర్‌కు డిమాండ్ విపరీతంగా పెరిగి, రూపాయి విలువ క్షీణిస్తోంది.అదనంగా, ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువగా ఉండటం వలన కరెంట్ ఖాతా లోటు పెరుగుతుంది. దిగుమతులకు ఎక్కువ డాలర్లు చెల్లించాలి, కానీ ఎగుమతుల ద్వారా తగినన్ని డాలర్లు రావడం లేదు. ఈ లోటును పూడ్చడానికి డాలర్ల అవసరం పెరిగి, అది రూపాయిని మరింత బలహీనపరుస్తుంది. ఈ లోటు ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం లేదనే సంకేతాలను ఇవ్వడం ద్వారా విదేశీ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని కూడా తగ్గిస్తుంది.ఇది చైనా మాదిరిగా, ఎగుమతులను ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయం అయ్యి ఉండే అవకాశం ఉన్నా, భారత ప్రభుత్వం గతంలో ఎన్నడూ అటువంటి వ్యూహాలు అనుసరించలేదు. చైనా తన కరెన్సీ అయిన యువాన్ విలువను తగ్గించడం ద్వారా తమ వస్తువులు అంతర్జాతీయ మార్కెట్‌లో చౌకగా లభించేలా చేసి ఎగుమతులను పెంచుకుంటుంది. ఇలాంటి విధానాన్ని అనుసరించడం వల్ల దేశీయంగా కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి.అయితే, భారత ప్రభుత్వం సాధారణంగా అలాంటి వ్యూహాలను అనుసరించదు. భారత రిజర్వ్ బ్యాంక్ కేవలం రూపాయి విలువలో తీవ్రమైన హెచ్చుతగ్గులను నియంత్రించడానికి మాత్రమే అప్పుడప్పుడు జోక్యం చేసుకుంటుంది. ముఖ్యంగా, మార్కెట్ శక్తులే కరెన్సీ విలువను నిర్ణయిస్తాయి అనే విధానాన్ని భారత్ పాటిస్తుంది. రూపాయి పడిపోవడం అనేది ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతుంది తప్ప, ఇది ఒక వ్యూహంగా పరిగణించబడదు.

రూపాయి పతనం వల్ల కలిగే ప్రభావాలు ముఖ్యంగా సామాన్య ప్రజల జీవితంపై ద్రవ్యోల్బణం రూపంలో కనిపిస్తాయి. ద్రవ్యోల్బణం పెరగడం అంటే, ముడి చమురు, ఎలక్ట్రానిక్స్, వంట నూనెలు వంటి దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు దేశీయ మార్కెట్‌లో పెరుగుతాయి. చమురు ధరల పెరుగుదల రవాణా ఖర్చులను పెంచి, చివరికి అన్ని నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతుంది, తద్వారా సామాన్యుల కొనుగోలు శక్తి తగ్గుతుంది.మరో ముఖ్య ప్రభావం ఏమిటంటే, దిగుమతులు ఖరీదవుతాయి. విదేశాల నుంచి వస్తువులు కొనుగోలు చేయడానికి లేదా సేవలను పొందడానికి ఎక్కువ రూపాయిలు చెల్లించాల్సి వస్తుంది. దీనితో పాటు, విదేశీ విద్య మరియు ప్రయాణం కూడా భారం అవుతాయి. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులు తమ ఫీజులు, జీవన వ్యయం కోసం ఎక్కువ రూపాయిలు డాలర్‌గా మార్చుకోవాల్సి వస్తుంది. అలాగే, విదేశీ పర్యటనలు ప్లాన్ చేసుకునే వారికి కూడా ఖర్చులు అమాంతం పెరుగుతాయి.ఈ పతనాన్ని ఎదుర్కోవడానికి చేయగలిగిన చర్యలు దీర్ఘకాలికంగా దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులను బలోపేతం చేసే దిశగా ఉండాలి. ముఖ్యంగా, ప్రభుత్వం ఎగుమతులను పెంచడానికి, దిగుమతులను తగ్గించడానికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. దేశంలోనే ఉత్పత్తి పెంచడం ద్వారా దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవచ్చు, దీని కోసం మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలి. దీనికితోడు, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి మరియు వాటిని దేశంలోనే నిలపడానికి స్థిరమైన, పారదర్శకమైన విధానాలను అమలు చేయాలి. రిజర్వ్ బ్యాంక్ తన వద్ద ఉన్న విదేశీ మారక ద్రవ్య నిల్వలను అవసరమైనప్పుడు ఉపయోగించి, మార్కెట్‌లో డాలర్ సరఫరాను పెంచడం ద్వారా రూపాయికి మద్దతు ఇవ్వగలదు. అయి-ంతే, ఎగుమతులు పెంచడం, కరెంటు ఖాతా లోటును తగ్గించడం వంటి శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించడం ద్వారానే రూపాయి విలువ దీర్ఘకాలంలో స్థిరత్వాన్ని సాధించగలదు.

రూపాయి విలువలో తీవ్రమైన పతనాన్ని గమనించిన భారత రిజర్వ్ బ్యాంక్ మార్కెట్‌లో స్థిరత్వాన్ని తీసుకురావడానికి చురుకైన చర్యలు తీసుకుంటోంది. రూపాయి విలువ పడిపోతున్న ప్రతిసారీ, రిజర్వ్ బ్యాంక్ తన వద్ద ఉన్న భారీ విదేశీ మారక ద్రవ్య నిల్వలను ఉపయోగిస్తోంది. అంటే, అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్లను విక్రయించి, రూపాయిని కొనుగోలు చేస్తోంది. దీని ద్వారా డాలర్ సరఫరాను కృత్రిమంగా పెంచి, డాలర్‌కు ఉన్న డిమాండ్‌ను తగ్గించి, రూపాయి విలువ మరింత దిగజారకుండా రక్షిస్తోంది. అయితే, ఈ చర్యలు కేవలం తాత్కాలికంగా ఉపశమనాన్ని మాత్రమే ఇస్తాయి, ఎందుకంటే డాలర్లను విక్రయించడం వలన దేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలు తగ్గుతాయి.

ప్రభుత్వం కూడా రూపాయి పతనం యొక్క తీవ్రతను తగ్గించడానికి కొన్ని కీలకమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యంగా, ఎగుమతిదారులు మరియు విదేశీ పెట్టుబడిదారులు భారత్‌లో పెట్టుబడులు పెట్టడాన్ని సులభతరం చేయడానికి నిబంధనలను సడలిస్తోంది. ప్రవాస భారతీయులు భారత్‌లో డాలర్ల రూపంలో డిపాజిట్లు చేస్తే వారికి అధిక వడ్డీ రేట్లను అందించడం వంటి చర్యలను ప్రోత్సహించడం ద్వారా, దేశంలోకి డాలర్ల ప్రవాహాన్ని పెంచడానికి ప్రయత్నిస్తోంది. అలాగే, దేశంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను మరింత ఆకర్షించడం ద్వారా రూపాయికి మద్దతు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

రూపాయి విలువలో స్థిరత్వాన్ని సాధించాలంటే, కేవలం తాత్కాలిక ఉపశమన చర్యలతో సరిపోదు, దీర్ఘకాలిక పరిష్కారాలపై దృష్టి పెట్టాలి. దీనికి ప్రధాన మార్గం ఉత్పత్తి రంగాన్ని బలోపేతం చేయడం. దేశంలోనే తయారు చేయండి మరియు ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహక పథకాలు వంటి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా, దిగుమతి చేసుకునే వస్తువులను దేశంలోనే తయారు చేయాలి. తద్వారా దిగుమతులపై ఆధారపడటం తగ్గి, వర్తమాన ఖాతా లోటు తగ్గుతుంది.

అదే సమయంలో, భారత ఎగుమతులను అంతర్జాతీయ మార్కెట్లో పెంచడం అత్యంత కీలకం. దేశం యొక్క ఎగుమతి సామర్థ్యాన్ని పెంచడానికి, ఎగుమతిదారులకు మౌలిక సదుపాయాలు మరియు రుణాల విషయంలో మద్దతు ఇవ్వాలి. నాణ్యత మరియు పోటీతత్వాన్ని పెంచడం ద్వారా, భారతీయ వస్తువులు ప్రపంచ మార్కెట్‌లో తమ స్థానాన్ని పదిలం చేసుకోవాలి. స్థిరమైన ఆర్థిక వృద్ధి మరియు పటిష్టమైన ద్రవ్య విధానాలు దీర్ఘకాలంలో విదేశీ పెట్టుబడిదారులలో విశ్వాసాన్ని పెంచుతాయి. అప్పుడే, విదేశీ పెట్టుబడులు దేశంలో స్థిరంగా ఉండి, రూపాయి విలువ సహజంగానే బలోపేతం అవుతుంది.

రూపాయి పతనం అనేది కేవలం భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య కాదు, ఇది అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్‌లో వస్తున్న పెను మార్పులకు, ముఖ్యంగా అమెరికా ద్రవ్య విధానాలు మరియు ముడి చమురు ధరల హెచ్చుతగ్గులకు మన ఆర్థిక వ్యవస్థ చూపే ప్రతిస్పందన. రిజర్వ్ బ్యాంక్ యొక్క తాత్కాలిక జోక్యం కొంత ఉపశమనం ఇస్తున్నప్పటికీ, దీర్ఘకాలంలో రూపాయి స్థిరత్వం సాధించాలంటే, ఎగుమతులను గణనీయంగా పెంచడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం మరియు దేశంలోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహాన్ని స్థిరంగా కొనసాగించడం అత్యంత అవసరం. స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధించడం ద్వారానే రూపాయి విలువను పటిష్టమై, ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్‌ను నిలబడగలదు.




# ఓటరు అడుగు అభివృద్ధివైపే ఉండాలి.

- గ్రామాభివృద్ధితోనే దేశం అభివృద్ధి ఖాయం
- రాజ్యాంగం ప్రసాదించిన బలమైన ఆయుధం ఓటు
- ఓటు విలువ తెలుసుకుని ప్రయోగించాలి
- పాలకుల గతులను మార్చగలిగేది ఓటరొక్కడే

కనీస అవసరాలు తీరని గ్రామాలు నేటికీ ఎన్నో?

పర్రేపాటి ప్రశాంత్
9505168369

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మల లాంటివి, దేశం అభివృద్ధి చెందాలంటే ముందుగా గ్రామాలు అభివృద్ధి చెందాలి. గ్రామాల అభివృద్ధి అనేది ఆ ఊరి ప్రజలు ఎన్నుకునే నాయకుడి మీద, ఆ నాయకుడిని ఎన్నుకునే ఓటరు విజ్ఞత మీద ఆధారపడి ఉంటుంది. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది కేవలం ఒక హక్కు మాత్రమే కాదు, అది మన భవిష్యత్తును, మన పిల్లల భవితవ్యాన్ని నిర్దేశించే ఒక వజ్రాయుధం. కానీ, దురదృష్టవశాత్తు నేటి ఎన్నికల వ్యవస్థలో డబ్బు, మద్యం, కులం, బంధువుల పట్ల వ్యామోహం వంటి అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. వీటి మాయలో పడి ఓటరు తన శక్తివంతమైన ఆయుధాన్ని తప్పుడు వ్యక్తి చేతిలో పెడుతున్నాడు. ఫలితంగా గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోతున్నాయి. ఈ తరుణంలో "ఓటరు అడుగు అభివృద్ధివైపే ఉండాలి" అనే నినాదం ప్రతి ఇంటిలోనూ ప్రతిధ్వనించాలి. ప్రలోభాలకు లొంగకుండా, పల్లె ప్రగతిని కాంక్షించే, కనీస అవసరాలు తీర్చే, ఆపదలో అండగా ఉండే నాయకుడిని ఎంచుకోవడం ప్రస్తుత తక్షణ అవసరం.

**ప్రస్తుత ఎన్నికల సరళి :** గత కొన్ని దశాబ్దాలుగా ఎన్నికల తీరుతెన్నులను గమనిస్తే, ఒక ఆందోళనకరమైన మార్పు కనిపిస్తుంది. ఎన్నికలు అంటే సిద్ధాంతాలు, మ్యానిఫెస్టోలు, అభివృద్ధి ప్రణాళికల మధ్య పోటీగా కాకుండా.. ఎవరు ఎక్కువ డబ్బు ఖర్చు చేయగలరు, ఎవరు ఎక్కువ మందు పంచగలరు అనే పోటీగా మారిపోయాయి.

**1. నోటుకు ఓటు – భవిష్యత్తుకు ముప్పు:** ఎన్నికల సమయంలో ఇచ్చే కొన్ని వేల రూపాయలకు ఆశపడి ఓటరు తన ఐదేళ్ల భవిష్యత్తును తాకట్టు పెడుతున్నాడు. ఒక నాయకుడు ఎన్నికల్లో కోట్లు ఖర్చు చేస్తున్నాడంటే, గెలిచిన తర్వాత అంతకు పదింతలు సంపాదించాలనే చూస్తాడు తప్ప, ప్రజలకు సేవ చేయాలని కాదు అనే కనీస స్పృహ ప్రజల్లో లోపిస్తోంది. ఈరోజు తీసుకునే డబ్బు, రేపు మన ఊరికి రావాల్సిన రోడ్డును, మన పిల్లలకు రావాల్సిన బడిని, మనకు అందాల్సిన వైద్య సాయాన్ని మింగేస్తుందనే నిజాన్ని గ్రహించాలి.

**2. మద్యం ఏరులై పారడం:** యువతను, గ్రామీణ పురుషులను ఆకర్షించడానికి మద్యం (మందు) ప్రధాన అస్త్రంగా మారింది. ఎన్నికల సమయంలో విచ్చలవిడిగా మద్యం పంపిణీ చేయడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మత్తులో వేసే ఓటు, ఊరి అభివృద్ధిని మత్తులో ముంచేస్తుంది. ఆరోగ్యాన్ని, ఆలోచనను పాడుచేసే ఈ సంస్కృతికి ఓటరు స్వస్తి పలకాలి.

**3. కులం మరియు బంధుప్రీతి** (నా వాళ్ళు): "మన కులం వాడు", "మన బంధువు", "మా అన్న", "మా తమ్ముడు" అనే సెంటిమెంట్లతో ఓట్లు వేయడం అభివృద్ధికి పెద్ద అవరోధం. నాయకుడు సమర్థుడా కాదా? అతనికి ప్రజల సమస్యలు తెలుసా? అని ఆలోచించకుండా, కేవలం కుల మతాల ప్రాతిపదికన, బంధుత్వాల ప్రాతిపదికన ఓటు వేస్తే.. ఆ నాయకుడు గెలిచాక తన వర్గానికి మాత్రమే మేలు చేస్తాడు తప్ప, ఊరంతటికీ న్యాయం చేయలేడు. అభివృద్ధికి కులం లేదు, ఆకలికి మతం లేదు. రోడ్డు, నీరు, బడి అందరికీ కావాలి. కాబట్టి సంకుచిత భావాల నుండి ఓటరు బయటకు రావాలి.

**అభివృద్ధి అంటే ఏమిటి? పల్లె ఏం కోరుకుంటోంది...?** ఒక గ్రామం అభివృద్ధి చెందింది అని ఎప్పుడు చెప్పగలం? కేవలం రంగులు వేయడమో, ఉత్సవాలు చేయడమో అభివృద్ధి కాదు. "గ్రామ స్వరాజ్యం" నిజం కావాలంటే గ్రామంలో కనీస అవసరాలు తీరాలి. ౣ మౌలిక వసతులు: ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీరు, ప్రతి వీధిలో సిమెంట్ రోడ్లు, మురుగునీటి పారుదల వ్యవస్థ రాత్రిపూట వెలుగులు నింపే వీధి దీపాలు ఉండాలి. ఇవి ప్రజల కనీస హక్కులు. వీటిని కల్పించలేని నాయకుడు అనర్హుడు. ౣ విద్యా ప్రమాణాలు: ఊరిలో ప్రభుత్వ పాఠశాల బాగుండాలి. పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందాలి. డిజిటల్ తరగతులు, గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలి. చదువుకున్న యువతకు ఉపాధి మార్గాలు చూపించే దిశగా ఆలోచన చేయాలి.

**వైద్య సౌకర్యాలు:** చిన్న జ్వరానికో, పాము కాటుకో పక్క పట్టణానికి పరిగెత్తే పరిస్థితి పోవాలి. గ్రామంలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (%భాౣజ%) సక్రమంగా పనిచేయాలి, మందులు అందుబాటులో ఉండాలిౣ వ్యవసాయం మరియు ఉపాధి: రైతులకు సాగునీరు, విత్తనాలు సకాలంలో అందేలా చూడాలి. కేవలం వ్యవసాయమే కాకుండా, కులవృత్తులు, చేతివృత్తుల వారికి అండగా నిలవాలి. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలి.

**ఓటరులో రావాల్సిన మార్పు:** ప్రజాస్వామ్యంలో మార్పు అనేది నాయకుల నుండి మొదలుకాదు, ఓటరు నుండి మొదలవుతుంది. మన ఆలోచనా విధానం మారితేనే వ్యవస్థ మారుతుంది. ప్రశ్నించే తత్వం: ఎన్నికల ప్రచారానికి వచ్చే అభ్యర్థులను నిలదీయాలి. "మాకు డబ్బు వద్దు, మందు వద్దు.. మా ఊరి స్కూల్ ఎప్పుడు బాగుచేయిస్తారు? మా రోడ్లు ఎప్పుడు వేయిస్తారు?" అని గట్టిగా అడగాలిౣ విలువైన ఓటు: మీ ఓటును ఐదు వందలకో, వెయ్యి రూపాయలకో అమ్ముకోవడం అంటే.. మీ ఆత్మగౌరవాన్ని అమ్ముకోవడమే. ఒక్కసారి డబ్బు తీసుకుంటే, ఐదేళ్ల పాటు ఆ నాయకుడిని ప్రశ్నించే హక్కును మనం కోల్పోతాము. ఈ విషయాన్ని ప్రతి ఓటరు గమనించాలి.

**యువత పాత్ర:** గ్రామీణ రాజకీయాల్లో యువత క్రియాశీలక పాత్ర పోషించాలి. సోషల్ మీడియాలో సమయం గడపడమే కాకుండా, ఊరి సమస్యలపై చర్చించాలి. వృద్ధులకు, చదువురాని వారికి ఓటు విలువ గురించి తెలియజేయాలి. ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేసేలా ఇతరులను ప్రోత్సహించాలి.

**సరైన నాయకుడిని ఎంచుకోవడం ఎలా...?** ఓటరుగా మన బాధ్యత పోలింగ్ బూత్ వరకే పరిమితం కాదు. సరైన అభ్యర్థిని గుర్తించడం మన ప్రథమ కర్తవ్యం. మనం ఎంచుకునే వ్యక్తిలో ఈ క్రింది లక్షణాలు ఉన్నాయో లేదో గమనించాలి:

**1. "ఆపదకు నేను ఉన్నా" అనే భరోసా:** నాయకత్వం అంటే అధికారం చలాయించడం కాదు, బాధ్యత తీసుకోవడం. అర్ధరాత్రి ఊరిలో ఎవరికైనా ఆరోగ్యం బాగోలేకపోయినా, ఏదైనా ప్రమాదం జరిగినా, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినా.. "నేనున్నాను, భయపడకండి" అని ముందు నిలబడేవాడే నిజమైన నాయకుడు. గెలిచిన తర్వాత కనపడకుండా పోయేవాడు కాదు, కష్టంలో ప్రజల మధ్య ఉండేవాడే మనకు కావాలి.

**2. అందుబాటులో ఉండే వ్యక్తి:** మనం ఎన్నుకునే వ్యక్తి మనకు అందుబాటులో ఉండాలి. సమస్య చెప్పుకోవడానికి పది సార్లు కార్యాలయం చుట్టూ తిప్పించుకునే వాడు నాయకుడు కాదు. సామాన్యుడికి కూడా సులువుగా అందుబాటులో ఉండి, వారి గోడు వినే ఓర్పు ఉన్న వ్యక్తిని గెలిపించుకోవాలి.

**3. నిజాయితీ మరియు సేవా దృక్పథం:** డబ్బు ఖర్చు పెట్టి గెలవాలనుకునేవాడు, ఆ డబ్బును తిరిగి సంపాదించడానికే ప్రాధాన్యత ఇస్తాడు. కానీ, ప్రజల అభిమానాన్ని నమ్ముకుని, సేవ చేయాలనే తపనతో వచ్చే వ్యక్తి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాడు. అవినీతి మచ్చ లేని, నిజాయితీ గల వ్యక్తిని ఎంచుకుంటే, ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరుతాయి.

**4. దూరదృష్టి :** నాయకుడికి ఊరి అభివృద్ధిపై ఒక స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. వచ్చే ఐదేళ్ళలో ఊరిని ఎలా తీర్చిదిద్దాలి? నిరుద్యోగ సమస్యను ఎలా తగ్గించాలి? పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలి? అనే విషయాలపై అవగాహన ఉండాలి."యథా రాజా తథా ప్రజా" అంటారు పెద్దలు. కానీ ప్రజాస్వామ్యం లో "యథా ప్రజా తథా రాజా" అనేది నిజం. ప్రజలు ఎలా ఉంటే, పాలకుడు అలా ఉంటాడు.

మనం నీతిగా ఉంటే, నీతివంతమైన నాయకుడు వస్తాడు. మనం అవినీతిని ప్రోత్సహిస్తే, అవినీతి పరుడే రాజ్యమేలుతాడు.పల్లె ప్రగతి పథంలో నడవాలంటే, మన అడుగు అభివృద్ధి వైపే పడాలి. కులం, మతం, డబ్బు, మందు అనే సంకెళ్ళను తెంచుకుని.. మనస్సాక్షిగా ఆలోచించాలి. కష్టకాలంలో ఆదుకునే వాడిని, ఊరి బాగు కోరే వాడిని, మన పిల్లల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే వాడిని ఎన్నుకుందాం.మన ఓటు – మన ఊరి తలరాతను మార్చే కలం. ఆ కలంతో అభివృద్ధి అనే నూతన అధ్యాయాన్ని రచిద్దాం. గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా, ప్రగతి వైపే మన పయనం సాగిద్దా

# సంచార్ సాథీ: తోడు గానా? నీడ గానా?

కేంద్ర ప్రభుత్వం సంచార్ సాథీ యాప్ ని అన్ని ఫోన్లలో తప్పనిసరిగా ఇన్ స్టాల్ అయి ఉండేలా తయారీదారులకు ఆదేశాలు జారీ చేసింది.ఆ యాప్ తో ఫోన్ ద్వారా జరిగే సైబర్‌మోసాల పట్ల అవగాహన కల్పించడం తో బాటు ,సకాలంలో అడ్డుకొనే అవకాశం ఉంటుందని చెప్తోంది.కొన్న ఫోన్ అసలా, నకిలీయా తెలుసుకోవడం,పోతే బ్లాక్ చెయ్యడం సులువని,అందుకొనే ఫోన్ కాల్స్ మోసపూరితం అని గుర్తించి హెచ్చరించే వీలుంటుందని చెప్తోంది.ఆ యాప్ ద్వారా ఏడు లక్షల ఫోన్ల ఉనికి తెలిసిందని,లక్షలాది తప్పుడు కనెక్షన్లను రద్దు చెయ్యడం జరిగిందని కనుక ఆ యాప్‌ని రానున్న కాలంలో అన్ని ఫోన్లలో తప్పనిసరి చేస్తే మేలు జరుగుతుందని చెప్తోంది.ఈ ప్రకటన వినగానే ప్రతిపక్షాలు,కొన్ని సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సంస్థలు ఆందోళన వెలిబుచ్చాయి. ఇలా ఒక యాప్‌ని ఫోన్‌లో తప్పనిసరి చెయ్యడం లో ప్రభుత్వానికి వేరే ఉద్దేశ్యాలు ఉన్నాయని అంటున్నాయి. పౌరుల పై వారికి తెలియకుండానే నిరంతర నిఘా కోసం ఉపయోగించే అవకాశం ఉన్నట్లు చెప్తున్నాయి.ఇది ప్రజల గోప్యతా హక్కుకి భంగకరమని,వారి వివరాలన్నీ ప్రభుత్వానికి, ఇతరులకు అందుబాటులో ఉండి దుర్వినియోగానికి దారి తీస్తాయని వారి వాదన.గతంలో ప్రభుత్వం,కొన్ని రాష్ట్రాలు పెగాసస్ యాప్ ద్వారా చట్టానికి వ్యతిరేకంగా కొంతమంది వ్యక్తుల సమాచారాన్ని రహస్యంగా సేకరించిన రీతిలో ఈ యాప్ ద్వారా జరగొచ్చని చెప్తున్నాయి.అయితే ప్రభుత్వం ఈ యాప్ లక్ష్యం కేవలం సైబర్ క్రైమ్ దాడుల్ని తగ్గించడం,ప్రజలకు అవగాహన పెంచడం మాత్రమే అంటుంది. అక్కర్లేదనుకుంటే ఉన్న యాప్ ని తొలగించవచ్చని చెప్తోంది.ఏదైనా ఈ సమాచార యుగంలో సాంకేతికత రెండు వైపులా పదునున్న కత్తి.అది సక్రమంగా పనిచేయాలంటే ముందు దానిపై అపోహల్ని తొలగించి, అవగాహన పెంచి ప్రజల్ని సమాయత్త పర్చాలి.బలవంతంగా రుద్దినట్లు కనబడితే అనుమానాలు పెరుగుతాయి. వాడకం తగ్గి,ఉపయోగం కూడా తగ్గిపోతుంది.సైబర్ క్రైమ్ తగ్గించడానికి ప్రభుత్వం మిగతా దారుల్ని పూర్తిగా వినియోగిస్తూ,ఈ యాప్ పై ముందు అవగాహన కల్పించాలి. డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు బాగా పెరిగి పోవడం వల్ల సుప్రీం కోర్టు వాటిపై దర్యాప్తు కై సీబీఐ కి నేరుగా ఆదేశాలివ్వాల్సి వచ్చింది.వాటిని అరికట్టడంలో ప్రభుత్వం చేయాల్సింది ఇంకా చాలా ఉంది.సంచార్ సాథీమీకు రక్షణ,తోడు అని ప్రభుత్వం అంటుంటే కాదు మిమ్మల్ని వెంటాడే నీడ అని ప్రతిపక్షాలు చెప్తున్నాయి.ప్రజలకు మాత్రం అయోమయంగా ఉంది.పూర్తి సమాచారం అవసరం.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
9440836931.

# సమయం లేదు నాయకా! సంస్కరణలకు



- ఈ శీతాకాల పార్లమెంటు సమావేశాలు ప్రత్యేకం కావాలి
- పాత విధానాలు, సంప్రదాయ పద్ధతులపైనే ఆధారపడటం మానేయాలి
- దేశ భవిష్యత్తుకు కీలకమైన చట్టాలు , విధానాలపై చర్చలు జరగాలి
- స్థిరమైన, వేగవంతమైన దేశాభివృద్ధి లక్ష్యం గా పయనించాలి
- క్రిప్టో తో సహా పలు అంశాలపై నిర్దిష్ఠ నిర్ణయాలకు వేదిక కావాలి
- ప్రపంచవ్యాప్తంగా మారుతున్న ఆర్థిక పరిణామాలపై అర్థవంతమైన చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలి
- పారిశ్రామిక - వాణిజ్య విధానాలను మరింత సరళీకృతం చేయాల్సిన బాధ్యత మనదని గుర్తించాలి

తేజస్వి
హైదరాబాద్

(నిన్నటి సంచిక తరువాయి)

విదేశీ పెట్టుబడిదారులు తమ దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించి ప్రభుత్వ విధానాలలో స్థిరత్వాన్ని ఆశిస్తారు. పన్నులు, వాణిజ్య నిబంధనలు తరచుగా మారకుండా స్థిరంగా ఉంచాలి. పన్ను వ్యవస్థను మరింత సరళతరం చేయడం, పన్ను వివాదాలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించే యంత్రాంగాన్ని బలోపేతం చేయడం ద్వారా విదేశీ సంస్థల్లో నమ్మకాన్ని పెంచాలి.విదేశీ పెట్టుబడిదారులు సరుకుల రవాణాకు నాణ్యమైన మౌలిక సదుపాయాలను (ఇన్ఫ్రాస్ట్రక్చర్) ఆశిస్తారు. అందుకే, ప్రభుత్వం రోడ్లు, రైల్వేలు, ఓడరేవులు, మరియు లాజిస్టిక్స్ పార్కులను వేగంగా అభివృద్ధి చేయాలి. అలాగే, నిరంతరాయంగా తక్కువ ఖర్చుతో విద్యుత్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. బలమైన మౌలిక సదుపాయాలు భారతదేశాన్ని ఆకర్షణీయమైన తయారీ కేంద్రంగా మారుస్తాయి.భారతదేశం తన వ్యూహాత్మక రంగాలను గుర్తించి, ఆ రంగాలలో పెట్టుబడులు పెట్టే విదేశీ కంపెనీలకు ప్రత్యేక ఆర్థిక ప్రోత్సాహకాలను (ఇన్సెంటివ్స్ )అందించాలి. ఉదాహరణకు, ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకం (పి ఎల్ ఐ ) వంటి పథకాలను విస్తృత పరచడం ద్వారా తయారీ, ఎలక్ట్రానిక్స్ వంటి కీలక రంగాలలో ఎఫ్‌డిఐలను ఆకర్షించవచ్చు. ఈ చర్యలు ప్రపంచ సప్లై చైన్స్ భారతదేశం వైపు మళ్లించడానికి సహాయపడతాయి.

**ప్రవాస భారతీయ హోదా:** సాధారణంగా, ఒక భారతీయ పౌరుడు ఆ ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో నివసించే రోజుల సంఖ్య ఆధారంగా అతని ప్రవాస భారతీయ (ఎన్ ఆర్ ఐ) హోదాను నిర్ణయిస్తారు. సాధారణ నియమం ప్రకారం, ఒక ఆర్థిక సంవత్సరంలో (ఏప్రిల్ 1 నుండి మార్చి 31 వరకు) ఒక వ్యక్తి భారతదేశంలో 182 రోజుల కంటే తక్కువ ఉన్నట్లయితే, అతన్ని ఎన్ ఆర్ ఐ గా పరిగణిస్తారు. ఒకవేళ ఆ వ్యక్తి 182 రోజులు లేదా అంతకంటే ఎక్కువ రోజులు దేశంలో ఉంటే, అతను ఆదాయపు పన్ను ప్రయోజనాల కోసం భారతదేశ నివాసిగా పరిగణించబడతాడు.ఈ నివాస కాల పరిమితిని తొంభై రోజులకు (90 రోజులు) తగ్గిస్తే, అది దేశ ఆర్థిక వ్యవస్థకు లాభదాయకంగా మారి , ముఖ్యంగా పెట్టుబడుల ప్రవాహాన్ని పెంచే అవకాశం ఉంటుంది. ఈ మార్పు ద్వారా ప్రవాస భారతీయులు మన దేశంలో ఎక్కువ కాలం గడపడానికి, పెట్టుబడులు పెట్టడానికి మరియు తమ నైపుణ్యాన్ని అందించడానికి వీలు కలుగుతుంది. పన్ను నిబంధనలను అనవసరంగా కఠినతరం చేయడం ద్వారా దేశం అంతర్జాతీయ పెట్టుబడులను మరియు నైపుణ్యాన్ని కోల్పోతుంది. అనేక అభివృద్ధి చెందిన దేశాలు పెట్టుబడులను ప్రోత్సహించడానికి అనుకూలమైన పన్ను విధానాలను అమలు చేస్తున్నాయి. భారతదేశం కూడా అదే విధంగా ప్రవాస భారతీయులకు పన్ను స్థిరత్వాన్ని ,సరళతను అందించే సంస్కరణలను తీసుకురావాలి. ఈ సంస్కరణలు నైపుణ్య వలసను నిరోధించి, ప్రవాస భారతీయుల జ్ఞానం, పెట్టుబడులను దేశ వృద్ధికి ఉపయోగపడేలా కూడా చేస్తాయి. పెట్టుబడుల వృద్ధి: ప్రవాస భారతీయులు దేశంలో ఎక్కువ కాలం నివసించినప్పుడు, వారు స్థానిక మార్కెట్‌ను మరియు వ్యాపార అవకాశాలను దగ్గరగా పరిశీలించే వీలు కలుగుతుంది. దీని ఫలితంగా, వారు స్థిరాస్తి, స్టాక్ మార్కెట్ మరియు స్టార్టప్‌లలో మరింత చు-రుకుగా పెట్టుబడులు పెడతారు. ఈ అదనపు పెట్టుబడులు దేశీయ మూలధనాన్ని పెంచి, జీడీపీ వృద్ధికి దోహదపడతాయి. నైపుణ్యం ,సాంకేతికత బదిలీ: విదేశాల్లో ఉన్న ఉన్నత నైపుణ్యం కలిగిన ప్రవాస భారతీయులు (ముఖ్యంగా టెక్నాలజీ, ఫైనాన్స్ రంగాల నిపుణులు) స్వదేశంలో ఎక్కువ కాలం ఉండగలిగితే, వారు తమ అనుభవాన్ని, నైపుణ్యాన్ని మరియు అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులను దేశీయ సంస్థలకు మరియు యువతకు బదిలీ చేయగలరు. ఈ నైపుణ్యం బదిలీ, దేశంలోని మానవ వనరుల నాణ్యతను మరియు ఉత్పాదకతను మెరుగుపరుస్తుంది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహం: విదేశీ సాంకేతిక పరిజ్ఞానం, నిర్వహణ నైపుణ్యంతో కూడిన నిపుణులు దేశంలో ఎక్కువ కాలం గడిపినప్పుడు, వారు ఇక్కడ కొత్త సంస్థలను, పరిశోధన కేంద్రాలను ఏర్పాటు చేయడానికి మొగ్గు చూపుతారు. ఈ వాతావరణం డిజిటల్ ఆర్థిక వ్యవస్థ మరియు స్టార్టప్‌ల వృద్ధికి భారీగా దోహదపడుతుంది.



**క్రిప్టో సంస్కరణలు:** ప్రపంచవ్యాప్తంగా అనేక అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలు క్రిప్టోకరెన్సీ మరియు వెబ్ 3.0వంటి సాంకేతికతను ప్రోత్సహిం చడానికి అనుకూలమైన విధానాలను అమలు చేస్తున్నాయి. ఈ నూతన ఆర్థిక వ్యవస్థలో ముందుండాలని చూస్తున్న య-ునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సింగపూర్ వంటి దేశాలు క్రిప్టో పరిశ్రమకు సంబంధించి స్పష్టమైన నియంత్రణలను ఏర్పాటు చేసి, తక్కువ పన్నులతో ఈ రంగంలో పెట్టుబడులను మరియు నూతన ఆవిష్కరణలను ఆకర్షిస్తున్నాయి. ఈ దేశాలు క్రిప్టోను ఆర్థిక ఆస్తిగా గుర్తించి, చట్టపరమైన స్పష్టతను అందిస్తున్నాయి. ఇది వారి ఆర్థిక వ్యవస్థలో సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేయడానికి దోహదప డుతుంది. కానీ, భారతదేశంలో క్రిప్టో ఆస్తుల బదిలీపై ముప్పై శాతం అధిక పన్ను విధించడం మరియు ప్రతి లావాదేవీపై ఒక శాతం మూలం వద్ద పన్ను మినహాయింపు (టీడీఎస్) ను తప్పనిసరి చేయడం ఈ రంగం వృద్ధిని తీవ్రంగా దెబ్బతీసింది. ఈ అధిక పన్ను విధానం మరియు అనిశ్చిత నియంత్రణ వాతావరణం కారణంగా దేశీయ క్రిప్టో వ్యాపారం మరియు ఈ రంగంలో పెట్టుబడులు పొరుగు దేశాలకు తరలిపోతున్నాయి. భారతదేశంలోని యువత మరియు సాంకేతిక నిపుణులు ఈ రంగంలో ఉన్న అపారమైన అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకోలేకపోతున్నారు. ఇది దేశీయంగా కొత్త ఉద్యోగాలు, నూతన ఆవిష్కరణలు ఆగిపోవడానికి దారి తీస్తుంది. ఈ ధోరణి కొనసాగితే, భారతదేశం ఈ కొత్త ఆర్థిక వ్యవస్థలో వెనుకబడిపోయి, విదేశీ పెట్టుబడులు మరియు సాంకేతికతను కోల్పోయే ప్రమాదం ఉంది.

**నియంత్రణ స్పష్టత :** క్రిప్టో ఆస్తుల వర్గీకరణ గురించి భారత ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన చట్టపరమైన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. క్రిప్టో ఆస్తులను సాంప్రదాయ కరెన్సీగా, వస్తువుగా, లేదా మూలధన ఆస్తిగా దేని కింద పరిగణించాలి అనే దానిపై ఒక ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలి. ఈ అస్పష్టత కారణంగానే దేశీయ పెట్టుబడిదారులు మరియు వ్యాపారాలు చట్టపరమైన గందరగోళంలో ఉండి, ఈ రంగంలో స్వేచ్ఛగా కార్యకలాపాలు నిర్వహించలేకపోతున్నారు. స్పష్టమైన వర్గీకరణ ద్వారా ఈ ఆస్తులపై ఏ చట్టాలు వర్తిస్తాయో స్పష్టమవుతుంది, ఇది నియంత్రణ సంస్థలకు కూడా మార్గనిర్దేశం చేస్తుంది.క్రిప్టో పరిశ్రమకు అనుగుణంగా ప్రత్యేక నియంత్రణ సంస్థను లేదా నూతన నియమాలను ఏర్పాటు చేయడం ద్వారా వ్యాపారాలకు, పెట్టుబడిదారులకు భద్రత మరియు విశ్వాసం కలుగుతుంది. సాంప్రదాయ ఆర్థిక నియంత్రణ సంస్థల కంటే వేగంగా మరియు నూతన సాంకేతికతకు అనుగుణంగా స్పందించే ప్రత్యేక వ్యవస్థ అవసరం. ఈ సంస్థ పరిశ్రమలోని నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూనే, వినియోగదారుల రక్షణ మరియు మనీలాండరింగ్ వంటి అంశాలను కఠినంగా నియంత్రించగలగాలి. ఈ విధంగా చట్టపరమైన పునాదిని పటిష్టం చేయడం ద్వారానే విదేశీ క్రిప్టో కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి మొగ్గు చూపుతాయి.

**పన్ను విధానంలో సంస్కరణ :** ప్రస్తుతం క్రిప్టో ఆస్తుల లాభాలపై విధించే ముప్పై శాతం అధిక పన్నును తక్షణమే తగ్గించాల్సిన అవసరం ఉంది. ఈ భారీ పన్ను దేశీయంగా జరిగే క్రిప్టో వ్యాపారాన్ని, పెట్టుబడులను తీవ్రంగా నిరుత్సాహపరుస్తోంది. ఈ అధిక పన్నును, ఇతర ఆర్థిక ఆస్తులు లేదా షేర్ల పెట్టుబడులపై విధించే మూలధన లాభాల పన్ను తో సమానం చేయాలి. పన్ను రేటును తగ్గించడం వలన వ్యాపార కార్యకలాపాలు పెరిగి, పన్ను చెల్లింపుల పరిధి పెరుగుతుంది, చివరికి ప్రభుత్వానికి కూడా ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది.అంతేకాకుండా, ప్రతి లావాదేవీపై విధించే ఒక శాతం పన్ను మినహాయింపు నిబంధనను సమీక్షించాలి లేదా పూర్తిగా తొలగించాలి. ఈ టీడీఎస్ విధానం ముఖ్యంగా వేగవంతమైన వ్యాపారం మరియు చిన్న లావాదేవీలకు పెద్ద అడ్డంకిగా మారింది. ఇది క్రిప్టో వ్యాపారాన్ని సంక్లిష్టం చేసి, వ్యాపారులను విదేశీ వేదికలపైకి తరలిపోవడానికి ప్రేరేపిస్తోంది. పన్ను విధానంలో ఈ సరళీకరణ దేశీయంగా క్రిప్టో వ్యాపారాన్ని ప్రోత్సహించి, పన్ను చెల్లింపుదారులను చట్టబద్ధమైన వ్యవస్థలోకి తీసుకురావడానికి సహాయపడుతుంది.

**సాంకేతికత ప్రోత్సాహం:** క్రిప్టోకు మూలమైన బ్లాక్‌చెయిన్ సాంకేతికత పారదర్శకతను, భద్రతను పెంచి, పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. బ్లాక్‌చెయిన్ అప్లికేషన్లను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం అవసరం.ఈ సాంకేతికతను అభివృద్ధి చేసే స్టార్టప్‌లకు మరియు పరిశోధనలకు ప్రభుత్వం భారీగా ఆర్థిక మద్దతు మరియు రాయితీలు అందించాలి. బ్లాక్‌చెయిన్ సాంకేతికతలో పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా దేశీయంగా నూతన ఆవిష్కరణలను పెంచవచ్చు. స్టార్టప్‌లకు మూలధనం అందించడం మరియు నియంత్రణ పరమైన పరీక్షా వాతావరణాన్ని కల్పించడం ద్వారా భారతదేశం ఈ కొత్త యుగపు సాంకేతికతకు కేంద్రంగా ఎదగగలదు.

(మిగతా రేపటి సంచికలో)

# బిజినెస్

## ఏంజెల్ వన్ నకిలీ గ్రూపులపై పెట్టుబడిదారులకు హెచ్చరిక

ఏంజెల్ వన్ లిమిటెడ్ తమ పేరు, లోగో, అధికారులు ఉపయోగించి వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా గ్రూపుల్లో నకిలీ పెట్టుబడి సలహాలు ఇస్తున్న మోసగాళ్లపై పెట్టుబడిదారులను అప్రమత్తం చేసింది. ఈ గ్రూపులు అవసరమైన సెబీ అనుమతి లేకుండా సెక్యూరిటీస్‌కు సంబంధించిన సలహాలు, టిప్స్, హామీలు ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని కంపెనీ స్పష్టం చేసింది. అనధికారిక యాప్‌లు, లింకులు, ప్రైవేట్ గ్రూపులు ఏంజెల్ వన్‌కు సంబంధం లేవని, అలాంటి వాటితో వ్యవహరిస్తే జరిగే నష్టాలకు కంపెనీ బాధ్యత వహించదని ప్రకటించింది.
ఏంజెల్ వన్ తన కస్టమర్లను ఎలాంటి అనధికారిక గ్రూపుల్లో చేర్చదని, మెసేజింగ్ ప్లాట్‌ఫార్మ్‌లలో వ్యక్తిగత సమాచారం అడగదని, నిధులు కోరదని, హామీ ఇచ్చే రాబడులు చెప్పదని స్పష్టం చేసింది. అన్ని అధికారిక కమ్యూనికేషన్లు, యాప్ డౌన్‌లోడ్లు కేవలం అధికారిక ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారానే చేయాలని సూచించింది. పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్, 1930 హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరింది.

## హైదరాబాద్ దిశ వాకథాన్ వికలాంగతపై కొత్త అవగాహన



హైదరాబాద్‌లో వరల్డ్ డిసేబిలిటీ డే సందర్భంగా నిర్వహించిన 'దిశ వాకథాన్ 2025' ద్వారా శాశ్వత వికలాంగత చాలా సందర్భాల్లో నివారించదగినదని హెచ్ సివిహెచ్ సువిటాస్ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది. 50 మంది భిన్న సామర్థ్యాలున్న పాల్గొనేవారు, 50 మంది వాలంటీర్లు కలిసి చేసిన ఈ వాకథాన్ ద్వారా వికలాంగత ఒక స్థిర స్థితి కాదు, సమయానికి ప్రారంభమైన పునరుద్ధరణ ద్వారా తిరిగి సాధ్యమయ్యే దశ అని ప్రజలలో అవగాహన పెంచింది. రోబోటిక్ గైట్ ట్రైనింగ్, బ్యాలెన్స్ రీ-ఎడ్యుకేషన్ వంటి ఆధునిక చికిత్స పద్ధతులను కూడా ఆన్ సైట్ లో ప్రదర్శించారు. హెచ్ సివిహెచ్ నిపుణులు పునరుద్ధరణ సమయానికి మొదలైతే, తగిన విధానాలు అనుసరిస్తే, రోబోటిక్ సాయంతో రీహాబిలిటేషన్ కొనసాగితే శరీర సమతుల్యత, నడక, చలన సామర్థ్యం వేగంగా పునరుద్ధరించుకోవచ్చని పేర్కొన్నారు. దిశ వాకథాన్ ద్వారా ఆసుపత్రుల బయట కూడా రికవరీ కనిపించేలా చేసి, దేశవ్యాప్తంగా పునరుద్ధరణను ప్రధాన ఆరోగ్య రంగ ప్రాధాన్యంగా తీసుకురావాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. భవిష్యత్తులో మరిన్ని నగరాల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు సంస్థ ప్రకటించింది.

## నెఫ్రోప్లస్ ఐపీఓ డిసెంబర్ 10న ప్రారంభం



ఆసియా అతిపెద్ద డయాలిసిస్ సేవల సంస్థ నెఫ్రోప్లస్ ఐపీఓ డిసెంబర్ 10 నుండి 12 వరకు పెట్టుబడిదారులకు అందుబాటులో ఉంటుంది. షేర్ ధర బ్యాండ్ ₹438–₹460గా నిర్ణయించగా, ఉద్యోగులకు ₹41 రాయితీ ఇవ్వబడింది. ఈ ఇష్యూ రూ.353.4 కోట్ల తాజా షేర్ల జారీతో పాటు 1,12,53,102 షేర్ల ఆఫర్ ఫర్ సేల్‌తో కూడి ఉంది. తాజా ఇష్యూ ద్వారా సమీకరించిన నిధుల్లో నుంచి రూ.129.1 కోట్లు కొత్త డయాలిసిస్ కేంద్రాల ఏర్పాటుకు, రూ.136 కోట్లు కొంత బకాయిల చెల్లింపులకు వినియోగించనున్నది.2009లో స్థాపించబడిన నెఫ్రోప్లస్ భారతదేశంలో 21 రాష్ట్రాలు, 4 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 288 నగరాల్లో అత్యంత విస్తృత డయాలిసిస్ క్లినిక్ నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. ప్రపంచవ్యాప్తంగా 519 కేంద్రాలతో విస్తరించిన ఈ సంస్థ, ఉజ్బెకిస్తాన్‌లోని తన 165 పడకల క్లినిక్‌తో ప్రపంచంలోనే అతిపెద్ద డయాలిసిస్ కేంద్రాన్ని కూడా నడుపుతోంది. హెూమ్ డయాలిసిస్, హాలిడే డయాలిసిస్, డయాలిసిస్ ఆన్ కాల్ వంటి విభిన్న సేవలతో రోగుల అవసరాలను తీరుస్తూ చికిత్స అందిస్తోంది. 2024లో దాదాపు 818 మిలియన్ విలువైన భారత డయాలిసిస్ మార్కెట్ 2029 నాటికి దాదాపు 1,979 మిలియన్‌కు పెరుగుతుందని అంచనా.

## పోకో సి 85 5 జి డిసెంబర్ 9న అధికారిక ఆవిష్కరణ




పోకో 2025 లైనప్‌లో చివరి మోడల్‌గా పోకో సి 85 5 జిను డిసెంబర్ 9న భారత మార్కెట్లో లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. యువత కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ ఫోన్ శక్తివంతమైన పనితీరు, నమ్మదగిన మరియు రోజంతా కొనసాగే బ్యాటరీ సామర్థ్యాన్ని అందించడంలో దృష్టి పెట్టింది. పోకో ఈ ఏడాది విడుదల చేసిన ఎఫ్7, ఎక్స్7 సిరీస్, ఎం 7 ప్లస్‌తో బ్యాటరీ విభాగంలో పరిశ్రమ ప్రమాణాలను పెంచినట్లు, కొత్త సి 85 5 జి ఈ ధోరణిని మరింత బలపరుస్తోంది.పోకో సి 85 5 జి డ్యుయల్-టోన్ ఫినిష్, స్లిమ్ డిజైన్‌తో ఫ్రెష్ లుక్‌ను కలిగి ఉంది. 6000 ఎంఏహెచ్ బ్యాటరీ, 33వా ఫాస్ట్ ఛార్జింగ్, 10వా రివర్స్ ఛార్జింగ్‌తో రెండు రోజులకు వచ్చే శక్తిని అందించేలా రూపొందించబడింది. పోకో ఇండియా సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో ఈరోజు ఫస్ట్ లుక్ విడుదల కాగా, ఫోన్ అధికారిక లాంచ్ డిసెంబర్ 9న జరగనుంది.

## సామ్‌సంగ్ గెలాక్సీ ట్యాబ్ ఏ11 భారతంలో కొత్త ఆవిష్కరణ




samsung.com

సామ్‌సంగ్ భారత విపణిలో గెలాక్సీ ట్యాబ్ ఏ11ను ఆవిష్కరించింది. 8.7 అంగుళాల తెర, 90 హెర్ట్జ్ రిఫ్రెష్ రేటు, డాల్బీ సౌండ్‌తో కూడిన ద్వి స్పీకర్లు ఈ పరికరాన్ని వినోదం, పాఠశాల అవసరాలు, కుటుంబ సంభాషణలకు అనువైనదిగా మార్చాయి. ప్రకాశం ఏ స్థాయిలో ఉన్నా చూసే అనుభవం సాఫీగా కొనసాగేలా ఇది రూపకల్పన చేయబడింది.6 నానోమీటర్ ప్రాతిపదికపై పనిచేసే అష్ట కోర్ ప్రాసెసర్ ద్వారా పరికరం వేగవంతమైన మరియు శక్తి ఆదా చేసే పనితీరును అందిస్తుంది. 5100 మిల్లీ అంపియర్ గంట సామర్థ్య గల బ్యాటరీ దీర్ఘకాల బ్రౌజింగ్, ఆటలు, వీడియో వీక్షణకు మద్దతునిస్తుంది. ముందరి 5 మెగాపిక్సెల్ కెమెరా కుటుంబ సభ్యులు, సహచరులతో జరిగే సంభాషణలను మరింత స్పష్టంగా చూపిస్తుంది.బూడిద రంగు మరియు వెండి రంగుల్లో అందుబాటులో ఉన్న గెలాక్సీ ట్యాబ్ ఏ11లో 4 జీబీ మరియు 8 జీబీ జ్ఞాపకశక్తి ఎంపికలు, 64 జీబీ మరియు 128 జీబీ నిల్వ సామర్థ్యాలు ఉన్నాయి. నిల్వను 2 టెరాబైట్ వరకు విస్తరించుకునే అవకాశం ఉంది. ఈ పరికరం సామ్‌సంగ్ అధికారిక వేదికతో పాటు దేశంలోని ప్రముఖ ఆన్‌లైన్ విక్రయ కేంద్రాలు మరియు కొంతమంది ఎంపిక చేసిన దుకాణాల్లో విక్రయించబడుతుంది. అన్ని నమూనాలపై వెయ్యి రూపాయల నగదు తిరిగి చెల్లింపు సదుపాయం అందుబాటులో ఉంది.

## నథింగ్ ఫోన్ 3ఎ లైట్ అమ్మకాలు భారత్‌లో ప్రారంభం



నథింగ్ సంస్థ తన ఫోన్ 3ఎ లైట్ విక్రయాలు డిసెంబర్ 5 నుండి భారత్‌లో ప్రారంభమవుతున్నట్లు ప్రకటించింది. కొత్త నీలం రంగుతో పాటు పాత నలుపు, తెలుపు రంగుల్లో ఈ పరికరం లభిస్తుంది. పారదర్శక రూపకల్పన, 6.77 అంగుళాల అమోలెడ్ తెర, 50 మెగాపిక్సెల్ ప్రధాన కెమెరా, శక్తివంతమైన చిప్‌సెట్ మరియు 5000 మిల్లీ అంపియర్ గంట సామర్థ్య బేటరీ ఈ ఫోన్‌లో ప్రధాన ఆకర్షణలు. ప్రారంభ ధర బ్యాంకు రాయితీతో కలిసి పదకొండు వేల తొంభై తొమ్మిది రూపాయల వరకు తగ్గుతుంది.ఫోన్ 3ఎ లైట్ నీటి చినుకులు మరియు ధూళి నిరోధకతతో పాటు అల్యూమినియం అంతర్గత నిర్మాణం, తేలికపాటి బరువు వంటి లక్షణాలను కొనసాగిస్తోంది. 120 హెర్ట్జ్ సర్దుబాటు రిఫ్రెష్ రేటు, అతి అధిక ప్రకాశం కలిగిన అమోలెడ్ తెరతో చూపు అనుభవం మెరుగవుతుంది. ప్రధాన కెమెరాకు తోడు రాత్రి దృశ్యాలు, మెరుగైన రంగు విభజన, ఉన్నత నాణ్యత వీడియో చిత్రీకరణ వంటి సామర్థ్యాలు అందుబాటులో ఉన్నాయి. ముందరి కెమెరా స్పష్టమైన స్వీయచిత్రాలు మరియు సంభాషణలకు అనుకూలంగా పనిచేస్తుంది.మీడియాటెక్ ఆధారిత శక్తివంతమైన చిప్‌సెట్‌తో పరికరం వేగవంతమైన పనితీరును అందిస్తుంది.

# భారత మార్కెట్లు లాభంలో ముగింపు

### ఐటీ షేర్లు దూసుకెళ్ళాయి



భారత ఈక్విటీ మార్కెట్లు నాలుగు రోజుల వరుస నష్టాల నుంచి బయటపడి గురువారం స్వల్ప లాభాలతో ముగిశాయి. ఐటీ దిగ్గజాలు టీసీఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా నాయకత్వంలో టెక్ రంగం బలంగా నిలవడంతో సెన్సెక్స్ 158 పాయింట్లు పైకే ముగిసింది, నిఫ్టీ 26,000 మార్క్ పై నిలిచింది. బలహీనమైన రూపాయి ఐటీ రంగానికి అనుకూలంగా మారగా, యుఎస్ రేటు కోతలపై ఆశలు పెట్టుబడిదారుల భావనను మెరుగుపరిచాయి.
ఫైనాన్షియల్స్ మాత్రం ఒత్తిడిలోనే కొనసాగాయి. హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి ప్రధాన బ్యాంకింగ్ షేర్లు బలహీనంగా ట్రేడ్ అయ్యాయి. ఇండిగో కార్యకలాపాలలో అంతరాయం కొనసాగుతుండడంతో షేరు నిరంతర గా ఐదో రోజూ నష్టపోయింది. రేపు వెలువడనున్న ఆర్బీఐ ద్రవ్యపరపతి విధానంపై అనిశ్చితి కూడా మార్కెట్‌లో జాగ్రత్త ధోరణిని పెంచింది.
రూపాయి రికార్డు కనిష్టాన్ని తాకిన తర్వాత కొంత పుంజుకున్నా, దిగుమతులు ఖరీదవడం, ద్రవ్యోల్బణ ఒత్తిడి పెరగడం వంటి అంశాలు మార్కెట్ భావనను ప్రభావితం చేశాయి. బాండ్ మార్కెట్ కూడా రేపటి రేటు నిర్ణయాన్ని ఎదురుచూస్తూ కొద్దిగా ఒత్తిడిని చూపింది. బాండ్ యీల్డ్స్ స్వల్ప మార్పులతో ముగిశాయి.
ఐపీఓ మార్కెట్ మాత్రం వేడెక్కింది. ఆక్వస్ మరియు మీషో వంటి పలు పబ్లిక్ ఇష్యూలకు భారీ స్పందన లభించింది. వింధ్య వైర్స్, లగ్జరీ టైమ్ వంటి కొత్త ఇష్యూలూ మంచి సబ్‌స్క్రిప్షన్‌ను రాబట్టాయి. రాబోయే రోజుల్లో కోరోనా రిమెడీస్ వంటి ఇష్యూలు తెరపైకి రానున్నాయి.
కమోడిటీ మార్కెట్లలో కూడా చురుకుదనం కనిపించింది. అల్యూమినియం, జింక్, కాపర్ ధరలు పెరిగాయి. బంగారం మాత్రం ఫెడ్ మీటింగ్‌కు ముందు పెట్టుబడిదారులు లాభాలు తీసుకుంటుండడంతో స్వల్పంగా బలహీనపడింది. చమురు ధరలు రష్యా ఇంధన సదుపాయాలపై దాడుల నేపథ్యంతో మిశ్రమంగా కదిలాయి.

# హైదరాబాద్‌లో తొలిసారిగా ఫ్లాగ్‌షిప్ బ్రాండ్ హిల్టన్



హైదరాబాద్ – హిల్టన్ హైదరాబాద్ జీనోమ్ వ్యాలీ రిసార్ట్ స్పా ప్రారంభోత్సవాన్ని ప్రకటించింది, ఇది కంపెనీ హైదరాబాద్‌లోకి ప్రవేశించడాన్ని సూచిస్తుంది. వ్యూహాత్మకంగా భారతదేశ బయోటెక్ హబ్‌లో ఉన్న ఈ అర్బన్ రిసార్ట్ హిల్టన్ యొక్క శక్తివంతమైన ప్రదేశాలను ప్రకృతి దృశ్యాన్ని పూర్తి చేసే మరియు స్థిరమైన డిజైన్ అంశాలను కలిగి ఉన్న నిర్మాణ శైలితో మిళితం చేస్తుంది.
సికెఆర్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడిన హిల్టన్ హైదరాబాద్ జీనోమ్ వ్యాలీ రిసార్ట్ % స్పా హిల్టన్ యొక్క బలమైన దక్షిణాసియా విస్తరణలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకదానికి బ్రాండ్ యొక్క ప్రపంచ స్థాయి ఆతిథ్యాన్ని పరిచయం చేస్తుంది. యుఎస్‌డి 94 బిలియన్ల జిడిపి మరియు పెరుగుతున్న మౌలిక సదుపాయాలు మరియు ప్రపంచ పెట్టుబడితో, హైదరాబాద్ వ్యాపార మరియు విశ్రాంతి ప్రయాణికులకు ఉపయోగపడే ప్రీమియం ఆతిథ్యానికి పెరిగిన డిమాండ్‌ను ఎదుర్కొంటోంది.
హిల్టన్, దక్షిణాసియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు ప్రాంతీయ అధిపతి జుబిన్ సక్సేనా మాట్లాడుతూ, "ఈ రిసార్ట్ హిల్టన్ యొక్క సంతకం ఆతిథ్యాన్ని కొత్త గమ్యస్థానానికి తీసుకువస్తుంది మరియు అతిథులకు బహుమితీయ అనుభవాన్ని అందిస్తుంది. డైనమిక్ స్థలాలు మరియు ఉత్తేజకరమైన వాతావరణాల నుండి అసాధారణమైన పాక అనుభవాలు మరియు పునరుజ్జీవన సౌకర్యాల వరకు, ఈ ఆస్తి భారతదేశంలో విశ్రాంతి-సమావేశాల-జీవనశైలి అనుభవాలకు కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేయడానికి సిద్ధంగా ఉంది." అన్నారు.

# వియత్నాంలో మారియట్ ఇంటర్నేషనల్ 700వ హెూటల్



మారియట్ ఇంటర్నేషనల్, ఇంక్. ఈరోజు లెగసీ మెకాంగ్, కాన్ థో, ఆటోగ్రాఫ్ కలెక్షన్ దాని పోర్ట్‌ఫోలియోలో చేరడంతో దాని ప్రాంతీయ వృద్ధి ప్రయాణంలో ఒక మైలురాయి క్షణాన్ని ప్రకటించింది, ఇది చైనా మినహా ఆసియా పసిఫిక్‌లో కంపెనీ 700వ ఆస్తిని సూచిస్తుంది. ఈ మైలురాయి ఈ ప్రాంతం అంతటా మారియట్ నిరంతర వేగాన్ని నొక్కి చెబుతుంది, సాంప్రదాయ గేట్‌వే నగరాలకు మించి విభిన్న గమ్యస్థానాలకు ఆలోచనాత్మకంగా విస్తరించడంపై దాని వ్యూహాత్మక దృష్టిని ప్రతిబింబిస్తుంది. చైనా, మారియట్ ఇంటర్నేషనల్ మినహా ఆసియా పసిఫిక్ అధ్యక్షుడు రాజీవ్ మీనన్ మాట్లాడుతూ ఏపిఈసీలో మా 700వ ఆస్తిని పరిచయం చేయడం మా యజమానులు, భాగస్వాములు మరియు అతిథులు మారియట్ పై ఉంచిన నమ్మకాన్ని ప్రతిబింబించే గర్వకారణం" అని అన్నారు. "వియత్నాం మా అత్యంత ఉత్తేజకరమైన వృద్ధి మార్కెట్లలో ఒకటిగా కొనసాగుతోంది మరియు లెగసీ మెకాంగ్, కాన్ థో, ఆటోగ్రాఫ్ కలెక్షన్ ప్రారంభం ప్రధాన నగరాలకు మించి మా ఉనికిని ఆలోచనాత్మకంగా విస్తరించడానికి, సంస్కృతి, పాత్ర మరియు అవకాశాలతో సమృద్ధిగా ఉన్న కొత్త గమ్యస్థానాలకు ప్రయాణికులను పరిచయం చేయడానికి మా నిబద్ధతను

# బ్రజ్‌లో పవిత్ర కిషోరి కుండ్

### కోకా-కోలా ఇండియా ఫౌండేషన్ మరియు సే ఎర్త్ సంయుక్త ప్రయత్నం



మథుర : ఆనందన – కోకా-కోలా ఇండియా ఫౌండేషన్, సే ఎర్త్‌తో భాగస్వామ్యంతో, బర్సానా సమీపంలోని పిసావా గ్రామంలోని పవిత్ర కిషోరి కుండ్ (పిసావా సరస్సు)ను పునరుద్ధరించింది. ఒకప్పుడు సంవత్సరాల తరబడి మురుగునీటి ప్రవాహం మరియు వ్యర్థాల పేరుకుపోవడం వల్ల ప్రభావితమైన కుండ్ ఇప్పుడు సమాజ భాగస్వామ్యం శాస్త్రీయ పునరుద్ధరణ పద్ధతుల ద్వారా పునరుజ్జీవింపబడింది. ప్రభుత్వ జల్ సమృద్ భారత్ దార్శనికతకు అనుగుణంగా, ఈ చొరవ స్థానిక నీటి భద్రతను బలపరుస్తుంది, వారసత్వ విలువను పెంచుతుంది మరియు సురక్షితమైన మరియు మరింత గౌరవప్రదమైన నీటి స్థలానికి సమాజ ప్రాప్యతను మెరుగుపరుస్తుంది. సంవత్సరాలు గా, కిషోరి కుండ్ తీవ్రంగా క్షీణించిన స్థితిలో ఉంది, మురుగు నీరు మరియు ఘన వ్యర్థాలు సరస్సులోకి ప్రవేశించి నీటిని సాంస్కృతిక లేదా పర్యావరణ వినియోగానికి పనికిరా కుండా చేస్తుంది. నివాసితులు మరియు ఆలయ సంరక్షకులు కుండ్ దాని ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను కోల్పోయి పక్షులు, జంతువులు మరియు సమాజానికి సురక్షితం కాదని గుర్తుచేసుకున్నారు.
బ్రజ్ నివాసి రాధా సర్వేశ్వర్ మాట్లాడుతూ, "గతంలో కుండ్ చాలా పేలవమైన స్థితిలో ఉండేది, మరియు ఇక్కడికి రావడానికి ఎవరూ సుఖంగా లేరు. పునరుద్ధరణ పని తర్వాత, ప్రజలు ప్రతి సాయంత్రం కూర్చుని, మాట్లాడుకోవడానికి మరియు కలిసి సమయం గడపడానికి వస్తారు. ఈ ప్రదేశం ఇప్పుడు ప్రశాంతంగా మరియు అందంగా ఉంది మరియు ఇది గ్రామానికి గర్వకారణాన్ని తెచ్చిపెట్టింది."“ఈ ప్రాజెక్ట్ కమ్యూనిటీ నేతృత్వంలోని పునరుద్ధరణ ప్రభావాన్ని ప్రదర్శిస్తుంది. ఆనందన మద్దతుతో, మేము సాంస్కృతికంగా ముఖ్యమైన నీటి వనరును పునరుద్ధరించాము మరియు దాని దీర్ఘకాలిక రక్షణ కోసం వ్యవస్థలు అమలులో ఉన్నాయని నిర్ధారించుకున్నాము" అని ది పాండ్ మ్యాన్ ఆఫ్ ఇండియా మరియు సే ఎర్త్ వ్యవస్థాపకుడు రాంవీర్ తన్వర్ అన్నారు.

# ఏఐ కీలక చోదక శక్తిగా టిసిఎస్ ఫ్యూచర్



అమెజాన్ వెబ్ సర్వీసెస్ సహకారంతో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌ఫ్యూచర్-రెడీ మాన్యుఫ్యాక్చరింగ్ స్టడీ 2025 ఫలితాలను ప్రకటించింది, ప్రపంచ తయారీదారులు మేధస్సు-ఆధారిత కార్యకలా పాలు మరియు తయారీ ప్రక్రియలలో అధిక స్థాయి స్వయంప్రతిపత్తి వైపు వేగంగా ముందుకు సాగుతున్నారని వెల్లడించింది. స్వయంప్రతిపత్తి, నిర్ణయ మేధస్సు మరియు భవిష్యత్తు-సిద్ధంగా ఉన్న కార్యకలాపా లకు మద్దతు ఇవ్వడానికి తయారీదారులు డిజిటల్ మరియు డేటా ఫౌండేషన్‌లను ఎలా బలో పేతం చేస్తున్నారనే దానిపై డేటా-ఆధారిత వీక్షణను ఈ అధ్యయనం అందిస్తుంది. 2026 నాటికి ఆపరేటింగ్ మార్జిన్‌లకు దోహదపడే మొదటి మూడు సంస్థలలో ఏఐ ఒకటిగా మారుతుందని 75% మంది అంచనా వేస్తు న్నారు, అయితే 21% మంది మాత్రమే తాము పూర్తిగా ఏఐ -సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు, ప్లాంట్లు మరియు సరఫరా గొలుసులలో డేటా, ఇంటిగ్రేషన్ మరియు సిస్టమ్ సంసిద్ధతలో ప్రాథమిక అంతరాలను ఎత్తి చూపుతున్నారు. ఈ అధ్యయనం ఉత్తర అమెరికా మరియు యూరప్‌లోని ఆటోమోటివ్, ఇండస్ట్రియల్ మెషినరీ, ఏరోస్పేస్ మరియు డిఫెన్స్, ప్రాసెస్ ఇండస్ట్రీస్, కెమికల్స్ మరి యు హెవీ ఎక్విప్‌మెంట్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న 216 మంది సీనియర్ నాయకులను సర్వే చేసింది. ఏఐ, క్లౌడ్ మరియు రియల్ -టైమ్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆధారితమైన తయారీ పనితీరు యొక్క తదుపరి యుగానికి సిద్ధం కావడానికి సంస్థలు తమ డేటా ఎస్టేట్‌లు, వర్క్‌ఫోర్స్‌సామర్థ్యాలు, సరఫరా – గొలుసు పారదర్శకత మరియు కార్యా చరణ ఫ్రేమ్‌వర్క్‌లను ఎలా పునర్నిర్మిస్తున్నాయో ఇది పరిశీలిస్తుంది.

# లెక్సస్ ఇండియా కొత్త ఆర్ ఎక్స్ ఎక్విజిట్ గ్రేడ్




లెక్సస్ ఇండియా RX 350h లైనప్‌కు కొత్త 'ఎక్విజిట్' గ్రేడ్‌ను ప్రవేశపెట్టింది, లగ్జరీ SUV విభాగంలో మోడల్ ఉనికిని మరింత బలోపేతం చేసింది. అధునాతన హైబ్రిడ్ పనితీరును శుద్ధి చేసిన డిజైన్ మరియు మెరుగైన సౌకర్యంతో సజావుగా మిళితం చేసే అతిథుల మొబిలిటీ సొల్యూషన్ లను అందించడానికి లెక్సస్ కొనసాగుతున్న నిబద్ధతను ఈ అదనంగా బలోపేతం చేస్తుం ది. రూ. 89,99,000 నుండి ప్రారంభమయ్యే కొత్త **RX 350H** ఎక్స్‌క్విజిట్ గ్రేడ్ పరిచయం అతిథులకు ఎంచుకోవడానికి విస్తృత శ్రేణి ఎంపికలు మరియు లక్షణాలను అందిస్తుంది, అదే సమయంలో అధునాతన సాంకేతికత మరియు అసాధారణమైన సౌకర్యం పట్ల లెక్సస్ నిబద్ధతకు కట్టుబడి ఉంటుంది. లెక్సస్ ఎక్స్‌క్విజిట్ గ్రేడ్ లెక్సస్ క అధునాతన హైబ్రిడ్ వ్యవస్థను కలిపిస్తుంది, ఇది అత్యంత సమర్థవంతమైన మరియు ప్రతిస్పందించే 2.5-లీటర్ ఇన్‌లైన్ 4-సిలిండర్ ఇంజిన్ మరియు హై-అవుట్‌పుట్ మోటారును మిళి తం చేస్తుంది. డైరెక్ట్ డ్రైవింగ్ పనితీరు మరి యు అద్భుతమైన ఇంధన ఆర్థిక వ్యవస్థ మధ్య అధిక-స్థాయి సమతుల్యత అత్యంత ప్రతిస్పం దించే ఇంజిన్, బైపోలార్ నికెల్-మెటల్ హైడ్రైడ్ బ్యాటరీని మెరుగైన బ్యాటరీ పనితీరుతో మరియు హైబ్రిడ్ సిస్టమ్ తో పాటు సౌకర్య లక్షణాలు మరియు విలాస వంతమైన ఇంటీరియర్‌లను సమర్థవంతంగా కలపడం ద్వారా ప్రారంభించబడింది. ప్రీమి యం ఇంటీరియర్ కీలక లక్షణాలలో విశాల మైన క్యాబిన్, 10-వే పవర్ అడ్జస్టబుల్ ఫ్రంట్ సీట్లు, ప్రత్యేకమైన ఫ్రంట్& రియర్ సీట్ల కోసం హీటెడ్ వెంటిలేటెడ్ సీటింగ్ మరియు ప్రతి డ్రైవ్‌ను ఎలివేట్ చేయడానికి రూపొందించబడిన యాంబియంట్ లైటింగ్ ఉన్నాయి.

# ఎంజీ మిడ్‌నైట్ కార్నివల్ భారీ ఆఫర్లు, ప్రత్యేక అనుభవాలు

జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా డిసెంబర్ 5-7 వరకు దేశవ్యాప్తంగా 'మిడ్‌నైట్ కార్నివల్' నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ముగ్గురు రోజులు అన్ని ఎంజీ షోరూమ్‌లు అర్ధరాత్రి వరకు తెరిచి ఉండగా, కస్టమర్ల కోసం పండుగ వాతావరణాన్ని కల్పించనున్నారు. ₹11 కోట్లు విలువైన ఆశ్వాసిత బహుమతులు, లండన్ ట్రిప్ అవకాశాలు, 3 రోజులు/2 రాత్రులు హాలిడే వౌచర్లు, స్క్రాచ్-అండ్-విన్ గాడ్జెట్ బహుమతులు, ఆకర్షణీయ ఫైనాన్స్ ఆప్షన్లు వంటి ప్రయోజనాలు అందిస్తున్నారు. కుటుంబంతో కలిసి వాహనాలను అనుభవించే అవకాశం, ప్రత్యేక అర్ధరాత్రి టెస్ట్ డ్రైవ్‌లు ఈ కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకం చేస్తున్నాయి.కంపెనీ ఈ కార్యక్రమాన్ని కస్టమర్లతో బలమైన అనుబంధాన్ని మరింత పెంచే భాగంగా చేపట్టింది. ఎంజి విండ్సర్ 50,000 యూనిట్ల అమ్మకాలతో దేశంలో వేగంగా పెరుగుతున్న ఈవీగా నిలవగా, కంపెనీ మొత్తం 1 లక్ష ఈవీ అమ్మకాల మైలురాయిని దాటి ముందుకు సాగుతోంది. హెక్టర్, ఆస్టర్, కామెట్, జెడ్.ఎస్. మరియు గ్లోస్టర్ వంటి మోడళ్లతో ఎంజీ టెక్నాలజీ, భద్రత మరియు డిజైన్‌లో కుటుంబాలకు విశ్వసనీయమైన, భవిష్యత్ సిద్ధమైన మొబిలిటీ పరిష్కారాలను అందిస్తోంది.

# రేపు కరోనా రెమెడీస్ లిమిటెడ్ ఐపిఓ




ముంబై, : కరోనా రెమెడీస్ లిమిటెడ్ ఈక్విటీ షేర్ల ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్కి సంబంధించి బిడ్ / ఆఫర్‌ను డిసెంబర్ 08, 2025 సోమవారం ప్రారంభిస్తుంది. బిడ్ / ఆఫర్ బుధవారం, డిసెంబర్ 10, 2025న ముగుస్తుంది. ఈక్విటీ షేరుకు ధర బ్యాండ్ ₹1,008 నుండి ₹1,062 వరకు నిర్ణయించబడింది. జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, ఐఐఎఫ్ ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్ మరియు కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ లిమిటెడ్ ఈ ఆఫర్‌కు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఉన్నాయి. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ శుక్రవారం, డిసెంబర్ 05, 2025న ఉంటుంది. కనీసం 14 ఈక్విటీ షేర్లకు మరియు ఆ తర్వాత 14 ఈక్విటీ షేర్ల గుణిజాలలో బిడ్‌లు వేయవచ్చు. ఈ ఆఫర్‌లో రూ 10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్లు, మొత్తం రూ 6,553.71 మిలి యన్ల వరకు ఉంటాయి.

# పెట్టుబడిని సురక్షితం చేసేడిఫైనెడ్జ్




ప్రొఫెషనల్-స్థాయి ట్రేడింగ్ సాధనాలు, విద్యనుఅందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి పెట్టుబడిని సమీకరించింది డిఫైనెడ్జ్ దిఅనుభవజ్ఞులైన పెట్టుబడిదారులు హేమంత్ లూథ్రా, అజయ్ శ్రీవాస్తవ, డి. ప్రసాద్, నితిన్ అగర్వాల్ %ఄ% ఎం.ఎన్. సార్దా.. డిఫైనెడ్జ్‌యొక్క తదుపరి అధ్యాయానికి మద్దతుగా నిలిచారు పూణే, నవంబర్ 30, 2025: వినూత్న ట్రేడింగ్ సాధనాలు మరియు పెట్టుబడిదారు-విద్య వ్యవస్థతో ప్రసిద్ధి చెందిన పూణే-ఆధారిత ఫిన్టెక్ మరియు బ్రోకరేజ్ సంస్థ డిఫైనెడ్జ్ సెక్యూరిటీస్ బ్రోకింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ("డిఫైనెడ్జ్"), తన తొలి సంస్థాగత / ఏంజెల్ రౌండ్ పెట్టుబడిని విజయవంతంగా పూర్తి చేసినట్లు ప్రకటించింది. ఈ పెట్టుబడిని హేమంత్ లూథ్రా, అజయ్ శ్రీవాస్తవ, డి. ప్రసాద్, నితిన్ అగర్వాల్, మరియు మధుసూదన్ ఎన్. సార్దా (ఇతరులతో సహా) వంటి ప్రముఖ పరిశ్రమ నిపుణులు మరియు ఏంజెల్ పెట్టుబడిదారు బృందం ముందుండి నడిపించింది. పెట్టుబడి పెట్టిన మూలధనం మొత్తాన్ని వెల్లడించనప్పటికీ, ఈ అనుభవజ్ఞులైన పెట్టుబడిదారు బృందం Definedge నాయకత్వం, లక్ష్యం మరియు కార్యాచరణ ప్రణాళికపై బలమైన విశ్వాసాన్ని ప్రదర్శిస్తోంది.

## మారుతి సుజుకి ఈ విటారా కు 5-స్టార్ భద్రతా రేటింగ్



న్యూ ఢిల్లీ డిసెంబర్ 2025: మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ ("మారుతి సుజుకి") దాని %వ% విటారా – భారతదేశపు మొట్టమొదటి గ్లోబల్ EV కోసం సమగ్ర 5-స్టార్ భారత్ ఎన్‌సిఏపీ భద్రతా రేటింగ్‌ను నితిన్ గడ్కరీ అందించారు. భారత్ ఎన్‌సిఏపీ అసెస్‌మెంట్ కోసం స్వచ్ఛం దంగా సమర్పించబడిన ఈ విటారా ఆల్-న్యూ డిజైర్, విక్టోరిస్ మరియు ఐఎన్‌విఐ సొటిఓ లతో పాటు కంపెనీ 5-స్టార్ భారత్ NCAP-రేటెడ్ వాహన పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేస్తుంది.ఈ అవార్డుపై భారత రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ, "ఇ విటారా కోసం పెద్దలు మరియు పిల్లల ప్రయాణీకుల రక్షణలో 5-స్టార్ భారత్ ఎన్‌సిఏపి సాధించిన మారుతి సుజుకికి అభినందనలు. ఇ విటారా యొక్క అన్ని వేరియంట్లలో 7 ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణికంగా అందించడంలో మారుతి సుజుకి నిజమైన నాయకత్వాన్ని చూపించినందుకు నేను ప్రత్యేకంగా సంతోషంగా ఉన్నాను" అని అన్నారు.

## నవంబర్‌లో టయోటా కిర్లోస్కర్ మోటార్ 33,752 యూనిట్ల విక్రయం




బెంగళూరు : టయోటా కిర్లోస్కర్ మోటార్ నవంబర్ 2025కి తన అమ్మకాల పనితీరును ప్రకటించింది, మొత్తం అమ్మకాలు 33,752 యూనిట్లుగా నమోదయ్యాయి. ఇందులో దేశీయ మార్కెట్లో 30,085 యూనిట్లు అమ్ముడయ్యాయి మరియు 3,667 యూనిట్లు ఎగుమతి చేయబడ్డాయి. కాలపరిమితి నవంబర్ 2025 నవంబర్ 2024 వృద్ధి , వై-ఓ-వై 33,752 యూనిట్లు 26,323 యూనిట్లు 28%
యూజ్డ్ కార్ బిజినెస్సె స్ ప్రెసిడెంట్, సేల్స్-సర్వీస్ వరీందర్ వాధ్వా, మాట్లాడుతూ"ప్రభుత్వ ప్రగతిశీలజిఎస్‌టిసంస్కరణల మద్దతుతో సానుకూల పండుగ సీజన్ తర్వాత, మేము 28% వృద్ధితో బలమైన ఊపును చూస్తున్నాము. ఇటీవల అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఏరో ఎడిషన్ మరియు ఫార్చ్యూనర్ లీడర్ ఎడిషన్ పరిచయం కూడా ఈ వృద్ధి పథాన్ని బలోపేతం చేయడంలో మాకు సహాయపడింది, దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. డ్రమ్ టావో మరియు బెంగళూరులో టయోటా అనుభవ మ్యూజియం ప్రారంభం వంటి వినూత్న కార్యక్రమాలు చాలా ప్రశంసిం చబడ్డాయి, కస్టమర్ నిశ్చితార్థం మరియు బ్రాండ్ కనెక్షన్‌ను మరింత బలోపేతం చేశాయి." అన్నారు.

# వేక్‌ఫిట్ ఇన్నోవేషన్స్ లిమిటెడ్ పబ్లిక్ ఆఫరింగ్




వేక్‌ఫిట్ ఇన్నోవేషన్స్ లిమిటెడ్ ("కంపెనీ") ₹1 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్ల ("ఈక్విటీ షేర్లు") యొక్క ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ ("ఆఫర్") ను డిసెంబర్ 8, 2025 సోమవారం నాడు ప్రారంభించాలని ప్రతిపాదించింది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ బిడ్/ఆఫర్ ప్రారంభ తేదీకి ఒక పని దినం, శుక్రవారం, డిసెంబర్ 5, 2025. బుధవారం, డిసెంబర్ 10, 2025.ఆఫర్ యొక్క ధర బ్యాండ్ ₹1 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేరుకు ₹ 185 నుండి ₹1 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేరుకు ₹ 195 వరకు నిర్ణయించబడింది. కనీసం ₹1 ముఖ విలువ కలిగిన 76 ఈక్విటీ షేర్లకు మరియు ఆ తర్వాత ₹1 ముఖ విలువ కలిగిన 76 ఈక్విటీ షేర్ల గుణకాలకు బిడ్‌లు వేయవచ్చు.
అనుగుణంగా విచక్షణా ప్రాతిపదికన క్యూఐబి భాగంలో 60% వరకు యాంకర్ పెట్టుబడిదారులకు కేటాయించవచ్చు, దీనిలో మూడింట ఒక వంతు దేశీయ మ్యూచువల్ ఫండ్‌ల కోసం రిజర్వ్ చేయబడుతుంది, సెబీ ఐసిడిఆర్ నిబంధనలకు అనుగుణంగా యాంకర్ ఇన్వెస్టర్ కేటాయింపు ధర లేదా అంతకంటే ఎక్కువ వద్ద దేశీయ మ్యూచువల్ ఫండ్‌ల నుండి చెల్లుబాటు అయ్యే బిడ్‌లు స్వీకరించబడితే. యాంకర్ ఇన్వెస్టర్ పోర్షన్‌లో సబ్‌స్క్రిప్షన్ తక్కువగా ఉంటే లేదా కేటాయించబడకపోతే, మిగిలిన ఈక్విటీ షేర్లు నికర క్యూఐబి భాగానికి జోడించబడతాయి.

## ప్రాచీన జ్ఞానం-ఆధునిక విజ్ఞాన సమన్వయం కావాలి



హైదరాబాద్ : క్రీక్ ప్లానెట్ స్కూల్ వీనస్ క్యాంపస్ సంగం 2025 ముగింపు కార్యక్రమం పాఠశాల పదేళ్ల ప్రస్థానాన్ని ఘనంగా ప్రతిబింబిస్తూ విద్యా ప్రతిభ, సంస్కృతి, విలువల సమగ్రోత్సవంగా నిర్వహించబడింది. "భారతీయ జ్ఞాన పరంపర" మరియు " వేర్ మాడర్న్ ఎడ్యుకేషన్ మీట్స్ ఆన్సిన్ట్ విస్‌డమ్ " అనే ప్రధాన థీమ్‌ల చుట్టూ ఈ వేడుక జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తల్లిదండ్రులు, ఆకాంక్షకులు ఆన్‌లైన్ ద్వారా ఈ వేడుకను వీక్షించేలా ప్రత్యక్ష ప్రసారం కూడా అందుబాటులో ఉంచబడింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత సేన అధికారి మేజర్ హర్ష వర్ధన్ చావా గని మాట్లాడుతూ జ్ఞానం-వివేకం మధ్య తేడాను స్పష్టంగా వివరిస్తూ, జ్ఞానం సమాచారమైతే, వివేకం దానిని సమాజ హితానికై వినియోగించే శక్తి అని చెప్పారు. రక్షణ దళాల్లో అనేక అవకాశాలు ఉన్నాయని, వాటిలో సాంకేతిక, పరిపాలనా, ప్రత్యేక విభాగాలు కూడా ఉంటాయని విద్యార్థులను ప్రేరేపించారు. పాఠశాల తరఫున అరుదైన 150 ఏళ్ల "వందే మాతరం వందలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అతిథులు ఆలపించారు. ప్రిన్సిపాల్ డమరిస్ వార్షిక నివేదికను ఆవిష్కరించారు. సాంస్కృతిక వైభవం – సంగీతం, నృత్యం, నాటికల సమన్వయం ఆర్కెస్ట్రా, శాస్త్రీయ-జానపద నృత్యాలు, ఆధునిక ప్రదర్శనలు, బహుభాషా గీతాలు ప్రేక్షకులను ముగ్ధులను చేశాయి. భారతీయ జ్ఞాన సంపద, విజ్ఞాన వికాసం, సంస్కృతి సమన్వయాన్ని ప్రతిబింబించిన నాటికలు విశేషంగా ఆకట్టుకున్నాయి. 10వ తరగతి విద్యార్థుల గ్రాండ్ ఫినాలే సభను ఉత్సాహభరిత ముగింపుకు చేర్చింది.

## యుఎస్ లో గ్రాన్యూల్స్ ఇండియా ప్యాకేజింగ్ సౌకర్యం

హైదరాబాద్ : గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ దాని యుఎస్ స్టెప్-డౌన్ అనుబంధ సంస్థ, గ్రాన్యూల్స్ ఫార్మాస్యూటికల్స్, ఇంక్. యొక్క పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ,యుఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా జిఎంపి తనిఖీని సున్నా పరిశీలనలతో విజయవంతంగా పూర్తి చేసిందని ప్రకటించింది.మార్చి 2023 ఆడిట్ తర్వాత, నో యాక్షన్ ఇండికేటెడ్ వర్గీకరణకు దారితీసిన ఈ సౌకర్యం యొక్క రెండవ ఎఫ్ డిఏ తనిఖీ ఇది."ప్యాకేజింగ్ మరియు పంపిణీ సైట్‌గా మా ప్రపంచ కార్యకలాపాలలో గ్రాన్యూల్స్ కన్స్యూమర్ హెల్త్ కీలక పాత్ర పోషిస్తుంది. మేము మూడు అధునాతన ప్యాకేజింగ్ లైన్‌లలో నియంత్రిత పదార్థాలు మరియు ఓవర్-ది-కౌంటర్ ఉత్పత్తులను ప్రాసెస్ చేస్తాము.

# 87 ఫేక్ లోన్ యాప్స్ బ్యాన్





● మోడీ సర్కార్ సంచలన నిర్ణయం ● పౌరుల భద్రత ఆర్థిక రక్షణ లక్ష్యం
● ప్రజలను వేధిస్తూ చట్టవిరుద్ధంగా కార్యకలాపాలు చేస్తున్న యాప్‌లు
● డిజిటల్ లోన్ యాప్స్‌పై తీసుకున్న కఠిన చర్యలు ● లోన్ తీసుకున్న వారిని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్న వైనాలు

న్యూఢిల్లీ : దేశ పౌరుల భద్రత ఆర్థిక రక్షణ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలక సంచలన నిర్ణయం ప్రకటించింది. మొత్తం 87 నకిలీ/అనధికార లోన్ యాప్స్‌పై బ్యాన్ విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని కేంద్రం లోక్సభలో వెల్లడించింది. ప్రజలను వేధిస్తున్న, భయపెడుతున్న, చట్టవిరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న డిజిటల్ లోన్ యాప్స్‌పై తీసుకున్న కఠిన చర్య ఇది. సైబర్ మోసాలు, వేధింపులు, అధిక వడ్డీ దోపిడీలకు సంబంధించి దేశవ్యాప్తంగా కేంద్రానికి భారీ సంఖ్యలో ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. డిజిటల్ రుణాలు అందిస్తున్న యాప్స్ పట్ల పౌరులు ఎదుర్కొంటున్న సమస్యల తీవ్రత దృష్ట్యా ఈ చర్య తప్పనిసరి అయింది. ఈ యాప్స్ వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తూ.. అక్రమ వడ్డీలు వసూలు చేస్తూ.. లోన్ తీసుకున్న వారిని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నాయి. దీనివల్ల అనేక దురదృష్టకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇప్పటికే దేశంలో లోన్ యాప్ వేధింపులకు ఎంతో మంది యువత ఆత్మహత్య చేసుకున్నారు. ఈ లోన్ యాప్స్‌పై చర్య తీసుకునే ముందు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐటీ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా సమగ్ర సమీక్ష జరిపాయి. ఆ సమీక్ష తరువాతే ఈ 87 యాప్స్ జాబితాను సిద్ధం చేశారు. ఈ యాప్స్ భారతీయ చట్టాలకు లోబడి లేవు. వినియోగదారుల డేటాను దుర్వినియోగం చేస్తున్నట్లు గుర్తించారు. డిజిటల్ లోన్ యాప్స్ వ్యవహారంపై కేంద్ర పర్యవేక్షణను ఇకపై మరింత కఠినతరం చేయనున్నట్లు కేంద్రం సంకేతాలు ఇచ్చింది. ఆర్థిక వ్యవస్థలో డిజిటల్ లావాదేవీల పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో.. ఈ రంగంలో చట్టబద్ధత పారదర్శకత చాలా అవసరం. ఈ బ్యాన్ ఈ దిశగా వేసిన తొలి అడుగు. పౌరుల ఆర్థిక భద్రతకు సంబంధించి ఏ చిన్న రాజీ పడే ప్రసక్తి లేదని కేంద్రం స్పష్టం చేసింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం డిజిటల్ లోన్ మార్కెట్లో ఒక పెద్ద మార్పుకు నాంది పలికింది. అనధికారికంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇతర సంస్థలు కూడా తమ పద్ధతులను మార్చుకోవలసిన అవసరాన్ని ఇది నొక్కి చెబుతుంది. పౌరుల భద్రత, ఆర్థిక రక్షణ కోసం భవిష్యత్తులో మరిన్ని కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. డిజిటల్ లోన్ ప్లాట్ఫారమ్లు పాటించవలసిన నియమ నిబంధనలు, డేటా గోప్యత ప్రమాణాలు కఠినంగా అమలు చేయడానికి ప్రత్యేక వ్యవస్థను రూపొందించే అవకాశం ఉంది. ఈ బ్యాన్ నిర్ణయం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచే అవకాశం ఉంది. డిజిటల్ రుణాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని కేంద్రం పౌరులకు మరోసారి .

# ప్రతిపక్ష నేతను ఎందుకు కలవనివ్వడం లేదు?



● పుతిన్ పర్యటనలో విపక్షానికి ప్రాధాన్యం ఉండదా?
● కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ

న్యూఢిల్లీ : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గురువారం సాయంత్రం భారత్కు రానుండగా, అందుకు కొన్ని గంటల ముందు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. విదేశీ అతిథులు భారత్ పర్యటనకు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతను కలవకూడదని కేంద్ర ప్రభుత్వం సూచిస్తోందని రాహుల్ ఆరోపించారు. ఇది పూర్తిగా అసురక్షిత భావ ఫలితమని ఆయన తెలిపారు. రాజధాని ఢిల్లీలోని పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, "విజిటింగ్ డిగ్నిటరీలు సాధారణంగా ప్రతిపక్ష నేతను కూడా కలుస్తారు. ఇది చాలా కాలంగా ఉన్న పార్లమెంటరీ సంప్రదాయం. వాజపేయి గారి సమయంలోనూ, మన్మోహన్ సింగ్ గారి సమయంలోనూ ఇదే జరిగింది. కానీ ప్రస్తుతం ఈ సంప్రదాయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రిత్వశాఖ పాటించడం లేదు" అంటూ విమర్శించారు. విదేశీ అతిథులు భారత్కు వచ్చినప్పుడు, తాను విదేశాలకు వెళ్లినప్పుడు కూడా ప్రభుత్వం ప్రతిపక్ష నేతను కలవొద్దని సూచిస్తోందనే సందేశం వస్తోందని రాహుల్ పేర్కొన్నారు. "మేం కూడా భారత్ను ప్రాతినిధ్యం వహిస్తున్నాం. కేవలం ప్రభుత్వం మాత్రమే దేశాన్ని సూచించదు. విదేశీ నాయకులు ప్రతిపక్ష అభిప్రాయాలు కూడా తెలుసుకోవడం చాలా ముఖ్యం" అని చెప్పారు. ప్రభుత్వం ఇలా ఎందుకు చేస్తోందని అడిగిన ప్రశ్నకు రాహుల్, "ఇది వారి అసురక్షిత భావం తప్ప మరేం కాదు" అని సమాధానమిచ్చారు.

**కేంద్రంపై ప్రియాంక గాంధీ తీవ్ర విమర్శలు :** రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు అనుగుణంగానే కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా కూడా స్పందించారు. "విజిటింగ్ డిగ్నిటరీలు ప్రతిపక్ష నేతను కలవడం ప్రోటోకాల్. ప్రజాస్వామ్యంలో కొన్ని నిబంధనలు, సంప్రదాయాలు ఉంటాయి. ఇవి పాటించాల్సిందే" అని ఆమె అన్నారు. "కానీ ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి విషయంలోనూ ఒకే ధోరణి చూపుతోంది. అన్ని వ్యవస్థలను తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలి, ఇతర స్వరాలకు స్థలం ఇవ్వకూడదు, ప్రజాస్వామ్య పరిపాట్లను చెరిపేయాలన్నట్లు చూస్తోంది. ఇలాంటి చర్యలు ప్రభుత్వంలోని అసురక్షిత భావానికే సూచిక" అంటూ ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. "విదేశీ నాయకులు భారత్కు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతను కలవడం సాధారణ సంప్రదాయం. దీనిని ఎందుకు మార్చాలి? ఏ అసురక్షిత భావం కోసం ఆ నిబంధనలను విస్మరించాలి?" అని ఆమె ప్రశ్నించారు.

**పుతిన్ పర్యటన నేపథ్యం :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గురువారం సాయంత్రం ఢిల్లీకి చేరుకోనున్నారు. శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీతో ఆయన శిఖరాగ్ర భేటీ జరగనుంది. పుతిన్ పర్యటనలో ప్రధానంగా రక్షణ రంగ సహకారం, భారత్– రష్యా వాణిజ్యాన్ని ఇతర దేశ ఒత్తిడి నుంచి రక్షించే వ్యూహాలు, చిన్న పరిమాణ అణు రియాక్టర్లలో సహకార అవకాశాలు ప్రధాన అంశాలుగా ఉండనున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా రష్యాతో భారత్ సంబంధాలు కొనసాగుతుండగా, ఉక్రెయిన్ యుద్ధం తర్వాత ఏర్పడ్డ అంతర్జాతీయ పరిస్థితుల్లో ఈ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యం వచ్చింది.



# ప్రపంచంలో మన కరెన్సీకి విలువ లేదు

● మోడీ విధానాల వల్లే రూపాయి దిగజారింది ● కేంద్రంపై విమర్శలు గుప్పించిన ఖర్గే

న్యూఢిల్లీ : భారత కరెన్సీ రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో పడిపోవడంపై కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ప్రపంచంలోనే మన కరెన్సీకి విలువ లేకుకుండా పోయిందని అన్నారు. అందుకు ప్రభుత్వ ఆర్థిక విధానాలే కారణమని ఆరోపించారు. గురువారం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.' మోదీ ప్రభుత్వ విధానాల వల్లే రూపాయి బలహీనమవుతోంది. ఆ విధానాలు సరైనవి అయితే, రూపాయి పడిపోయేది కాదు. ఇది మన ఆర్థిక పరిస్థితి బాగోలేదని చూపిస్తోంది. మనం ఏది కావాలంటే అది చెప్పుకోవచ్చు, ఎంతైనా పొగడవచ్చు. కానీ రూపాయి పతనం దేశ నిజమైన ఆర్థిక పరిస్థితిని వెల్లడిస్తుంది. ప్రపంచంలో మా కరెన్సీకి విలువ లేదని ఇది స్పష్టం చేస్తోంది. 2014కు ముందు రూపాయి విలువ ఎందుకు పడిపోయిందో సమాధానాలు చెప్పాలని మోదీ ప్రశ్నించారు. ఈ రోజు మేం కూడా ప్రధాని మోదీని అదే ప్రశ్నిస్తున్నాం. ఆయన దీనికి సమాధానం చెప్పాల్సి ఉంటుంది' అని ఖర్గే అన్నారు.

**రూపాయి విలువ ప్రధాని వయసును దాటిపోయింది:** కాంగ్రెస్ ఎంపీకాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ కూడా రూపాయి విలువ పడిపోవడంపై వ్యంగ్యంగా స్పందించారు. ప్రస్తుతం మన రూపాయి విలువ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వయసును దాటిపోయిందని అన్నారు. 2013లో రూపాయి విలువ పడిపోతుందని బీజేపీ నాయకుడు రవిశంకర్ చేసిన విమర్శలను చెప్పారు. రూపాయి విలువ పై రాహుల్ గాంధీ, సోనియా గాంధీ మన్మోహన్ సింగ్ వయస్సులను పోల్చుచా రవిశంకర్ వ్యంగ్యంగా చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. ఈ విషయంపై కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో రూపాయి పడిపోయినప్పుడు బీజేపీ చేసిన విమర్శలను గుర్తుచేశారు. 'అప్పుడు విమర్శించారు కదా ఇప్పుడు వారి సమాధానం ఏమిటి?' అని ప్రియాంక గట్టిగా ప్రశ్నించారు. దేశ ఆర్థిక పరిస్థితిపై కేంద్రం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బుధవారం అమెరికా డాలర్తో పోలిస్తే రూపాయి రికార్డ్ స్థాయిలో క్షీణించింది. రూ.90కు మించింది. బుధవారం 19 పైసలు తగ్గి 90.15 వద్ద ముగిసింది. గురువారం కూడా డాలర్ పోలిస్తే మన కరెన్సీ విలువ ఏకంగా 28 పైసలు పడ్డిపోయింది. 90.43 వద్ద సరికొత్త జీవనకాల కనిష్టానికి పడిపోయింది. మరికొన్ని రోజులు పాటు రూపాయి విలువ క్షీణించే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. 90.70 నుంచి 90.91 మార్కు తాకనుందని అంటున్నారు. డాలర్ ప్రపంచవ్యాప్తంగా బలపడుతున్న దృష్ట్యా రూపాయి వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల కరెన్సీలు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. అమెరికా ఆర్థిక సంఖ్యలతో పాటు గ్లోబల్ బాండ్ యీల్డ్స్ పెరుగుదల కూడా డాలర్కు బలం చేకూర్చుతున్నాయి. భారత్–అమెరికా డీల్పై అనిశ్చితులు, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి కారణాల వల్ల రూపాయి మారకం విలువ నానాటికీ క్షీణిస్తోంది. గత కొన్ని నెలలుగా భారత ఈక్విటీ, డెట్ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్లు పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండటంతో డాలర్లకు గిరాకీ పెరిగిందని చెబుతున్నారు. అందువల్లే రూపాయి విలువపై ఒత్తిడిని పెంచుతోందని అన్నారు. వస్తువులకు చెల్లింపులు చేసేందుకు దిగుమతిదారులు భారీగా డాలర్లను కొనుగోలు చేస్తుండటమూ రూపాయి విలువపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది.

# అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనలు



● 180 విమానాలు రద్దు చేసిన ఇండిగో ● ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు
● పైలట్లకు తగిన విశ్రాంతి, డ్యూటీ పరిమితులపై కఠిన నిబంధనలు

న్యూఢిల్లీ:అతిపెద్ద దేశీయ ఎయిర్లైన్ సంస్థ ఇండిగో కార్యకలాపాలల్లో మరోసారి పెద్ద ఎత్తున అంతరాయం ఏర్పడింది. పైలట్ల డ్యూటీలు, విశ్రాంతి వ్యవధులపై అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనలు కారణంగా సిబ్బంది కొరత తీవ్రమైంది. దీంతో గురువారం మూడు ప్రధాన విమానాశ్రయాల నుంచి 180కిపైగా ఇండిగో విమానాలు రద్దయ్యాయి. ఫలితంగా వేలాది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

**ముంబయి, బెంగళూరు, ఢిల్లీలో పరిస్థితి ఇలా!**
అధికారుల సమాచారం ప్రకారం, గురువారం ఒక్క రోజే దేశంలో మూడుచోట్ల భారీగా విమానాలు రద్దయ్యాయి. ముంబయి విమానాశ్రయంలో 86 విమానాలు, బెంగళూరులో 73 విమానాలు, ఢిల్లీలో 33 విమానాలు రద్దయినట్టు తెలుస్తోంది. ఆ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వర్గాలు వెల్లడించాయి. ఇండిగో 180 విమానాలకుపైగా రద్దు చేయగా, ఇది ఇటీవలి కాలంలో ఎయిర్లైన్కు సంభవించిన అత్యంత పెద్ద అంతరాయం.

**కేవలం 19% మాత్రమే :** డిసెంబర్ 3న ఇండిగో ఆన్ టైమ్ పనితీరు ఆరు ప్రధాన విమానాశ్రయాల్లో 19.7 శాతంకి పడిపోయింది. ఇది డిసెంబర్ 2న నమోదైన 35 శాతం ఓటిపి తో పోలిస్తే దాదాపు సగానికి తగ్గుదల. పైలట్లు అందుబాటులో లేకపోవడం వల్ల విమానాల షెడ్యూల్ మొత్తం కుదేలైందని విమానయాన వర్గాలు చెబుతున్నాయి.

**ఎఫ్ డీఎల్ ఐ నిబంధనలే అసలు కారణం?**
కొత్త ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ రెండో దశ అమలులోకి రావడంతో పైలట్లకు తగిన విశ్రాంతి, డ్యూటీ పరిమితులపై కఠిన నిబంధనలు అమల్లోకి వచ్చాయి. అయితే, రెండు సంవత్సరాల ప్రిపరేషన్ టైమ్ ఉన్నప్పటికీ ఇండిగో సరైన నియామకాలు చేయలేదని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సిబ్బంది తక్కువగా ఉండటం వల్లే ఇండిగో ఇంత భారీ స్థాయిలో షెడ్యూల్ను నిర్వహించలేకపోతుందని పైలట్లు అంటున్నారు.

**డిజిసిఏ జోక్యం – వివరణ కోరిన నియంత్రణ సంస్థ**
కొత్త నిబంధనలు అమలైన తొలి వారంలోనే ఇలా భారీ అంతరాయాలు రావడంతో విచారణ ప్రారంభించింది. ఇండిగో ఎందుకు ఇన్ని విమానాలు రద్దు చేస్తోంది? పరిస్థితిని ఎలా అదుపులోకి తెస్తుంది? ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులకు ఏ చర్యలు తీసుకుంటుంది? అనే వివరాలను వెంటనే సమర్పించాలని ఆదేశించింది.

**హైదరాబాద్, బెంగళూరులో గందరగోళ దృశ్యాలు :** హైదరాబాద్లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం ఉదయం నుంచే పెద్ద ఎత్తున ఇండిగో కార్యకలాపాలు నెమ్మదించాయి. టెర్మినల్స్లో పెద్ద క్యూలు కనిపించాయి. డిస్ప్లే బోర్డుల్లో మార్పులు కనిపిస్తూనే ఉన్నాయి. సిబ్బంది నుంచి స్పష్టమైన వివరాలు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కొందరు పిల్లలతో, వృద్ధులతో వచ్చిన వారు గంటల తరబడి ఎదురు చూడాల్సి వచ్చింది. బెంగళూరులో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. కియా టెర్మినల్–1లో ఇండిగో కార్యకలాపాలు పూర్తిగా డిస్టర్బ్ అయ్యాయి. ప్రయాణికులు రాత్రంతా విమానాశ్రయంలో ఉండాల్సి రావడం, సిట్టింగ్ లేక నేలపైనే కూర్చోవాల్సి రావడంతో కౌంటర్ల వద్ద ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రయాణికులు. అందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆల్ఫా ఇండిమా కూడా ఇదే అంశంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఎఫ్డిటిఎల్ అమలు తర్వాత పైలట్ల సరిపడా సంఖ్య లేకపోవడం వల్ల ఆ పరిస్థితి తలెత్తిందని పేర్కొంది. షెడ్యూల్ ఫైనలైజ్ చేసే సమయంలో సిబ్బంది లభ్యతను డిజిసిఏ కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపింది.




# బిఎల్ఓల పని ఒత్తిడి తగ్గించండి

● అందుకు అదనపు సిబ్బందిని తీసుకోవాలి ● బూత్ స్థాయి అధికారుల ఆత్మహత్య ఘటనలపై స్పందించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా పలు రాష్ట్రాల్లో బూత్ స్థాయి అధికారుల ఆత్మహత్య ఘటనలు జరగడంపై సుప్రీంకోర్టు స్పందించింది. పని ఒత్తిడితో ఇబ్బందులు ఎదురైనప్పుడు అదనపు సిబ్బందిని నియామించుకోవాలని అన్ని రాష్ట్రాలను సూచించింది. ఎస్ఐఆర్ను గడువులోని పూర్తి చేయాలని ఈసీ బూత్ స్థాయి అధికారులపై ఒత్తిడి తెస్తోందన్న పిటిషన్పై సుప్రీం ఈ వ్యాఖ్యలు చేసింది. పని ఒత్తిడి కారణంగా బూత్ స్థాయి అధికారులు రాజీనామా చేయడంతో పాటు పలువురు ఆత్మహత్యలు చేసుకున్నారని పిటిషనర్ తరుపున న్యాయవాది కోర్టుకు వివరించారు. గడువులోగా పని పూర్తి కాకపోతే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని ఎన్నికల సంఘం బెదిరింపులకు పాల్పడుతోందన్నారు. దీనిపై విచారణ జరిపిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం చట్ట ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల సంఘంతో కలిసి కొన్ని పనులు చేయాల్సి ఉంటుందని పేర్కొంది. అయితే వర్క్లోడ్ కారణంగా అధికారులు ఇబ్బంది పడుతుంటే అదనపు సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవచ్చని స్పష్టం చేసింది. ఒకవేళ ఏ ఉద్యోగికైనా ఎస్ఐఆర్ విధుల నుంచి మినహాయింపు కావాలని ఏదైనా కారణం చూపిస్తే వేరే ఉద్యోగిని ప్రత్యామ్నాయంగా నియమించవచ్చని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. నిర్ణీత సమయంలో విధులు నిర్వర్తించనందుకుగానూ బీఎల్వోలపై బలవంతపు చర్యలు తీసుకోవద్దంటూ ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ నటుడు విజయ్కు చెందిన టీవీకే పార్టీ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తీవ్ర పని ఒత్తిడి కారణంగా అనేక మంది బీఎల్వోలు మరణించారని, విధులు నిర్వర్తించడంలో విఫలమైతే వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నారని టీవీకే తరఫు న్యాయవాది కోర్టుకు చెప్పారు.

**కూర్చున్న కొమ్మనే బీజేపీ కొట్టివేస్తుంది : మమతా బెనర్జీ**
మరోవైపు ఎస్ఐఆర్ ప్రక్రియపై బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. దేశవ్యాప్తంగా ఎన్యూమరేషన్ ప్రక్రియలో పాల్గొని మరణించిన బీఎల్ఓల్లో సగం కంటే ఎక్కువ మంది హిందువులేనని ఆరోపించారు. కూర్చున్న కొమ్మనే బీజేపీ కొట్టివేస్తుందని విమర్శించారు. గురువారం ముర్షిదాబాద్లో నిర్వహించిన ఎస్ఐఆర్ వ్యతిరేక ర్యాలీలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. 2026 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ మత రాజకీయాలకు పాల్పడుతుందని అన్నారు. బంగాల్ ఎప్పటికీ సురక్షిత రాష్ట్రంగానే ఉంటుంది. వక్ఫ్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుతాం. తన కంఠం తెగినా బంగాల్లో ఎన్ఆర్సీ, నిర్బంధ క్యాంపులను అనుమతించేది లేదని స్పష్టం చేశారు."ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో బీజేపీ మత రాజకీయాలకు పాల్పడుతుంది. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మరణించిన వారిలో సగం కంటే ఎక్కువ మంది హిందువులే ఉన్నారు. మీరు కూర్చున్న కొమ్మను మీరే కొట్టేసుకోకండి. బంగాల్లో ఎన్ఆర్సీ, నిర్బంధ క్యాంపులను అనుమతించను. నా కంఠం తెగినా సరే ఏ ఒక్కరిని బయటకు పంపించను. బంగాల్ ఎప్పటికీ సురక్షిత రాష్ట్రంగానే ఉంటుంది. వక్ఫ్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుతాం. మైనార్టీలను కాపాడుకునే బాధ్యత నాది. ప్రతీ మతంలో కొందరు బీజేపీ డబ్బులు తీసుకుని తప్పుడు ప్రచారం చేస్తుంటారు. ఇప్పుడు ఏఐని కూడా దుర్వినియోగం చేస్తున్నారు. నేను చేయని వ్యాఖ్యలకు నా ముఖాన్ని పెట్టి ప్రచారం చేస్తున్నారు. ఆక్రమణలు, అవినీతి చేసి పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించారు."బంగాల్ ముఖ్యమంత్రి –మమతా బెనర్జీ అన్నారు. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ మొదలైన నాటి నుంచి ప్రతిపక్షాలు ఈ ప్రక్రియను వ్యతిరేకిస్తున్నాయి. పని ఒత్తిడి కారణంగా బీఎల్ఓలు అనారోగ్యానికి గురవడం, రాజీనామాలు చేస్తుండటం, పలువురు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా పలు విపక్ష పార్టీల నేతలు ఈసీ తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా మమతా బెనర్జీ బంగాల్ రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్కు వ్యతిరేకంగా ర్యాలీలో నిర్వహిస్తున్నారు.




# భారత్‌కు చేరుకున్న పుతిన్

ఘనస్వాగతం పలికిన మోదీ



న్యూఢిల్లీ : రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్కు చేరుకున్నారు. ఢిల్లీ సమీపంలోని ఎయిర్ఫోర్స్ స్టేషన్లో దిగిన ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. నాలుగేళ్ల అనంతరం ఆయన ఢిల్లీకి వచ్చారు. రష్యా– ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత రావడం ఇదే మొదటిసారి. ఇండియా–రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర భేటీలో భాగంగా మోదీతో సమావేశం కానున్నారు. భారత్తో సంబంధాలు, సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి రష్యా ఎదురుచూస్తోందని పుతిన్ ఇప్పటికే పేర్కొన్నారు. ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం, వ్యవసాయం తదితర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా ఇరుదేశాలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశం పైనా చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు.

# పుతిన్ పర్యటనలో ప్రోటోకాల్ బ్రేక్

భద్రతా నియమాలు పక్కన పెట్టి పుతిన్‌కు ప్రధాని ఆలింగనం



న్యూఢిల్లీ : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారతదేశానికి చేరుకున్నారు. ఢిల్లీ శివార్లలో ఉన్న పాలం ఎయిర్ పోర్టులో దిగిన ఆయనకు ప్రధాని నరేంద్ర మోదీ ఘన స్వాగతం పలికారు. మోదీ తన భద్రత నియమాలు పక్కన పెట్టి, పుతిన్ వద్దకు వెళ్లి ఆత్మీయ ఆలింగనం చేసుకోవడం ఇరు దేశాధినేతల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలను తెలియజేసింది. నాలుగేళ్ల విరామం తర్వాత పుతిన్ ఢిల్లీకి రావడం విశేషం. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం మొదలయ్యాక ఆయన విదేశీ పర్యటన ఇది మొదటిది. ఆయన పర్యటనలో భాగంగా భారత్–రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర భేటీలో మోదీతో చర్చలు జరపనున్నారు. ఈ సమావేశంపై ప్రపంచ దేశాలు ఆసక్తిగా చూస్తున్నాయి. భారత్ సంబంధాలు, సహకారం మరింత పెంచడానికి రష్యా ఉత్సాహం చూపిస్తుందని పుతిన్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఇరు దేశాలు ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం, వ్యవసాయ రంగాలలో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాయి. రక్షణ సహకారం గురించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. అంతేకాక, భారతదేశం నుంచి దిగుమతులు మరింత పెంచే విషయంపై చర్చలు జరపడానికి రష్యా సిద్ధంగా ఉంది. ఈ సమావేశాలు ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొత్త శిఖరాలకు తీసుకువెళ్తాయని .

# బీజాపూర్‌లో మరోసారి ఎదురుకాల్పులు

● 8 మంది మావోయిస్టులు మృతి
● భద్రతా దళాలకు కూడా భారీ నష్టం
● ముగ్గురు జవాన్లు వీరమరణం మరో ఇద్దరికి తీవ్ర గాయాలు



బీజాపూర్ : ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా అడవుల్లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య కొనసాగుతున్న ఎన్కౌంటర్ దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. బుధవారం ప్రారంభమైన భారీ స్థాయి మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ ఇంకా కొనసాగుతూనే ఉందని పోలీసులు వెల్లడించారు. తాజా సమాచారం ప్రకారం ఇప్పటివరకు మొత్తం 18 మంది మావోయిస్టులు ఈ ఎదురుకాల్పుల్లో మృతి చెందగా, భద్రతా దళాలకు కూడా భారీ నష్టం సంభవించింది. ముగ్గురు జవాన్లు వీరమరణం పొందగా, మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. భద్రతా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. బీజాపూర్ జిల్లా అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై పక్కా సమాచారాన్ని అందుకున్న అనంతరం.. జిల్లా డీఆర్జీ బీజాపూర్ తో పాటు ఇతర కేంద్ర బలగాలు కలిసి భారీ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ ఆపరేషన్లో భాగంగా రెండు వైపుల మధ్య తీవ్ర స్థాయిలో కాల్పులు జరిగాయి. మొదటి దశ ఎదురుకాల్పుల్లోనే 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు ధ్రువీకరించారు. ఈ ఎన్కౌంటర్లో భద్రతా దళాలపై మావోయిస్టులు ఆటోమేటిక్ ఆయుధాలతో తీవ్రంగా కాల్పులు జరిపారు. ప్రతిగా జవాన్లు కూడా ధీటుగా ఎదుర్కొనడంతో ఈ ఘర్షణ గంటల తరబడి సాగింది. ఈ సమయంలో ముగ్గురు జవాన్లు మావోయిస్టులకు ఎదురొడ్డి పోరాడుతూ వీరమరణం పొందారు. అమరవీరులుగా హెడ్ కానిస్టేబుల్ మోను మోహన్ బడ్డీ, కానిస్టేబుల్ దుకారు గొండే, జవాన్ రమేష్ సోడి పేర్లను అధికారులు ప్రకటించారు. వీరి త్యాగాన్ని దేశం ఎప్పటికీ మరువదని అధికారులు నివాళులు అర్పించారు. ఇంకా ఈ ఎదురుకాల్పుల్లో ఇద్దరు జవాన్లు తీవ్రంగా గాయపడగా, వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. వారి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. నిన్న జరిగిన ఎన్కౌంటర్ అనంతరం కూడా బీజాపూర్ అడవుల్లో కాల్పుల ముప్పు కొనసాగుతుందని భావించిన అధికారులు, భారీగా అదనపు బలగాలను సంఘటనా స్థలానికి తరలించారు. ఈరోజు ఉదయం మళ్లీ సెర్చ్ ఆపరేషన్ కొనసాగగా, మరోసారి మావోయిస్టులు భద్రతా దళాలపై కాల్పులు జరిపారు. ఈ తాజా ఎదురుకాల్పుల్లో మరో నలుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు అధికారికంగా వెల్లడించారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య 16కి చేరిందని మొదట ప్రకటించగా, అనంతరం ఇంకా రెండు మృతదేహాలను స్వాధీనం చేసుకోవడంతో ఇప్పటివరకు మొత్తం 18 మంది మావోయిస్టులు చనిపోయినట్లు ఖరారైంది. ఈ ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టుల్లో %ూా+ూా% బెటాలియన్ కు చెందిన కీలక సభ్యుడు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నక్సలైట్పై రూ.8 లక్షల రివార్డు ఉందని పోలీసులు తెలిపారు. ఇది మావోయిస్టు నెట్వర్కు పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. సంఘటనా స్థలంలో భారీగా ఆయుధాలు, గుండ్లు, పేలుడు పదార్థాలను కూడా భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం బీజాపూర్ జిల్లా అడవుల్లో భద్రతా దళాలు పూర్తిస్థాయి కాంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. ఎక్కడైనా మావోయిస్టులు తప్పించుకుని ఉండవచ్చని భావించి, పరిసర గ్రామాలు, అటవీ ప్రాంతాలను చుట్టుముట్టి గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. డ్రోన్ల సహాయంతో కూడా అడవులను పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. స్థానికులకు ఎలాంటి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ఆపరేషన్ కొనసాగిస్తున్నామని, ప్రజలు భద్రతా బలగాలకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# మైనార్టీల ద్రోహి జగన్

● 10 మంది మైనార్టీలు హత్యలకు గురయ్యారు ● మైనార్టీలను ఓటు బ్యాంకుగానే చూశాడు
● నేడు మైనార్టీలకు న్యాయం జరుగుతోంది : టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ



టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ : గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి మైనార్టీలకు తీరని ద్రోహం చేస్తే... నేడు కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు న్యాయం చేస్తున్నారని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ అన్నారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల పాలనలో మైనార్టీలకు గతంలో ఎన్నడు లేని విధంగా సంక్షేమం అమలవుతుంది. 2025-26 ఆర్థిక బడ్జెట్ లో కేవలం మైనార్టీల సంక్షేమం కోసమే ప్రభుత్వం రూ.5,434 కోట్లు కేటాయించి మైనార్టీల పక్షపాతి అని రుజువు చేసుకుంది. మైనార్టీల సబ్ ప్లాన్ కు రూ.2,512 కోట్లు కేటాయించారు. ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసాకు కేటాయించారు. ఇమామ్ మౌజంలకు ఈ 18 నెలల్లోనే రూ.180 కోట్లు విడుదల చేశారు. ముస్లింలకు హజ్ యాత్ర ఎంతో పవిత్రమైనది. అలాంటి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు రూ.లక్ష చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తోంది. బడ్జెట్ లో రూ.14 కోట్లు కేటాయించింది. 2014-19లో రంజాన్ పండుగ కోసం రూ.20 కోట్లు కేటాయించారు. 11 లక్షల కుటుంబాలకు రంజాన్ తోఫా ఇచ్చాం. జగన్ వచ్చి వాటిని రద్దు చేశాడు. జగన్ హయాంలో మైనార్టీ కార్పొరేషన్ కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బటన్ నొక్కడంలో ఇది కూడా ఒక పార్ట్ అన్నాడు. కానీ అమలు చేయలేదు. టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముస్లిం మైనార్టీల కోసం పనిచేసింది. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే 1985లోనే మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. హైదరాబాద్ లో హజ్ హౌస్ నిర్మించాం. ఉర్దూ వర్సిటీ ఏర్పాటు చేశాం. కర్నూలులో ఉర్దూ వర్సిటీ ఏర్పాటు చేస్తే జగన్ హయాంలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. అలాగే కడపలో హజ్ హౌస్ నిర్మిస్తే జగన్ రద్దు చేశాడు. నిధులు కేటాయించకుండా పనులను మధ్యలోనే నిలిపివేశాడు. రూ.150 కోట్లతో విజయవాడలో హజ్ హౌస్ నిర్మాణానికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేస్తే ఆ పనులను జగన్ వచ్చి రద్దు చేశాడు. మైనార్టీలకు సంక్షేమం అభివృద్ధి కేవలం చంద్రబాబు వల్లే సాధ్యం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేశాం. అందులో మైనార్టీలకే 54 శాతం అదనంగా లబ్ది పొందారు. 27 వేల మంది మైనార్టీ ఆటో డ్రైవర్లకు రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం చేశాం. కూటమి ప్రభుత్వం నూర్ బాషా దూదేకుల ఆర్థిక కార్పొరేషన్ కు రూ.100 కోట్లు కేటాయించింది. 10 శాతం కంటే ఎక్కువమంది మైనార్టీ నిరుద్యోగులు డీఎస్సీ ఉద్యోగాలు సాధించారు.

**మైనార్టీల ద్రోహి జగన్ :** 2014-19 మధ్య కాలంలో అమలు చేసిన మైనార్టీలకు చెందిన 11 సంక్షేమ పథకాలను జగన్ రాగానే రద్దు చేశాడు. 10 మంది మైనార్టీలు హత్యలకు గురైతే వారికి భరోసా కల్పించలేదు. వారి కుటుంబాలకు న్యాయం చేయలేదు. ఎన్నికలు వస్తున్నాయని అరకొరగా ఇమామ్ మౌజమ్ లకు గౌరవ వేతం ఇచ్చాడు. హజ్ యాత్రికులకు జగన్ ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదు. విజయవాడ విమానాశ్రయంలో కనీసం హజ్ యాత్రికులకు సౌకర్యాలు కల్పించలేదు. జగన్ హయాంలో వేలాది ఎకరాల వక్ఫ్ భూములు కబ్జా చేశారు. 12 మైనార్టీ గురుకులాలకు జగన్ తన హయాంలో ఒక్కరూపాయి ఇవ్వలేదు. మైనార్టీల సంక్షేమాన్ని గాలికొదిలేశాడు. జగన్ మైనార్టీల ద్రోహి. మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే జగన్ చూస్తాడు. టీడీపీ హయాంలోనే చంద్రబాబు నాయకత్వంలోనే మైనార్టీల సంక్షేమం అభివృద్ధి సాధ్యం. మైనార్టీల గృహ నిర్మాణాలకు అదనంగా మరో రూ.50 వేలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. మైనార్టీ యువత తమ కాళ్లపై తాము నిలబడి ఉన్నతంగా ఎదిగే విధంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుంది. మైనార్టీ సంక్షేమం కోసం చంద్రబాబు కట్టుబడి ఉన్నారు. మైనార్టీలకు ఎలాంటి సహాయం కావాలన్నా చంద్రబాబు, ప్రభుత్వ అధికారులను కలిసి అడిగే హక్కు మైనార్టీలకు కల్పించారు. కాని గతంలో సమస్యలు చెప్పుకోవాలంటే జగన్ అపాయింట్ మెంట్ కూడా మైనార్టీలకు ఇచ్చేవారు కాదు.

# శంకుస్థాపన బాటలో సగానికి పైగా ఎంఓయూలు

● ప్రాసెస్ లోకి వచ్చిన రూ.7.69 కోట్ల పెట్టుబడులు ● 45 రోజుల్లోగా మెజార్టీ ఎంఓయూలు గ్రౌండింగ్ కావాలి
● డ్వాక్రా మహిళల ద్వారా పశువుల దాణా తయారీ పరిశ్రమలు ● క్వాంటం వ్యాలీకి సలహా మండలి నియమించండి
● స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయి
● రూ. 20,444 కోట్ల పెట్టుబడులకు... 56,278 ఉద్యోగాలకు ఎస్ఐపీబీ ఆమోదం : వర్ల రామయ్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సీఐఐ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో 50 శాతానికి పైగా ఆమోద ప్రక్రియలోకి వచ్చాయని, 45 రోజుల్లోగా వీటికి శంకుస్థాపన జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన గురువారం సచివాలయంలో 13వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు సమావేశం జరిగింది. ఇందులో రూ.20,444 కోట్ల విలువైన పెట్టుబడులకు 13వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. దీంతో 56,278 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. ఇటీవల విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న 6 కంపెనీలకు కూడా ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. అలాగే విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... 'ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ విధానాన్ని చూసే ప్రముఖ సంస్థలు పెద్దఎత్తున ఏపీకి వస్తున్నాయి. కంపెనీలు స్థాపించడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. ఆయా కంపెనీలకు అవసరమైన నీరు, విద్యుత్, భూమి వంటి సౌకర్యాలను కల్పిస్తున్నాం. వాటి విషయంలో పారదర్శకత పాటిస్తుండడం వల్లనే ప్రాజెక్టులు ఏపీకి వస్తున్నాయి. గత పాలకులు సింగపూర్ లాంటి దేశాన్నే ఇబ్బందులు పెట్టారు. ఆ దేశ కంపెనీలను ఇబ్బంది పెట్టారు. అలాంటి పరిస్థితులుంటే రాష్ట్రానికి పెట్టుబడులు రావు. అంతర్జాతీయ స్థాయిలో చెడ్డ పేరు వస్తుంది. మనం ఆ బ్యాడ్ ఇమేజ్ ని చెరిపేసి... ఏపీకి బ్రాండ్ ఇమేజ్ తీసుకువచ్చాం. అందుకే ఇటీవల మనం నిర్వహించిన పెట్టుబడుల సదస్సుకు మంచి స్పందన వచ్చింది.' అని సీఎం అభిప్రాయపడ్డారు.

**20 రోజుల్లోనే తేచరణ దిశగా... :** "20 రోజుల క్రితం విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తే... ఇప్పటికే రూ.7.69 కోట్ల విలువైన ఒప్పందాలు ఆచరణ దిశగా అడుగులు వేస్తున్నాయి. ఈ ఎంఓయూలు అన్నింటికీ ఏయే జిల్లాల్లో ఏర్పాటు చేయాలి... ఎక్కడెక్కడ భూములివ్వాలనే అంశంపైనా నిర్ణయాలు జరిగాయి. ఇక మిగిలిన ఎంఓయూలను వీలైనంత త్వరగా పట్టాలెక్కించాలి. 45 రోజుల్లోగా ఎంఓయూలు అన్నింటినీ గ్రౌండింగ్ అయ్యేలా చూడాలి. వీలైనన్ని ఎంఓయూలను గ్రౌండింగ్ చేసి... దావోస్ సదస్సుకు వెళ్తే మరిన్ని పెట్టుబడులను వస్తాయి. త్వరితగతిన ప్రాజెక్టులు కార్యరూపం దాల్చాలి. దావోస్ పర్యటనకు ముందే 75 ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన జరిగేలా చూడాలి. ఎంఓయూల గ్రౌండింగ్పై ప్రతీ వారం సీఎస్ సమీక్షించాలి. ఇక నుంచి ఎస్ఐపీబీతో పాటు ఎంఓయూలపైనా స్వయంగా సమీక్షిస్తాను. జిల్లా కలెక్టర్లు కూడా వీటిపై దృష్టి పెట్టాలి. ఇక పరిశ్రమలు గ్రౌండింగ్ అయ్యే విధానానికి సంబంధించి ఓ విధానాన్ని రూపొందించండి. ఆ విధానాన్ని కెబినెట్లో ఆమోదిద్దాం. ముఖ్యమంత్రి, మంత్రి వర్గ ఉప సంఘం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా ఆయా శాఖలకు చెందిన మంత్రులు, ఉన్నతాధికారులతో మోనిటరింగ్ రివ్యూ మెకానిజం ఏర్పాటు చేసుకుందాం. ఇక భూసేకరణలో ఎక్కడా వివాదాలు రాకుండా చూడాలి. భూములకు సంబంధించి ఒక్క ఫిర్యాదు రాకూడదు. భూములు తీసుకున్న వాళ్లు ఎంతో సంతోషంగా ఉంటారో... ఇచ్చిన వాళ్లు కూడా అంతే సంతోషంగా ఉండాలి."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ప్రభుత్వ యంత్రాంగం కూడా నైపుణ్యాలు పెంచుకోవాలి :** "ఆమోదం పొందిన యూనిట్లు, పరిశ్రమలు నిర్దేశిత గడువులోగా ఏర్పాటు చేయాల్సిందే. దీనిపై అధికారులు ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలి. వివిధ రంగాల్లో ఏపీని అభివృద్ధి చేయాలని చూస్తున్నాం. అలాగే రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈక్రమంలో ప్రభుత్వ యంత్రాంగం కూడా పూర్తిగా టెక్నాలజీపై గ్రిప్ పెంచుకోవాలి. లేకుంటే మనం వెనుకబడిపోతాం. ఇదే కాకుండా... భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలోని యువతను సిద్ధం చేయాలి. ఈ మేరకు వివిధ రంగాల్లో వారిని నైపుణ్యాలు అందించేలా చూడాలి. లాజిస్టిక్స్ యూనివర్సిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ, గ్రీన్ ఎనర్జీ యూనివర్సిటీ వంటివి ఏర్పాటు చేయాలి. క్వాంటం వ్యాలీకి అడ్వైజరీ బాడీని నియమించండి. మెంటరింగ్, మోనిటరింగ్, వెంచర్ క్యాపిటల్ కోసం ఇది పనిచేయాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనేది స్టార్టప్లకు ఓ మెంటార్ గా వ్యవహరిస్తుంది. క్వాంటం వ్యాలీలో నిర్మించే 6 క్వాంటం టవర్లలో రెండు టవర్లను క్వాంటం అల్గారిథం డెవలప్మెంట్ కోసం... మరో రెండు టవర్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డెవలప్మెంట్ కోసం కేటాయించండి. ఏఐ బేసిక్స్ను 7 తరగతి నుంచే బోధించేలా చర్యలు చేపట్టండి. మైక్రోసాఫ్ట్, గుగూల్ లాంటి కంపెనీల సాయంతో బృందాన్ని ఏర్పాటు చేయండి. పర్యాటక కేంద్రాలకు ప్రచారం కల్పించండి. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఆతిధ్య రంగంలోనూ, పర్యాటక రంగంలోనూ రావాలి. విశాఖ కాపులుప్పాడలో హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ల కోసం 50 ఎకరాలు కేటాయించండి. దీనికి అవసరమైన మాస్టర్ ప్లాన్ రూపొందించాలి. ప్రాజెక్టు స్థాయిని బట్టే ప్రోత్సాహకాలు అందాలి. లార్జ్, మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులుగా వర్గీకరించాలి. మనం ఇచ్చే ప్రోత్సాహకాలు ఎస్క్రో ఖాతాకు జమ చేసే విధానాన్ని అమల్లోకి తీసుకురావాలి."అని సీఎం సూచించారు.

**సావరిన్ ఫండ్ ఏర్పాటు చేద్దాం... :** "ప్రభుత్వ రంగ సంస్థలే వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేలా చర్యలు తీసుకోవాలి. యూఏఈ, దుబాయ్, సహా మరికొన్ని దేశాల్లో ప్రభుత్వ రంగ సంస్థలు లక్షల కోట్ల రూపాయలతో సావరిన్ ఫండ్ ఏర్పాటు చేసుకున్నాయి. దీంతో ప్రభుత్వ కంపెనీలతోనే వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఏపీ కూడా ఆ స్థాయికి రావాలి. రూ.500 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం సావరిన్ ఫండ్ ఏర్పాటు చేయాలి. ఇక ఎర్లీబర్డ్ ప్రోత్సాహకాల అవకాశాలను మిగతా వారికి కూడా అందించేలా అన్ని శాఖలూ చూడాలి. ఈ మేరకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలపై వెసులుబాటు కల్పించేలా పాలసీని సడలించండి. లైవ్ స్టాక్ పరిశ్రమ రూ. 8 లక్షల కోట్లకు చేరాలన్నదే మన లక్ష్యం. పశువుల మేతను డ్వాక్రా సంఘాల ద్వారా తయారు చేయగలిగితే వారికి మంచి ఆదాయ మార్గం అవుతుంది. నరేగా ద్వారా వాటిని ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుంది. 9 జిల్లాలను హార్టీ కల్చర్ హబ్ గా తయారు చేస్తున్నాం. దీంట్లో భాగంగా పూర్వోదయ స్కీం కింద కేంద్రం రూ. 40 వేల కోట్లు ఇస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించాలి. హార్చికల్చర్ ఉత్పత్తులను ఎగుమతులు చేసేలా రైల్, రోడ్, ఎయిర్, వాటర్ కనెక్టివిటీ కూడా పెరగాలి."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**పరిశీలన తర్వాతే అనుమతులు: మంత్రి నారా లోకేష్ :** ఎస్ఐపీబీ సమావేశం సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 'పెట్టుబడులు పెట్టే ప్రతి కంపెనీని పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతే అనుమతివ్వాలని మంత్రి చెప్పారు. ఇదే సమయంలో పరిశ్రమ ఏర్పాటులో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని మంత్రి లోకేష్ సూచించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని... ప్రభుత్వ సమయం, కంపెనీల సమయం వృధా కాకుండా పెట్టుబడులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని లోకేష్ సూచించారు. ఈ సమావేశానికి మంత్రులు టీజీ భరత్, పి.నారాయణ, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ హాజరయ్యారు. మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు వర్చువల్ గా హాజరయ్యారు. సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ఎస్ఐపీబీ తేమోదించిన కంపెనీల వివరాలు:** మొత్తంగా ఇప్పటి వరకు 13 సార్లు జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా 7,62,148 ఉద్యోగాలు రానున్నాయి. గురువారం జరిగిన 13వ ఎస్ఐపీబీ సమావేశంలో ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలను అందుకోనున్న ఆరు కంపెనీలతో సహా మొత్తంగా 31 కంపెనీలకు ఆమోదం లభించింది.

తేమోదం పొందిన కంపెనీలు...
**పెట్టుబడులు... ఉద్యోగాల వివరాలివే...**

- చింతా ఎనర్జీ-రూ. 8500 కోట్లు-5800 ఉ ద్యోగాలు
- గనేకో త్రీ ఎనర్జీ-రూ. 2140 కోట్లు-1000 ఉద్యోగాలు
- శ్రేష్ఠ రెన్యూవబుల్స్-రూ. 70 కోట్లు-339 ఉద్యోగాలు
- క్యూపై ఇండియా-రూ. 47 కోట్లు-9 ఉద్యోగాలు
- క్యూబైటెక్ స్మార్ట్ సొల్యూషన్స్-రూ. 15 కోట్లు-30 ఉద్యోగాలు
- క్యూక్లైర్ వాయన్స్ క్వాంటం ల్యాబ్స్-రూ. 14 కోట్లు-5-12 ఉద్యోగాలు
- సైబ్రా నెక్స్-రూ. 10 కోట్లు-10-15 ఉద్యోగాలు
- క్యూ బీట్స్-రూ. 37 కోట్లు-40 ఉద్యోగాలు
- సెనటల్లా ఏఐ థెరా ప్యూటిక్స్-రూ. 6 కోట్లు-40 ఉద్యోగాలు
- ఫార్టీటూ42 టెక్నాలజీ ఇన్నోవేషన్స్-రూ. 9 కోట్లు-5-8 ఉద్యోగాలు
- సిప్సా టెక్ ఇండియా-రూ. 1140 కోట్లు-1251 ఉద్యోగాలు
- శ్రీ తమ్మిన సాఫ్ట్వేర్ సొల్యూషన్స్-రూ. 62 కోట్లు -500 ఉద్యోగాలు
- ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం-రూ. 30 కోట్లు-600 ఉద్యోగాలు
- నాట్రెల్ టెక్నాలజీస్-రూ. 50.67 కోట్లు-567 ఉద్యోగాలు
- పీవీఆర్ హస్పటాలిటీస్-రూ. 225 కోట్లు-1230 ఉద్యోగాలు
- మెగ్లాన్ లీజర్స్-రూ. 348 కోట్లు-1700 ఉద్యోగాలు
- యాగంటి ఎస్టేట్స్-రూ. 61 కోట్లు-250 ఉద్యోగాలు
- నాందీ హోటల్స్-రూ. 150 కోట్లు-222 ఉద్యోగాలు
- రిలయెన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్-రూ. 1622 కోట్లు-1200 ఉద్యోగాలు
- రామయాపట్నం కార్గో రెసిప్షన్ టెర్మినల్-రూ. 1615 కోట్లు-1300 ఉద్యోగాలు
- సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్-రూ. 45 కోట్లు-300 ఉద్యోగాలు
- TGV SRAAC-రూ. 1216 కోట్లు-400 ఉద్యోగాలు
- శ్రీ వెంకటేశ్వర బయోటెక్-రూ. 122 కోట్లు-184 ఉద్యోగాలు
- ఎమర్జ్ గ్లాస్ ఇండస్ట్రీస్-రూ. 182 కోట్లు-415 ఉద్యోగాలు
- జీయట్ ఎనర్జీస్-రూ. 305 కోట్లు-300 ఉద్యోగాలు
- రామన్ సింగ్స్ గ్లోబల్ ఫుడ్ పార్క్-రూ. 141 కోట్లు-600 ఉద్యోగాలు
- గాయత్రి రెన్యూవబుల్ ఫ్యూయల్స్-రూ. 320 కోట్లు-700 ఉద్యోగాలు
- మల్లాది డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్-రూ. 343 కోట్లు-355 ఉద్యోగాలు
- విరూపాక్ష ఆర్గానిక్స్-రూ. 1225 కోట్లు-1500 ఉద్యోగాలు
- రాముకా గ్లోబల్ ఎకో వర్క్స్-రూ. 193 కోట్లు-426 ఉద్యోగాలు
- మాస్ ఫ్యాబ్రిక్ పార్క్-రూ. 200 కోట్లు-35000 ఉద్యోగాలు

# పట్టిసీమలో 'మెగా' దోపిడీ!

● అమర్చని పైపులకూ బిల్లులు! ● 21.99% ప్రీమియం...600 కోట్లు అదనపు ఖర్చు ● పీఏసీలో పట్టిసీమ అవినీతిపై కూటమి సభ్యుల ఎదురు దాడి ● పట్టిసీమ లెక్కలు తెరిచితే...పాలనలో దాగిన పెద్ద దందా బయటపడింది



(ఎం.గణేశ్, సూర్య ప్రధాన ప్రతినిధి)

పట్టిసీమ ఎత్తిపోతల పథకంలో జరిగిన అవినీతిపై టీడీపీతో జత కట్టిన జనసేన, బీజేపీ సభ్యులే తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రెండు రోజులపాటు వివిధ ప్రభుత్వ పథకాల అమలు, అక్కడి అవినీతపై చర్చించి ప్రభుత్వానికి నివేదిక పంపాల్సిన పీఏసీ సమావేశం ఒక్కరోజుతోనే అర్ధంతరంగా ముగిసిపోయింది. పట్టిసీమలో జరిగిన అవినీతిపై వైసీపీ శాసన సభ్యులు ఎప్పటి నుంచో తీవ్రస్థాయిలో ఆరోపణలు చేస్తున్నారు. అవన్నీ వాస్తవాలకు దగ్గరగానే ఉన్నాయని కూటమి ప్రభుత్వంలోని జనసేన, బీజేపీ శాసన సభ్యులు మంగళవారం నాటి సమావేశంలో ధ్వజమెత్తుతుంటే టీడీపీ శాసన సభ్యులు బిత్తరపోయారు. పట్టిసీమ ద్వారా కృష్ణా,గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సకాలంలో నీటిని విడుదల చేయడంతో రైతులు నారుమళ్ళులు పోసుకుంటున్నారని, తద్వారా దిగుబడి పెరుగుతుందని టీడీపీ ప్రచారం చేసుకుంటోంది. ఆ ప్రచారానికి భిన్నంగా పీఏసీ సమావేశంలో వాడివేడిగా చర్చ జరగడం, అది కాస్తవెలుగులోకి రావడంతో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. సాధారణ టెక్నికల్ చర్చలా ప్రారంభమైనా, కొన్ని క్షణాల్లోనే పట్టిసీమ అవినీతిపై కూటమి సభ్యులు వివరాలు వెల్లడి చేయడం ప్రారంభించారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వ సభ్యులే పట్టిసీమ నిర్మాణ బాధ్యతలు పొందిన మెగా కంపెనీపై అవినీతి ఆరోపణలు చేయడంతో టీడీపీ ఆత్మరక్షణలో పడిపోయింది. అప్పటి టీడీపీ ప్రభుత్వం మెగా సంస్థకు పూర్తి సహకారం అందించిందని, ఆ ప్రభుత్వ నాయకులు నిర్ణయించిన మార్గదర్శకాల వలన నిర్మాణ సంస్థకు భారీ ఎత్తున లబ్ది చేకూరుందని ఆరోపించారు. 5 శాతం ప్రీమియం పరిమితి స్పష్టంగా ఉన్నప్పటికీ, మెగా సంస్థకు 21.99 శాతం ప్రీమియం ఆమోదించడం, అది కూడా అత్యవసర పరిస్థితులు లేకుండానే జరగడం టీడీపీ పాలనలో తీసుకున్న నిర్ణయాలపై అనుమానాలు మరింత పెంచింది. దీనివల్లే ప్రజల డబ్బు రూ.190 కోట్లు అదనంగా ఖర్చు అయిందని, ఆ నిర్ణయానికి రాజకీయ సంబంధాలు, ఆర్థిక ప్రయోజనాలే కారణమని సమావేశంలో సభ్యులు వ్యాఖ్యానించారు. అంతేకాక వెల్ ఫౌండేషన్ను వదిలేసి దయాఫ్రం వాల్ నిర్మాణానికి అదనంగా రూ.106 కోట్లు చెల్లించడం యాదృచ్ఛికం కాదని, ఈ 'సాంకేతిక మార్పు' వెనుక కూడా ఆర్థిక ప్రయోజనాలే దాగి ఉన్నాయని ఆరోపించారు. అసలు అమర్చిన పైపుల కన్నా ఎక్కువ పైపులకు బిల్లులు తీసుకోవడం, పనుల అంచనాల కంటే కాంట్రాక్టరు బిల్లుల్లో రూ.600 కోట్ల వ్యత్యాసం కనిపించడం వంటి విషయాలు కూడా బయటపడ్డాయి. ఇవన్నీ మెగాకు లాభం చేకూర్చడానికే అని సభ్యులు స్పష్టం చేశారు.

**జనసేన-బీజేపీ సభ్యులే టీడీపీపై తూటాలు! :** బడ్జెట్, అవినీతి, నిర్లక్ష్యంఈ మూడు అంశాలపై జనసేన, బీజేపీ సభ్యులే టీడీపీపై తీవ్ర విమర్శలు చేయడం విశేషం. కూటమి భాగస్వామ్య పార్టీలుగా ఉన్నా, పట్టిసీమ వ్యవహారాన్ని రాజకీయ నేరంగా పేర్కొంటూ తీవ్రమైన మాటలు పలికారు. జనసేనకు చెందిన పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు స్పష్టంగా ఈ అంశంపై సమగ్ర విచారణ అవసరం ఉందని చెప్పారు. బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్రాజు కూడా పట్టిసీమలో అనేక అవకతవలు




జరిగాయని తేల్చారు. ఈ ఇద్దరి వ్యాఖ్యలు టీడీపీకి పెద్ద ఎదురు దెబ్బగా మారాయి. కూటమి సభ్యులే చేసిన ఈ విమర్శలు 'పట్టిసీమ అవినీతిని టీడీపీ ఇక దాచుకోలేకపోతుందా?' అన్న ప్రశ్నను రాజకీయ వర్గాలలో తెరపైకి తెచ్చాయి.

**టీడీపీ రక్షణలోకి: 'పట్టిసీమ లేకపోతే గోదావరి నీళ్లు కృష్ణలోకి వచ్చేవా?'**
కూటమి సభ్యుల ఆరోపణలకు టీడీపీ ప్రతినిధులు తీవ్రంగా స్పందించారు. పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణం దేశంలోనే వేగంగా నిర్మించిన ప్రాజెక్టు అని, అత్యవసర నేపథ్యంలోనే ప్రీమియం ఆమోదించామని వాదించారు. ఈ ప్రాజెక్టుతోనే కృష్ణా డెల్టా రైతుల ప్రాణాలు కాపాడాయని మెగా సంస్థకు అదనపు బిల్లులు చెల్లించడంపై టీడీపీ వాదన ఏమిటంటేభూగర్భ పరిస్థితులు మారినందునే డిజైన్ మార్పులు చేశామని, ఇలాంటి మార్పులు ఇంజనీరింగ్ ప్రాజెక్టులలో సాధారణమని. పైపుల బిల్లుల వివాదంపై 'అవి టెక్నికల్ ఎరర్స్ మాత్రమే, అవినీతి కాదు' అని పార్టీ ప్రతినిధులు చెప్పారు. అయితే ఈ వాదనలను పీఏసీ సభ్యులు అంగీకరించలేదు. 'టెక్నికల్గా చెప్పుకుంటూ వందల కోట్లు ఖర్చు చేస్తారా? అసలు అమర్చని పైపులకు బిల్లులు తీసుకోవడాన్ని ఏమని పిలుస్తారు?' అని కూటమి సభ్యులు ప్రశ్నించారు. కూటమి, ప్రతిపక్షం, టీడీపీమూడు వైపులూ తమ తమ వాదనలతో నిలబడటంతో పట్టిసీమ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి మథనాన్ని రేపింది. టీడీపీ తమ పాలనలో అవినీతి జరగలేదని వాదిస్తుండగా, కూటమి సభ్యులే బహిరంగ విమర్శలు చేస్తుండటం రాజకీయ సమీకరణాలే మారుతున్నాయా అనే సందేహాలను లేవనెత్తుతోంది. ఈ క్రమంలో పీఏసీ మరింత లోతైన విచారణ చేపడితే టీడీపీకి ఇబ్బందులు మరింత పెరగవచ్చు. ముఖ్యంగా మెగా సంస్థకు ఆమోదించిన అదనపు బిల్లులు, టెండర్లలో ప్రీమియం పెంపు, అంచనాల పెంపు వంటి అంశాలు పరిశీలనకు వస్తే రాజకీయ, పరిపాలనా వ్యవస్థలో పెద్ద మార్పులు చోటు చేసుకునే అవకాశాలున్నాయి.

# రైతుల గురించి జగన్ మాట్లాడడం హాస్యాస్పదం

● రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు ● రైతుల్ని మోసం చేసిన చరిత్ర నీదే అబద్ధాలకు వైఎస్ జగన్ అంబాసడర్ ● అన్నదాత సుఖీభవ 2 విడతల్లో రూ. 6310 కోట్లు రైతు ఖాతాల్లో జమ చేసిన ఘనత మాదే ● 24 గంటల్లోనే ధాన్యం కొనుగోలు నగదు జమ ● ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ కుట్రలే ప్రజలకు వాస్తవాలు అన్నీ తెలుసు.. ● రాష్ట్రాన్ని దివాలా తీయించిన ఘనత మీదే ● 18 నెలల కాలంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ ● వైఎస్ జగన్ పై ఎమ్మెల్యే ఏలూరి ధ్వజం



అమరావతి : రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఐదేళ్లపాటు కొనసాగిన జగన్మోహన్ రెడ్డి ఏ ఒక్కరోజు కూడా పొలంలో అడుగుపెట్టని జగన్మోహన్ రెడ్డి నేడు అన్నదాతల సంక్షేమం గురించి మాట్లాడడం విడ్డూరం, హాస్యాస్పదమని, ఆ మాటలు విన్న రైతులే నవ్వుకుంటున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం మీడియాతో మాట్లాడారు... రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా రైతులను మరోసారి తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్పై ఎమ్మెల్యే ఏలూరి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలన వ్యవసాయ రంగాన్ని పూర్తిగా దెబ్బతీసిందన్నారు. రైతు సమస్యలను పరిష్కరించకుండా, ఇప్పుడు తమ పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు జగన్ అబద్ధాల అంబాసడర్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్మోహన్ రెడ్డికి లేదని దుయ్యబట్టారు.అన్నదాత సుఖీభవ రెండు విడతల్లో 6310 కోట్లు రైతు ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే నగదు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వంలో దాన్యం కొనుగోలు చేశాక డబ్బులు కోసం రైతులను నెలల తరబడి కార్యాలయాలు చుట్టూ తిప్పించుకుని వేధించారని నేడు గంటల వ్యవధిలోనే ఖాతాలో జమ చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ వైసిపి అసత్యాలు ప్రచారం చేస్తూ కుట్రలకు పాల్పడ్డారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు అన్ని తెలుసునని జగన్ తను తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు.18 నెలల కాలంలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో వ్యవసాయ రంగాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపేలా విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తున్నామన్నారు. కష్టాల్లో ఉన్న నల్లబర్లీ పొగాకు రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చరిత్రలో ఎక్కడ ఎన్నడూ లేనివిధంగా చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని పొగాకు కొనుగోలు చేసామన్నారు. వేలాది మంది రైతులకు వెన్నుదన్నుగా నిలిచి రైతు కుటుంబాలు వెలుగులు నింపామన్నారు. ధాన్యం బకాయిలు రూ .1,674 కోట్లు చెల్లింపు 2023-24 రభీకి సంబంధించిన ధాన్యం బకాయిలు రూ.1,674 కోట్లు చెల్లించకుండా వైసీపీ ప్రభుత్వం వదిలేస్తే , ప్రస్తుత కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకుని ఆ మొత్తాన్ని రైతుల ఖాతాల్లోకి చేర్చిందని ఏలూరి గుర్తు చేశారు.పంట కొనుగోళ్లలో పారదర్శకత, చెల్లింపుల్లో వేగం, రైతు సమస్యలను వెంటనే పరిష్కరించడం ఇవన్నీ రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికి నిబద్ధతకు నిదర్శనం అన్నారు. రైతు నష్టపరిహారాలు ౧విడుదల చేసిన ప్రభుత్వం వైఎస్సార్సీపీ హయాంలో రైతు ఆత్మహత్యల కుటుంబాలకు ఇవ్వాల్సిన నష్టపరిహారాలు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నాయని, వాటిని ప్రస్తుత ప్రభుత్వం ఆలస్యం లేకుండా మంజూరు చేసిందని ఏలూరి వివరించారు. జూన్ 2024 నుంచి ఇప్పటివరకు రెండు లక్షల మంది రైతులకు ?310 కోట్లు ఇన్పుట్ సబ్సిడీగా చెల్లించామని చెప్పారు. పంట బీమా రూ.1,990 కోట్ల ఎగ్గొట్టిన వైఎస్సార్సీపీ పంట బీమా పేరుతో రైతులను నిరాశపరిచిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రీమియం కూడా చెల్లించకపోవడం వల్ల క్లెయిమ్లు రాకుండా చేశారని విమర్శించారు. ప్రకృతి వైపరీత్యాలతో పంటలు కోల్పోయిన వారికి 50 కోట్లు ఇన్పుట్ సబ్సిడీ అందించామని వెల్లడించారు."రైతులను ఇలా దగా చేసిన జగన్ ప్రభుత్వం మరోటి లేదని చెప్పారు. మద్దతు ధరలు ౧ దేశానికి ఆదర్శం ప్రస్తుత కూటమి ప్రభుత్వం పంట ధరలు పడిపోయినప్పుడు నేరుగా జోక్యం చేసుకుని, గత 16 నెలల్లో రైతులకు రూ.800 కోట్లకుపైగా ఆర్థిక సహాయం అందించిందని ఏలూరి తెలిపారు. ప్రతి పంటకు ప్రభుత్వం అండగా నిలిచిందని వివరించారు. పొగాకు రూ.271 కోట్లు,మామిడి రూ.261 కోట్లు,ఉల్లి రూ.125 కోట్లు,కోకో రూ.14 కోట్లు,టమాటా రూ.12 కోట్లు,ఏ పంట మద్దతు ధర రాకున్నా ప్రభుత్వం ముందస్తుగా చర్యలు తీసుకోవడం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు.ఉల్లి ధరలు క్వింటాలుకు రూ.1,200 కంటే తక్కువ వచ్చినప్పుడు వ్యత్యాస మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసిన తొలి ప్రభుత్వం ప్రస్తుత కూటమి ప్రభుత్వమేనని తెలిపారు.మొత్తం 1,20,754 క్వింటాళ్ల ఉల్లిని సేకరించామని, నష్టపరిహారం రూ.25,000 నుంచి రూ.50,000 సాయాన్న అందిస్తున్నామన్నారు.

# పీజీ స్పాట్‌కు సెట్ అర్హత సడలింపు

● ఎట్టకేలకు దిగివచ్చిన ఉన్నత విద్యామండలి
● పీజీ సీట్లు భర్తీకాక నానా తంటాలు పడతున్న వైనం



తిరుమల మేజర్ న్యూస్ : ఎస్వీయూలో పీజీ అడ్మిషన్ల ప్రక్రియ తారా స్థాయి పడిపోయింది. దీంతో వర్సిటీ అధికారులు స్పాట్ అడ్మిషన్ల కోసం ఉన్నత విద్యామండలికి మొర పెట్టుకున్నారు. గత నెలరోజులుగా పెండింగ్ పెట్టిన ఉన్నత విద్యామండలి స్పాట్ అడ్మిషన్లకు ఎట్టకేలకు అనుమతినిచ్చింది. ఇప్పటికి వర్సిటీలో అన్ని విభాగాలల్లో కలిపి సుమారు 3వేలకు పైగా సీట్లు ఉండగా అందులో ఏపీ పీజీసెట్-2025 కన్వీనర్ కోటా కింద 45 శాతం సీట్లు సైతం భర్తీ కాలేదు. దీంతో 2025-28 విద్యాసంవత్సరంలో ఎస్వీయూలో పీజీ అడ్మిన్ల విషయం ఊహించని స్థాయి దిగజారడంతో వర్సిటీ భవితవ్యం పశ్నార్థకంగా మారిందని, ఉన్నత విద్యా మండలి చొరవచూపలని పలు మార్లు విద్యార్థి సంఘాలు మొరపెట్టుకున్నాయి. దీంతో ఎట్టకేలకు స్పాట్ అడ్మిషన్లకు అనుమతి దక్కింది.**సెట్ అర్హత సడలింపు :** స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియలో ఏపీ పీజీ సెట్-2025 అర్హత ప్రామాణికాన్ని ఉన్నత విద్యామండలి సడలించింది. సెట్లో అర్హత పొందిన, సెట్ పరీక్షకు హాజరుకాకపోయినా డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఎంఏ, ఎమ్ కాం, ఎమ్మెస్సీ కోర్సులల్లో చేరేందుకు అనుమతినిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వర్సిటీ మిగిలి ఉన్న సీట్ల భర్తీకి సుగుమం ఏర్పడింది. దీంతో ఈ ఏడాది కనీసం 60శాతం సీట్లు భర్తీ అయ్యేనా అంటూ అధ్యాపకులు, వర్సిటీ అధికారులు ఎదురు చూస్తున్నారు.

**విద్యార్థి సంఘాల విజయం :** స్పాట్ అడ్మిషన్లలో పీజీ సెట్ అర్హతను సడలింపు ఇస్తేనే వర్సిటీలో కనీసం 60 నుంచి 70శాతం అడ్మిషన్లు జరుగుతాయని విద్యార్థి సంఘాలు పలు మార్లు వర్సిటీ అధికారులకు, ఉన్నత విద్యామండలి అధికారులకు విన్నవించుకున్నాయి. పలు మార్లు కామన్ పీజీ సెట్ ను తొలగించి ఆయా వర్సిటీలకు అడ్మిషన్ల ప్రక్రియను అప్పగించాలని ధర్నాలు, నిరసనలు పెద్ద ఎత్తున చేపట్టాయి. కానీ అధికారులు పట్టించుకోకుండా నియంతృత్వ దోరణితో వ్యవహరించడంతో అడ్మిషన్లు పడిపోయాయని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రస్తుతం విద్యార్థి సంఘాల విన్నపానికి అధికారులు దిగివచ్చి స్పాట్ అడ్మిషన్లకు అనుమతి ఇచ్చారు. ఇది ముమ్మాటికీ విద్యార్థి సంఘాల విజయమేనని నాయకులు పేర్కొన్నారు.

# టీటీడీ స్థానికాలయాల్లో దశలవారీ శ్రీవారి సేవ

## టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్

తిరుమల : శ్రీవారి సేవకులు హిందూ ధర్మ ప్రచారాన్ని మరింత విస్తృతంగా జనాల్లోకి తీసుకెళ్లాలని టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ అన్నారు. తిరుమలలోని సేవా సదన్ లో శ్రీవారి సేవా గ్రూప్ సూపర్వైజర్లకు నిర్వహిస్తున్న ట్రైన్ ద ట్రైనర్స్ కార్యక్రమానికి గురువారం ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన సేవకులతో స్వయంగా మాట్లాడి శిక్షణా కార్యక్రమంపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పలువురు సేవకులు తమ సలహాలు, సూచనలు అందించారు. అనంతరం ఈవో సేవకులతో మాట్లాడుతూ 2000 సంవత్సరం నవంబర్ నెలలో 200 మంది సేవకులతో ప్రారంభమైన శ్రీవారి సేవ ప్రస్తుతం 17 లక్షల మందికి చేరుకోవడం చాలా గొప్ప విషయంగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా శ్రీవారి సేవను మరింత బలోపేతం చేయడంలో భాగంగా గ్రూప్ సూపర్వైజర్లకు ట్రైన్ ద ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. శ్రీవారి సేవకులు తమ ప్రాంతాల్లోని ఆలయాల్లో కూడా శ్రీవారి సేవ చేసేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీపీఆర్వో డాక్టర్ టి. రవి, పీఆర్వో (ఎఫ్ఏసీ) కుమారి నీలిమ, IIM అహ్మదాబాద్ మరియు AP ప్రణాళిక విభాగం నిపుణులు తదితరులు పాల్గొన్నారు.




# వేలమా? గాలమా?

**పంచాయితీఎన్నికలలో ఏకగ్రీవాల లెక్క ఇది సర్పంచ్ఎన్నికలతో తెలంగాణ గ్రామాల్లో పొలిటికల్ హీట్ ఏకగ్రీవమే టార్గెట్! అభివృద్ధి చేస్తారా? దోచేస్తారా? మాల్లో పంచాయతీ ఎన్నికల సందడి మొదలు కాగా.. ఏకగ్రీవానికి ఆఫర్స్ వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ఎలక్షన్ షెడ్యూల్ విడుదల కావడం, మొదటి విడత ఎన్నికలకు నోటిఫికేషన్ కూడా రానుండడంతో సర్పంచ్ పదవులపై కన్నేసిన ఆశావాహులు రంగంలోకి దిగారు. పోటీ వద్దంటూ ఏకగ్రీవాల కోసం బేరసారాలు మొదలుపెట్టారు. గ్రామంలో గుడి, బడిలాంటి అభివృద్ధి పనులకు పెద్దమొత్తంలో డబ్బులిస్తామని ఆఫర్ చేస్తున్నారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను ఆనుకొని ఉన్న జనరల్ పంచాయతీల్లో సర్పంచ్ పదవులకు మస్త్ డిమాండ్ఉన్నది. ఆయాచోట్ల రూ.50 లక్షల నుంచి రూ. కోటి దాకా పెట్టేందుకు ఆశావహులు ముందు కు వస్తున్నారు. మరోవైపు ఏకగ్రీవ పంచాయతీలకు తమ నియోజకవర్గ అభివృద్ధి నిధుల్లోంచి రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల దాకా ఇస్తామని ప్రజాప్రతినిధులు కూడా ప్రకటిస్తున్నారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాకముందే ఏకగ్రీవ ఎన్నిక తీర్మానం చేశారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

## గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం పేరుతో హైడ్రామా - డబ్బులు పంచితే సరైన పాలన జరుగుతుందా?
## ఎవరు ఎక్కువగా డబ్బులు ఇస్తే వారికే నా మద్దతు? - అక్రమాలు జరిగాయని తేలితే ఏకగ్రీవ ఎన్నిక రద్దా?

తెలంగాణ ఊళ్లకు సర్పంచ్ ఎన్నికల జ్వరం పట్టుకుంది. దాంతో.. ఊళ్లు మొత్తం ఊగిపోతున్నాయ్. ఇప్పుడు.. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఏకగ్రీవం హాట్ టాపిక్గా మారింది. సర్పంచ్ హోస్టులు 20 లక్షల నుంచి కోటి దాకా పలుకుతున్నాయ్. అసలు.. ఏకగ్రీవాల కోసం ఇంతింత ఎందుకు ఖర్చు చేస్తున్నారు? జనం కూడా అలా.. ఎలా కన్విన్స్ అవుతున్నారు? సర్పంచ్ పదవి అంటే.. లీడర్లకు అంత సోకెందుకు? ఎప్పుడైతేసర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ రిలీజైందో.. అప్పటి నుంచి తెలంగాణ ఊళ్లని ఊగిపోతున్నాయ్. సర్పంచ్ పదవిని దక్కించుకునేందుకు కొందరు పోటీ పడుతుంటే.. ఇంకొందరు ఏకగ్రీవం చేస్తే ఇన్ని లక్షలిస్తామంటూ ఆఫర్లు ఇస్తున్నారు. ఈసారి అన్ని చోట్లా.. సర్పంచ్ పదవులు ఎంతో ఖరీదైనవిగా మారాయ్. అధికారం కోసం కొన్ని ఊళ్లలో ఎన్ని లక్షలు ఇచ్చేందుకైనా సిద్ధమంటున్నారు. వేలంలో సర్పంచ్ పదవులు 20 లక్షల నుంచి కోటి రూపాయల దాకా పలుకుతున్నాయ్. రాష్ట్రవ్యాప్తంగా చాలా గ్రామాల్లో ఏకగ్రీవం అనే మాట గట్టిగా వినిపిస్తోంది. స్కూల్బిల్డింగ్లు, ఆలయాల అభివృద్ధికి హామీలుఈక్రమంలో.. తెలంగాణలో ఏకగ్రీవం అనే మాట అర్థమే మారిపోతున్న పరిస్థితులు నెలకొన్నాయ్. సర్పంచ్ పదవులను బహిరంగంగానే వేలం వేస్తున్నారు. గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, స్కూల్ బిల్డింగ్లు, పాత ఆలయాల అభివృద్ధి, కొత్త ఆలయాల నిర్మాణం లాంటి హామీలతో.. ఊళ్లలో సర్పంచ్ పదవులకు వేలం నడుస్తోంది. తెలంగాణ ఎన్నికల సంఘం.. సర్పంచ్ పదవులను వేలం వేయడం నిబంధనలకు విరుద్ధమని చెబుతున్నా.. ఆ జిల్లా, ఈజిల్లా అనే తేడా లేకుండా అన్ని చోట్లా ఇదే ట్రెండ్ కనిపిస్తోంది.

**తక్కువలో తక్కువ రూ.20 లక్షలకు వేలం..** డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయ్. దాంతో.. అక్కడక్కడా డబ్బులిచ్చి ఏకగ్రీవం చేయించుకంటున్న సీన్లు కనిపిస్తున్నాయ్. భూముల విలువ పెరగడం, రోడ్డు బిట్లకు డబుల్ రేట్లు ఉండటం లాంటివన్నీ.. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ పదవులని ఖరీదైనవిగా మార్చేశాయ్. తక్కువలో తక్కువ 20 లక్షలకు వేలం వేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయ్. ఖమ్మం జిల్లాలోని కామేపల్లి మండలంలోని జోగ్గుడెంలో, ఎస్టీ మహిళకు రిజర్వ్ అయిన సర్పంచ్ సీటుకు.. ప్రజల సమక్షంలో వేలం నిర్వహించారు. 5 లక్షలతో మొదలైన వేలం.. 20 లక్షల దాకా వెళ్లింది. గెలిచిన వాళ్లు.. అక్కడికక్కడే 5 లక్షలు చెల్లించేశారు. ఈ డబ్బులతో.. ఊర్లో ఆంజనేయస్వామి గుడి నిర్మిస్తామని గ్రామస్తులు తెలిపారు. ఇలాంటి వార్తలు.. మిగతా జిల్లాల్లోనూ వినిపిస్తున్నాయ్.

**గద్వాల జిల్లాలో ఒక్కరోజే 13 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం:** జోగులాంబ గద్వాల జిల్లాలో ఒక్కరోజే 13 గ్రామాల్లో సర్పంచ్ స్థానాలకు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. గట్టు మండలం మిరుదొడ్డిలో.. ఓ నాయకుడు సర్పంచ్ పదవి కోసం 90 లక్షలు ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని అనంతారం గ్రామంలో సర్పంచ్ పదవి.. వేలంలో 60 లక్షలు పలికింది. చింతలకుంటలో 38 లక్షలకు సర్పం చ్ పదవి దక్కించుకున్నారు. మరో గ్రామంలో.. ఓ అభ్యర్థిని సర్పంచ్గా ఏకగ్రీవం చేసినందుకు గానూ.. ఎకరం భూమి పాఠశాల కోసం ఇస్తానని హామీ ఇచ్చి.. బాండ్ సమర్పించాడు. మల్దకల్ మండలంలోని పల్లిలో శ్మశానవాటికకు రెండు ఎకరాల స్థలం ఇచ్చేందుకు ముందుకొచ్చిన వ్యక్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరో ఊళ్లో.. ఓ అభ్యర్థి సర్పంచ్ పదవి కోసం కోటి రూపాయల దాకా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. నాగర్కర్నూల్ జిల్లాలోని సీఎం రేవంత్రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లిలోనూ సర్పంచ్ పదవి ఏకగ్రీవమైంది.

**ఓ ఊళ్లో 57 లక్షలు, మరో గ్రామంలో 34 లక్షలకు వేలం..** ఇంకొన్ని జిల్లాల్లో.. సర్పంచ్, ఉప సర్పంచ్ పదవులు రెండూ.. ఒక్క ఓటు కూడా లేకుండానే ఖరారు చేసేస్తున్నారు. ఓ ఊళ్లో 57 లక్షలు, మరో గ్రామంలో 34 లక్షలకు సర్పంచ్ పదవులు వేలం వేశారు. గద్వాల్ మండలంలో.. ఓ విత్తన వ్యాపారి కొండపల్లి సర్పంచ్ పదవిని 60 లక్షలకు దక్కించుకున్నారు. కుర్వపల్లి మండలం నల్లదేవునిపల్లిలో.. సర్పంచ్ పదవిని ఓ అభ్యర్థికి 45 లక్షలకు ఏకగ్రీవం చేశారు. అప్పటికప్పుడు 15 లక్షలు చెల్లించారు. మిగతా మొత్తాన్ని.. ఎన్నికల తర్వాత చెల్లిస్తానని హామీ ఇచ్చారు. అయితే.. అన్నిచోట్లా డబ్బుల కోసమే ఏకగ్రీవం చేయడం లేదు. ఇందులో కొన్ని ఊళ్లు.. వేలానికి దూరంగా ఉన్నాయ్. జనగాం జిల్లాలోని మాన్సింగ్ తాండాలో.. ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేకుండానే.. సర్పంచ్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేవలం.. ఇద్దరు అభ్యర్థులే పోటీకి ఉండటంతో.. కేవలం టాస్ వేసి సర్పంచ్ని నిర్ణయించారు. ఏదేమైనా.. మెజారిటీ ఊళ్లలో మాత్రం.. లక్షలు పోసి సర్పంచ్లుగా ఏకగ్రీవం అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. కొన్ని ఊళ్లలో.. జనమంతా ఓ మాట అనుకొని.. సర్పంచ్ పోస్టుని వేలం వేస్తున్నారు.

**అక్రమాలు జరిగినట్లు తేలితే ఏకగ్రీవ ఎన్నిక రద్దు..** ఈసారి నామినేషన్లు విత్ డ్రా చేసుకున్న వెంటనే.. రిటర్నింగ్ ఆఫీసర్ ఫలితాన్ని ప్రకటించకుండా హోల్డ్లో పెట్టనున్నారు. తర్వాత.. ఆఫీసర్లు గ్రామానికి వెళ్లి ఏకగ్రీవ ఎన్నిక మోసపూరితంగా జరిగిందా? ప్రలోభాలకు లోను చేశారా? బలవంతంగా ఒప్పుకున్నారా? అనే విషయాలు తెలుసుకోనున్నారు. ఒకవేళ.. వేలం పాటలు జరిగినట్లు, ప్రలోభాలు ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు దొరికితే.. ఆ గ్రామ ఫలితాన్ని ఆపేస్తారు. దానిపై.. 24 గంటల్లో ఎంక్వైరీ చేసి.. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగినట్లు తేలితే.. ఆ గ్రామ ఎన్నికను రద్దు చేయాలని కలెక్టర్.. ఎన్నికల సంఘానికి సిఫారసు చేసే అవకాశం ఉంటుంది. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలకు పాల్పడితే.. పదవి దక్కకపోగా క్రిమినల్ కేసులు నమోదవుతాయని ఆఫీసర్లు హెచ్చరిస్తున్నారు. 20 అంటే 20 ఇస్తున్నారు.. 50 అంటే 50 ఇస్తున్నారు.. కొన్ని చోట్ల కోటి ఇచ్చేందుకు కూడా పోటీ నెలకొంది. ఏకగ్రీవంగా సర్పంచ్గా ఎన్నికయ్యేందుకు.. ఎంతైనా ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. జనం ఊరు అభివృద్ధి కోసమే ఏకగ్రీవాలు చేస్తున్నారా? లేక.. ఒకేసారి డబ్బులు ఎక్కువొస్తున్నాయని చూస్తున్నారా? అభ్యర్థులు ఇప్పుడు ఎన్ని లక్షలైనా ఇస్తారు సరే.. తర్వాత ఐదేళ్ల పాటు మిమ్మల్ని పట్టించుకుంటారా? ఊరుని అభివృద్ధి చేస్తారా? ఇప్పుడు ఏకగ్రీవం కోసం పెట్టిన ఖర్చుని.. మళ్లీ రికవరీ చేసే ఆలోచనతో ఉంటే.. పరిస్థితేంటి?

**ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రశ్నిస్తున్న సర్పంచ్ పదవుల వేలం..** తెలంగాణలో సర్పంచ్ అనే పదంతో పాటు ఎక్కువ గా వినిపిస్తున్న మరో పదం ఏకగ్రీవం. పంచాయతీ ఎన్నికలు జోరుగా సాగుతున్న వేళ.. కొన్ని చోట్ల సర్పంచ్ పదవులకు వేలం వేస్తున్న పరిణామాలు.. ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రశ్నిస్తున్నాయ్. గ్రామాల అభివృద్ధి లక్ష్యాలపై సందేహాలు తలెత్తేలా చేస్తున్నాయ్. సాధారణంగా.. ఎక్కడ సర్పంచ్ పదవిని ఏకగ్రీవం చేసినా.. ఒకే ఒక్క వాదన గట్టిగా వినిపిస్తుంది. అదే.. అభివృద్ధి మంత్రం. ఊరికోసమే ఇలా చేశామని చెబుతుంటారు. దాంతోపాటు.. ఎన్నికలంటే గ్రామంలో పోటీ, వ్యక్తిగత కక్షలు, విభేదాలు పెరుగుతాయ్. ఏకగ్రీవమైతే.. గ్రామంలో శాంతి, సామరస్యం నెలకొని.. అంతా కలిసి అభివృద్ధికి కృషి చేస్తారంటారు. ఎన్నికల్లో పోటీ పడితే అభ్యర్థులు లక్షల్లో డబ్బు ఖర్చు చేస్తారు. ఏకగ్రీవం చేయడం వల్ల.. ఆ ఖర్చుని ఆదా చేసి.. ఆ మొత్తాన్ని గ్రామ అభివృద్ధికి ఉపయోగిస్తే మంచిదని.. ఏకగ్రీవం అనే చర్చ తెరమీదికొస్తుం టుంది. అప్పుడప్పుడు ప్రభుత్వాలు కూడా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రాపంచాయతీలకు కొంత ఆర్థిక ప్రోత్సాహాలు ఇస్తుంటాయ్. వీటి కోసం కూడా గ్రామస్తులు ఏకగ్రీవానికి మొగ్గు చూపుతారు. ఇప్పుడు కూడా కొందరు అభ్యర్థులు ఇచ్చే లక్షల రూపాయలను.. నేరుగా గ్రామాభివృద్ధి పనులకు, ఆలయాలు, పాఠశాల భవనాలకు ఉపయోగిస్తామని చెబుతున్నారు. అయితే.. ఇదంతా అభివృద్ధి కోసం విరాళమని వాదిస్తున్నారు. కానీ.. సర్పంచ్ పదవికి వేలం వేయడమనేది.. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమనే విమర్శలు కూడా బలంగా వినిపిస్తున్నాయ్.




**ఐదేళ్ల పాటు ప్రజల్ని పట్టించుకుంటారా? ఊరు అభివృద్ధి చేస్తారా?** అభ్యర్థులు ఇప్పుడు ఎన్ని లక్షలైనా ఇస్తారు. కానీ.. తర్వాత ఐదేళ్ల పాటు గ్రామ ప్రజల్ని పట్టించుకుంటారా? ఊరుని అభివృద్ధి చేస్తారా?

### ఎంతయినా ఖర్చు చేసేందుకు సిద్ధపడుతున్న ఆశావహులు

మరోవైపు.. అభివృద్ధి పనుల కోసమంటూ జనం కూడా ఏకగ్రీవాల వైపే మొగ్గు చూపుతున్నారు. ఆశావహులు కూడా ఎంతయినా ఖర్చు చేసేందుకు సిద్ధపడుతున్నారు. కొన్ని చోట్ల గ్రామ ఉమ్మడి అవసరాలను తీర్చేందుకు ముందుకు వస్తుండగా.. మరికొన్ని చోట్ల గ్రామస్తులే అభివృద్ధి పనుల కోసం ఎంత ఖర్చు చేస్తారని బేరసారాలు చేస్తున్నారు. పెద్ద పంచాయతీల్లో 50 లక్షల నుంచి 60 లక్షలు ఇచ్చేందుకు కూడా ఆశావహులు వెనుకాడడం లేదు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాలయ్యపల్లిలో పంచాయతీ భవనం నిర్మాణానికి.. 5 గుంటల స్థలం ఇచ్చేందుకు ముందుకొచ్చిన వ్యక్తిని సర్పంచ్గా.. ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని నిర్ణయించారు. ఇంకొన్ని గ్రామాల్లో.. ఆలయాల నిర్మాణం కోసం స్థలాలు ఇచ్చినవారిని ఏకగ్రీవం చేశారు. అయితే.. పంచాయతీ ఎన్నికల్లో వేలం పాటలు, బేరసారాలు, బెదిరింపుల లాంటి ప్రలోభాలతో జరిగే ఏకగ్రీవాలు చెల్లవని అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు.. ఎన్నికల సంఘం జారీ చేసిన సర్క్యులర్ని గుర్తు చేస్తున్నారు.

ఇప్పుడు ఏకగ్రీవం కోసం పెట్టిన ఖర్చుని.. మళ్లీ రికవరీ చేసే ఆలోచనతో ఉంటే.. పరిస్థితేంటనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయ్. సర్పంచ్ పదవికి లక్షలు ఖర్చు పెట్టేవారిలో.. చాలా మంది దానినొక పెట్టుబడిగానే చూస్తారు. ఒక్కసారి సర్పంచ్ అయితే.. రాబోయే ఐదేళ్లలో ఆ డబ్బుని తిరిగి రాబట్టుకునేందుకే ప్రాధాన్యత ఇస్తారు. ఐదేళ్లూ ఆ దిశగా ప్రయత్నాలు చేస్తారు. ఈ క్రమంలో.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామ పంచాయతీలకు వచ్చే ఉపాధి హామీ నిధులు, పారిశుద్ధ నిధులు, ఇతర అభివృద్ధి పనులకు మంజూరయ్యే నిధులను.. కాంట్రాక్టుల రూపంలోనూ, బిల్లుల రూపంలోనూ స్వాహా చేసే అవకాశం ఉంటుంది. అంతేకాదు.. ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసే విషయం లోనూ అవినీతి, అక్రమాలకు పాల్పడే పరిస్థితులుంటాయ్.

**ఖర్చుని తిరిగి రాబట్టుకోవటం మీదే దృష్టి పెడితే? :** అందువల్ల.. ఏకగ్రీవం కోసం డబ్బులిచ్చే అభ్యర్థులు.. సర్పంచ్ పదవి పొందాక.. అధికారం చేతిలోకి వచ్చాక.. తమ ఖర్చుని తిరిగి రాబట్టుకోవడం మీదే దృష్టి పెడితే.. ఊరు అభివృద్ధిని నిర్లక్ష్యం చేసే ప్రమాదం ఉంటుదనే చర్చ అక్కడక్కడా వినిపిస్తోంది. సర్కారు నుంచి గ్రామానికి వచ్చే నిధులు.. సర్పంచ్ ఖాతాలోకి మళ్లితే.. గ్రామంలో జరగాల్సిన ఎలాంటి అభివృద్ధి పనులు జరగవు. వేలం పాటలో పదవి దక్కించుకొని.. ఊరుకు డబ్బులు సమర్పించుకున్న వాళ్లంతా.. జవాబుదారీతనంతో ఉండకపోవచ్చు. ఎందుకంటే.. వాళ్లు ఎన్నికైంది.. ఓట్లతో కాదు. డబ్బులతో!

**ప్రజల తీర్పు, నాయకత్వ లక్షణాలు, సేవా భావమే ప్రధానం కావాలి!** సర్పంచ్ ఎన్నిక అంటే.. గ్రామ నాయకుడిని ఎంచుకోవడం. ఇక్కడ.. ప్రజల తీర్పు, నాయకత్వ లక్షణాలు, సేవా భావమే.. ప్రధానం కావాలి. అలాకాకుండా.. డబ్బు ప్రామాణికం అయినప్పుడు.. నిజమైన సేవాభావం కలిగి ఉన్న పేద, మధ్యతరగతి అభ్యర్థులు పోటీ చేసే అవకాశం కోల్పోతారు. లక్షలు ఖర్చు పెట్టగలిగిన వారే నాయకుడు అవుతారు. సమర్థవంతంగా పరపాలించే సామర్థ్యం ఉన్నవాళ్లు కూడా ఊరుకొని ఊళ్లోనే ఉండిపోవాల్సి వస్తుంది. అప్పుడు.. గెలిచేది ప్రజాస్వామ్యం కాదు. డబ్బు మాత్రమే. ఇది.. గ్రామీణ స్థాయిలో పాలనా వ్యవస్థను దెబ్బతీస్తుంది. సర్పంచ్ పదవికి లక్షలు ఇస్తామనడం వెనుక.. గ్రామాభివృద్ధి, ఆలయాలు, స్కూళ్ల, ఇతర భవనాల నిర్మాణం లాంటివన్నీ కాస్త సానుకూలంగానే కనిపించినా.. దాని వెనక రాజకీయ పలుకుబడి, ప్రభుత్వ నిధులు, పరోక్షంగా ఇచ్చిన డబ్బుని తిరిగి రాబట్టుకోవడం లాంటి ఆలోచనలుం టాయనే చర్చ కూడా జరుగుతోంది. ఒక్కసారి వేలం పాటలో పదవి దక్కించుకొని.. ఆ నాయకుడు సర్పంచ్గా ఎన్నికైతే.. వచ్చే ఐదేళ్లలో గ్రామాన్ని అభివృద్ధి చేస్తారా? లేదా? అనేది అనుమానమే. ఎప్పుడైతే.. డబ్బులిచ్చి అధికారం కొనుగోలు చేస్తారో.. అది క్రమంగా గ్రామీణ పాలనలో అవినీతిని పెంచి, ప్రజాస్వామ్య మూలాలను బలహీనపరుస్తుంది. గ్రామస్తులు తాత్కాలికంగా డబ్బుతో గానీ, అభివృద్ధి పేరుతో గానీ ప్రలోభాలకు గురై ఏకగ్రీవం చేస్తే.. తర్వాత ఐదేళ్ల పాటు ఊళ్లో అభివృద్ధి జరగకపోతే పరోక్షంగా నష్టపోయేది తామేనన్న విషయం గుర్తుంచుకోవాలి. అందువల్ల.. మీరు ఏకగ్రీవం చేయాలనుకున్న అభ్యర్థి ఇచ్చే డబ్బులనే కాదు.. అతని గుణగణాలు, నిబద్ధత, నాయకత్వ లక్షణాలను కూడా చూడండి. కేవలం.. ఊరుకు ఎక్కువ డబ్బులిస్తున్నారన్న ఒకే ఒక్క కారణంతో.. గుడ్డిగా ఏకగ్రీవం చేయడం ఊరు భవిష్యత్కు అంత మంచిది కాదంటున్నారు. అంతేకాదు.. గ్రామ పంచాయతీల ఏకగ్రీవం కోసం వేలం పాటలు వేయడమనేది.. నిబంధనలకు విరుద్ధం. ఎన్నికల కమిషన్ ఇలాంటి ఏకగ్రీవాలపై విచారణ జరిపి.. ఆధారాలు దొరికితే ఏకగ్రీవాలను రద్దు చేసే అవకాశం ఉంది. అంతేకాదు.. తిరిగి ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉంది.

**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో 9391618181**



### ఎవరు ఎక్కువ ఇస్తే వారే..

మొదటి విడత ఎలక్షన్లు జరిగే మండలాల్లో ో ఏకగ్రీవాలపై అభ్యర్థులతోపాటు పార్టీలు కూడా దృష్టిపెట్టాయి. చాలాకాలంగా సర్పంచ్ కావాలని ఆశపడి, రిజర్వేషన్ కలిసి రాకపోవడం వల్ల ఎలక్షన్లకు దూరంగా ఉన్నవారు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉండడం వల్ల పోటీ చేయలేకపోయిన వాళ్లు ఇప్పుడు సర్పంచ్ కుర్చీ దక్కించుకోవాలని ప్లాన్ చేస్తున్నారు. తమను ఏకగ్రీవంగా గెలిపిస్తే గ్రామాభివృద్ధికి సొంత నిధులు ఖర్చు చేస్తామని ఆయా గ్రామాల్లోని పెద్ద మనుషుల ముందు ప్రపోజల్స్ పెడుతున్నారు. గ్రామంలోని గుడి, బడి అభివృద్ధి కోసం డబ్బులిస్తామని ప్రతిపాదిస్తున్నారు. ఎవరూ పోటీచేయకుండా చర్చించి ఒప్పించాలని, తీర్మానం చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దీంతో గ్రామాభివృద్ధికి ఎక్కువ నిధులు ఎవరు ఇస్తే వారినే సర్పంచ్గా అంగీకరిస్తామని కొన్నిచోట్ల గ్రామపెద్దలు తేల్చిచెబుతున్నారు. నామినేషన్ల ఉప సంహరణ ముగిసే వరకు ఏకగ్రీవాల కోసం ఈ బేరసారాలు జరిగే అవకాశముంది. చాలా గ్రామాల్లో నోటిమాటగా ప్రకటనలు చేస్తే కుదరదని, రూ.100 బాండ్ పేపర్పై రాసివ్వాలని ఆశావహులను గ్రామస్తులు డిమాండ్చేస్తున్నారు. మరికొన్ని చోట్ల గ్రామాభివృద్ధి కోసం కేటాయించే డబ్బును ముందుగా బ్యాంకు అకౌంట్లో డిపాజిట్చేస్తేనే ఏకగ్రీవానికి తీర్మానం చేస్తామని సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే సర్పంచ్ సీటుపై కన్నేసిన ఆశావహులు డబ్బులు సమకూర్చుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. ప్లాట్ అమ్ముతామని కొందరు, తాకట్టు రిజిస్ట్రేషన్ చేస్తామని ఇంకొందరు, డబ్బులు సర్దుబాటు చేయాలంటూ బంధువులు, సన్నిహితుల వెంట పడ్తున్నారు.



## హైదరాబాద్ ఒకప్పుడు

# ఫుట్ బాల్ రాజధాని




- 1950 నుంచి 1970 వరకు రెండు దశాబ్దాలు భారత ఫుట్ బాల్ కేంద్రంగా నగరం
- సిటీ పోలీస్ ఫుట్ బాల్ క్లబ్‌కు దేశవ్యాప్తంగా పేరు
- ఫుట్ బాల్ దిగ్గజం లయోనెల్ మెస్సీ 13న హైదరాబాద్ రాక
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో ఉప్పల్ మైదానంలో ఫుట్ బాల్ ఆడనున్న మెస్సీ

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ప్రపంచ ఫుట్ బాల్ దిగ్గజం లయోనెల్ మెస్సీ ఈ నెల 13న హైదరాబాద్ వస్తున్నాడు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమై అనంతరం ఉప్పల్ మైదానంలో ఫుట్ బాల్ ఆడనున్నాడు. అది కూడా ఎవరితోనో తెలుసా?.. సీఎం రేవంత్ టీమ్ తో! ఈ నేపథ్యంలో రేవంత్ ఫుట్ బాల్ ఫుల్ గా ప్రాక్టీస్ చేస్తున్నారు. తన జట్టు ఆటగాళ్లతో ఆయన గ్రౌండ్ లో ఆడుతున్న వీడియోలు వైరల్ గా మారాయి. అయితే, ఇప్పటివారికి తెలుసో లేదో కానీ.. ఒకప్పుడు హైదరాబాద్ ను భారత ఫుట్ బాల్ రాజధానిగా భావించేవారు. 1950 నుంచి 1970 వరకు రెండు దశాబ్దాల పాటు మన నగరం భారత ఫుట్ బాల్ కేంద్రంగా ఉండేది. సిటీ పోలీస్ ఫుట్ బాల్ క్లబ్ కు అయితే దేశవ్యాప్తంగా పేరుండేది. ఇక సయ్యద్ అబ్దుల్ రహీమ్ దిగ్గజ కోచ్ గా చరిత్రలో నిలిచిపోయారు. ఆయన సారథ్యంలోనే భారత జట్టు ఏషియన్ గేమ్స్ లో స్వర్ణం గెలుచుకుంది. మరిప్పుడు..? ప్రపంచ ఫుట్ బాల్ ర్యాంకింగ్స్ లో భారత్ స్థానం వందకుపైనే. అసలు ప్రపంచ కప్ నకు క్వాలిఫై కావడం అనేది ఒక కల అనే చెప్పొచ్చు. మన కంటే చాలా చిన్న దేశాలు కూడా ఫుట్ బాల్ లో దూసుకెళ్తున్నాయి. కానీ, భారత్ లో మాత్రం ఈ క్రీడకు ఆదరణ పెరగడం లేదు. ఈ పరిస్థితి మారేందుకు మరికొన్ని దశాబ్దాలు పట్టే చాన్సుందని మాత్రం చెప్పవచ్చు. ఫుట్ బాల్ ను ఒలింపిక్ లపై నిలబెట్టారు.. ప్రపంచ ఫుట్ బాల్ చరిత్రలో భారత్ కు చోటు లేకపోవచ్చు. భారత ఫుట్ బాల్ చరిత్రను ఒలింపిక్ లపై నిలబెట్టిన ఘనత హైదరాబాద్ దే. ఒకదశలో భారత ఫుట్ బాల్ కు మన నగరం కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది. ఈస్థాయికి కారణం హైదరాబాదీ ఆటగాళ్లే. ఒలింపిక్స్ కు వెళ్లింది మన జట్టు 1956 మెల్ బోర్న్ ఒలింపిక్స్ ఫుట్ బాల్ లో భారత జట్టు తలపడిందంటే ఒకప్పుడు జట్టు ఎంత బలంగా ఉండేదో తెలుస్తోంది. అంతేకాదు ఈ ఒలింపిక్స్ లో మన జట్టు 4 వ స్థానంలో నిలిచింది. ఇందులో 9 మంది హైదరాబాదీ ఆటగాళ్లు కావడం విశేషం. 1954, 1962 ఆసియా క్రీడలో సత్తాచాటిన భారత జట్టులోనూ హైదరాబాదీలదే హవా. పాకిస్థాన్ కారణం ఆయన కోచింగ్ అమోఘం.. హైదరాబాద్ కు చెందిన సయ్యద్ అబ్దుల్ రహీమ్.. ఈ పేరు చెబితే ఎవరికీ తెలియదేమో కానీ.. రహీమ్ సాబ్ అంటే హైదరాబాద్ స్పోర్ట్స్ సర్కిళ్లలో తెలియనివారు ఉండరు. 1950–63 మధ్య భారత ఫుట్ బాల్ కోచ్ ఆయనే. ఇక మన నగరం నుంచి విక్టర్ అమల్ రాజ్ భారత జట్టు కెప్టెన్ గా పనిచేశారు. ఫుట్ బాల్ ను ఒలింపిక్ లపై నిలబెట్టారు.. ప్రపంచ ఫుట్ బాల్ చరిత్రలో భారత్ కు చోటు లేకపోవచ్చు. అటు బొల్లారం.. ఇటు పాతబస్తీ.. స్వాతంత్ర్యానికి పూర్వం హైదరాబాద్ లోని బొల్లారం బ్రిటిష్ వారి సైనిక కేంద్రంగా ఉండేది. వారి ప్రోత్సాహంతో ఆ ప్రాంతంలో ఫుట్ బాల్ కల్చర్ పెరిగింది. ఇటు పాతబస్తీలో రహీమ్ సాబ్ వంటి మేటి ఆటగాళ్లతో ఫుట్ బాల్ బాగా యువతలోకి బాగా చొచ్చుకెళ్లింది. కానీ, కాలక్రమంలో ఈ స్థానాన్ని క్రికెట్ ఆక్రమించింది. ఫుట్ బాల్ వెనుకబడిపోయింది.

# వేదిక నిశ్శబ్దంలో విజయం

బికనీర్: "ఆకాశంలో రంధ్రం ఉండదని ఎవరు అంటారు, మీ ఆరోగ్యంపై రాయి వేయండి" – ఈ ప్రసిద్ధ వ్యక్తీకరణ అంటే మీరు తగినంతగా ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యమే. ప్రదీప్ శర్మ మరియు అతని కుమార్తె దేవిక నిజ జీవితంలో దానిని నిరూపించారు. వేదిక శర్మ తండ్రి ప్రదీప్ శర్మ, కుమార్తెకు తొమ్మిది నెలల వయసు ఉన్నప్పుడు తన కుమార్తె చెవిటి మరియు మూగ అనే కఠినమైన సత్యాన్ని ఎదుర్కొన్నాడు. కానీ ప్రదీప్ దానిని ఎప్పుడూ తనపై ఆధిపత్యం చెలాయించనివ్వలేదు. వేదిక కూడా ఆమె లోపానికి లొంగలేదు మరియు సమాజం దృష్టిలో అసాధ్యమైన దానిని సాధ్యం చేసింది. వేదిక యుక్తవయస్సు వచ్చినప్పుడు ప్రదీప్ శర్మ మొదట్లో ఆమెను ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చేర్పించడానికి ప్రయత్నించాడు, కానీ అక్కడ ఆమెను తిరస్కరించారు. దీని తరువాత, తండ్రి వేదికను హిందీ మీడియం పాఠశాలలో చేర్పించాడు. ఇప్పుడు వేదిక జనరల్ ఎడ్యుకేషన్ నుండి పట్టభద్రురాలైంది మరియు ఆమె పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తోంది. వేదిక పెద్దయ్యాక, ఆమె జీవితంలో ఉపయోగకరంగా ఉండే మరియు ఆమెను ఇతరుల నుండి వేరు చేసే ఏదైనా చేయాలని ఆమె భావించిందని తండ్రి ప్రదీప్ శర్మ చెప్పారు. ప్రారంభంలో, ఆమె విలువిద్య నేర్చుకుంటుందని అనుకుంది, కానీ ఆ సమయంలో, బాలికలకు కోచింగ్ లేదు. వేదిక పిస్టల్ షూటింగ్ శిక్షణ ప్రారంభించింది. మొదటి సంవత్సరంలోనే, రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో 10 మీటర్లలో బంగారు పతకం గెలుచుకున్నప్పుడు దేవిక ప్రేరణ మరింత పెరిగింది. దీని తర్వాత, ఆమె రాష్ట్ర మరియు జాతీయ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో మెరుగైన ప్రదర్శనను కొనసాగించి పతకాలు గెలుచుకుంది. 2022 బ్రెజిల్లో జరిగిన బధిరుల ఒలింపిక్స్‌కు ఆమె ఎంపికైంది. వేదిక కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ప్రదీప్ తన కుమార్తెను నిరంతరం ప్రోత్సహిస్తాను మరియు ఆమె సమయానికి సమయం ఇస్తాను చెప్పాడు. జైపూర్, ఢిల్లీలోని షూటింగ్ రేంజ్ అయినా లేదా ఆమెను ఎక్కడికి తీసుకెళ్లాలో, అతను ఆమెతో వెళ్లాడు. తండ్రికి, ఇప్పుడు దృష్టి తన కుమార్తెపై ఉంది. వేదిక ఒలింపిక్స్ మరియు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో మెరిసి బంగారు పతకాలు తీసుకురావడమే లక్ష్యం. బధిరుల ఒలింపిక్స్‌లో కాంస్య పతకం గెలుచుకున్నందుకు రాజస్థాన్ ప్రభుత్వం వేదికకు కోటి రూపాయల ప్రైజ్ మనీ ఇచ్చింది. అంతే కాదు, ఈ పతకం గెలిచిన తర్వాత, వేదిక వెలుగులోకి వచ్చింది. ఢిల్లీలో జరిగిన ఒలింపిక్స్‌లో పాల్గొన్న క్రీడాకారులను ప్రధాని నరేంద్ర మోదీ కలిసినప్పుడు వేదికను కూడా పరిచయం చేశారు. ముఖ్యమంత్రి భజన్లాల్ శర్మ, న్యాయ మంత్రి అర్జున్ మేఘ్వాల్, కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే, మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, క్రీడా మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ మరియు ఇతర వ్యక్తులు వేదికను ఎప్పటికప్పుడు ప్రోత్సహించారు. వేదిక కోచ్ వీరేందర్ సింగ్, ఆమె ప్రతిభావంతురాలైన అమ్మాయి అని మరియు ఆమె అత్యుత్తమ ప్రతిభ ఇంకా రావాల్సి ఉందని చెప్పారు. వేదిక శిక్షణ రోజులను గుర్తుచేసుకుంటూ, అది ఖచ్చితంగా తనకు ఒక అభ్యాస అనుభవం అని ఆమె చెప్పింది. శిక్షణలో, ఇద్దరూ సంజ్ఞా భాషలో మరియు హావభావాలతో మాట్లాడాల్సి వచ్చింది. ఇది ఒక సవాలు, కానీ వేదిక ఎల్లప్పుడూ పూర్తి అంకితభావం మరియు అభిరుచితో తన ఉత్తమ ప్రతిభను ఇవ్వడానికి ప్రయత్నించింది. అందుకే ఆమె ఇంత విజయాన్ని సాధించింది. వేదిక కోచ్ వీరేందర్ సింగ్, ఆట మరియు పాల్గొనేవారు ఇప్పుడు మార్పు కాలాన్ని చూస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ స్థాయిలో చాలా పని జరుగుతోంది. ఒలింపిక్స్‌లో మూడు విభాగాలు ఉన్నాయి – ఒలింపిక్, పారాలింపిక్ మరియు బధిర ఒలింపిక్స్. రాజస్థాన్‌లో జరిగే బధిర ఒలింపిక్స్‌కు సంబంధించి ఎటువంటి క్రీడా విధానం లేదు, కాబట్టి ఈ వర్గంలోని ఆటగాళ్లు ముందుకు సాగడానికి కొంత మెరుగుదల అవసరం. రెండవది, ఒక క్రీడాకారుడు పతకంతో వస్తే, అతనికి లేదా ఆమెకు ఇప్పటికి ఉద్యోగం వచ్చేది, కానీ వేదికకు ఇంకా ప్రభుత్వ ఉద్యోగం రాలేదు. వేదిక ప్రతిరోజూ దాదాపు 8 గంటలు క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేస్తుంది. ఆమె ఒలింపిక్స్ మరియు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకంపై దృష్టి పెట్టిందని స్పష్టంగా తెలుస్తుంది.



# రికార్డులు బద్దలు కొట్టిన ఐచోర్న్




16 ఏళ్ల వయసులో, హెర్తా బెర్లిన్కు చెందిన డిఫెన్సివ్ మిడ్ఫీల్డర్ సంచలనం కెన్నెట్ ఐచోర్న్ జర్మనీలో రికార్డు పుస్తకాలను బద్దలు కొట్టడమే కాకుండా, యూరప్‌లోని అతిపెద్ద క్లబ్‌ల మధ్య బదిలీ యుద్ధాన్ని కూడా రేకెత్తించాడు. 'తదుపరి టోనీ క్రూస్' గా పిలువబడే ఈ టీనేజర్ –పోకల్లో ఇటీవల సాధించిన చారిత్రాత్మక గోల్ ఈ లక్ష్యాన్ని మరింత తీవ్రతరం చేసింది, యూరప్ అంతటా ఉన్న క్లబ్‌లు ప్రస్తుతం బుండెస్లిగా 2లో ఆడుతున్న టీనేజ్ సంచలనంపై తమ దృష్టిని తిరిగి క్రమానుగతం చేసుకునేలా చేసింది. 2009లో జన్మించిన కెన్నెట్ ఐచోర్న్, ప్రధానంగా రెండవ-స్థాయి జర్మన్ లీగ్లో హెర్తా తరపున నిలబడి, అతను హెర్తా యువకుల ర్యాంకుల ద్వారా వేగంగా అభివృద్ధి చెందాడు మరియు సీనియర్ జట్టులో తనను తాను స్థిరపరచుకున్నాడు, మైదానంలో ఆధార పాత్ర పోషించాడు, దాడి నుండి రక్షణకు పరివర్తనకు బాధ్యత వహించాడు మరియు దీనికి విరుద్ధంగా. రియల్ మాడ్రిడ్ మరియు జర్మన్ లెజెండ్ టోనీ క్రూస్తో పోలికలు అతని ఆట శైలి నుండి ఉద్భవించాయి, ఇది చక్కదనం, బంతిపై ప్రశాంతత, వ్యూహాత్మక తెలివితేటలు మరియు మిడ్ఫీల్డ్ ప్రశాంతతను ప్రసరింపజేసే అద్భుతమైన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది, ఇది అతని సహచరులపై కూడా ప్రభావం చూపుతుంది. అతను ఆటపై బలమైన అవగాహన కలిగిన తెలివైన ఆటగాడిగా పరిగణించబడ్డాడు, లోతు నుండి ఆటను నిర్వహించడంపై దృష్టి పెడతాడు. అతను 16 సంవత్సరాల 14 రోజుల వయస్సులో 2. బుండెస్లిగాలో అతి పిన్న వయస్కుడైన అరంగేట్రం చేయడం ద్వారా చరిత్ర సృష్టించాడు. కైసర్స్లాటర్న్పై 6–1 తేడాతో ఆధిపత్య విజయం సాధించిన సమయంలో, అతను –పోకల్ (జర్మన్ కప్)లో హెర్తా తరపున తన మొదటి సీనియర్ గోల్ చేశాడు. ఈ ప్రక్రియలో, అతను –పోకల్ యుద్ధానంతర చరిత్రలో అతి పిన్న వయస్కుడైన గోల్ స్కోరర్ అయ్యాడు, మాజీ బోరుస్సియాను బద్దలు కొట్టాడు. డార్ట్మండ్ మిడ్ఫీల్డర్ జూడ్ బెల్లింగ్హామ్ రికార్డు. అతను హెర్తా తరపున గోల్స్ చేసిన అతి పిన్న వయస్కుడిగా కూడా నిలిచాడు. కెన్నెట్ ఐచోర్న్ ప్రత్యేకంగా చేసేది ఏమిటి? అసాధారణ ప్రతిభ %ు% మనస్తత్వం: సహచరులు మరియు కోచ్లు అతన్ని "అద్భుతమైన, అసాధారణమైన ప్రతిభ"గా అభివర్ణిస్తారు మరియు అతని మానసిక దృఢత్వం మరియు అంకితభావాన్ని ప్రశంసిస్తారు. కొన్ని సంవత్సరాల క్రితం అతని స్థితిస్థాపకత గురించి ప్రశ్నలు తలెత్తినప్పుడు అతని శరీరాన్ని మెరుగుపరచడానికి కృషి చేసినందుకు అతను ప్రశంసలు అందుకున్నాడు. వేగవంతమైన ఇంటిగ్రేషన్: అతని వయస్సు ఉన్నప్పటికీ, అతను మొదటి-జట్టు రెగ్యులర్ అయ్యాడు, 2. బుండెస్లిగాలో బహుళ ప్రదర్శనలు ఇచ్చాడు మరియు జర్మనీ అండర్-17 జాతీయ జట్టుకు కెప్టెన్గా ఉన్నాడు, ఇప్పటివరకు అతను ఆడిన నాలుగు ప్రదర్శనలలో రెండుసార్లు గోల్ చేశాడు. 'బేరం'లో జర్మన్ ప్రతిభ అందుబాటులో ఉంది కెన్నెట్ ఐచోర్న్ అతని ప్రస్తుత విడుదల నిబంధన కారణంగా "బేరం"గా అభివర్ణించారు. విదేశీ క్లబ్‌ల కోసం హెర్తా అడిగే ధర దాదాపు ఆ20 మిలియన్లు ఉంటుందనేది, నివేదికలు ఆకర్షణీయమైన విడుదల నిబంధనను సూచిస్తున్నాయి, బహుశా ఆ10–12 మిలియన్లు, కానీ ఖచ్చితంగా 'సరిపోయేది'. గత కొన్ని నెలలుగా, ఐచోర్న్ ఆసక్తి "అపూర్వమైన" క్రూరత్వంతో పురోగమిస్తోంది, అనేక యూరోపియన్ పవర్హౌస్‌లు అతని పురోగతిని ట్రాక్ చేస్తున్నాయి. బేయర్న్ మ్యూనిచ్ మరియు %ు:తీగ లీగ్స్ వంటి జర్మన్ దిగ్గజాలు దేశీయ వేటలో ముందున్నాయని నివేదించబడింది, బోరుస్సియా డార్ట్మండ్, ఐన్ట్రాక్ట్ ఫ్రాంక్ఫర్ట్ మరియు బేయర్ లెవర్కుసేన్ కూడా మిడ్ఫీల్డ్ ఆసక్తి చూపుతున్నాయి. మాంచెస్టర్ యునైటెడ్, లివర్పూల్, ఆర్సెనల్ మరియు మాంచెస్టర్ సిటీ వంటి కొన్ని అగ్ర యూరోపియన్ క్లబ్‌లు, యూరప్ అంతటా ఉన్న క్లబ్‌లు ప్రస్తుతం బుండెస్లిగా 2లో ఆడుతున్న టీనేజ్ సంచలనంపై తమ దృష్టిని తిరిగి క్రమానుగతం చేసుకునేలా చేసింది. 2009లో జన్మించిన కెన్నెట్ ఐచోర్న్, అలాగే రియల్ మాడ్రిడ్, బార్సిలోనా మరియు పారిస్ సెయింట్-జర్మైన్ కూడా లింక్ చేయబడ్డాయి. అతని పరిస్థితిలో ఇటీవలి పరిణామాలు హెర్తా ఐచోర్న్ కొత్త దీర్ఘకాలిక ఒప్పందానికి కట్టుబెట్టాలని తొలగిస్తున్నాయని సూచిస్తున్నాయి.

# కోహ్లీ మరో సెంచరీ




దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు మ్యాచ్ల సిరీస్లోని రెండవ మ్యాచ్లో విరాట్ కోహ్లీ వరుసగా రెండో వన్డే సెంచరీ సాధించాడు. రాంచీలో మ్యాచ్ గెలిచే సెంచరీ సాధించిన తర్వాత, రాయ్పూర్లో కూడా తన ఫామ్ను కొనసాగించాడు, 90 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేశాడు. కుడిచేతి వాటం బ్యాట్స్మెన్ తన 53వ వన్డే సెంచరీని సాధించాడు. అతను తన 84వ అంతర్జాతీయ సెంచరీని సాధించాడు. తన సెంచరీ పూర్తి చేసిన తర్వాత, పతకం గెలిచిన తర్వాత తన విజయాన్ని జరుపుకునే ఒలింపియన్ లాగా కోహ్లీ గాలిలోకి దూకాడు. అతని హెల్మెట్ తీసివేయబడింది మరియు ప్రేక్షకులు అతనిని ఉత్సాహపరిచినందుకు బిగ్గరగా నినాదాలు చేశారు. 37 ఏళ్ల అతను 93 బంతుల్లో 102 పరుగులు చేసి భారత జట్టును బలమైన దశలో వదిలిపెట్టాడు. అతను ముందు రెండు ఇన్నింగ్స్‌లో, కోహ్లీ 50బి మరియు 135 పరుగులు చేశాడు. రాయ్పూర్లో సెంచరీతో, వన్డేల్లో వరుసగా మూడు లేదా అంతకంటే ఎక్కువ ఇన్నింగ్స్‌లో 50+ స్కోర్లను (13) నమోదు చేసిన బ్యాట్స్మన్గా నిలిచాడు. 50 ఓవర్ల ఫార్మాట్లో రోహిత్ శర్మ (11) మరియు సచిన్ టెండూల్కర్ (10) తర్వాతి స్థానంలో ఉన్నారు. అలాగే, కోహ్లీ ఇప్పుడు వరుసగా రెండు లేదా అంతకంటే ఎక్కువ వన్డే ఇన్నింగ్స్‌లో 11 వేర్వేరు సెంచరీలు చేశాడు. దక్షిణాఫ్రికాకు చెందిన ఎబి డివిలియర్స్ ఆరు సెంచరీలు చేశాడు. ఆస్ట్రేలియా సిరీస్లోని చివరి మ్యాచ్లో కోహ్లీ అద్భుతమైన ఫామ్లో ఉన్నాడు, మొదటి రెండు మ్యాచ్లలో రెండు డకౌట్లు చేసిన తర్వాత. అలాగే, 2027 వన్డే ప్రపంచ కప్ జట్టులో అతని మరియు రోహిత్ శర్మల చేరిక గురించి చాలా చర్చలు జరుగుతున్నందున, ప్రస్తుత దశలో కోహ్లీ ఫామ్ అతనికి చాలా కీలకం. ఈ ద్వయం చేరిక చుట్టూ అనిశ్చితి ఉంది, భవిష్యత్తులో జట్టులో తమ స్థానాన్ని నిలుపుకోవడానికి వారు స్థిరమైన ప్రదర్శనలు ఇవ్వాల్సి ఉంటుందని కొన్ని మీడియా నివేదికలు సూచించాయి. రుతురాజ్ గైక్వాడ్ తొలి వన్డే సెంచరీ సాధించాడు జట్టు 62/2 వద్ద ఉన్న తర్వాత కోహ్లీతో రుతురాజ్ కీలకమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. మూడో వికెట్కు 195 పరుగులు జోడించిన అతను, ఈ ప్రక్రియలో తన తొలి వన్డే సెంచరీని నమోదు చేశాడు. కుడిచేతి వాటం బ్యాట్స్మన్ 83 బంతుల్లో 105 పరుగులు చేసి మార్కో జాన్సెన్ బౌలింగ్లో ఔటయ్యాడు.

## మార్కరమ్ సెంచరీతో గెలుపు




విరాట్ కోహ్లీ 53వ వన్డే సెంచరీ, రుతురాజ్ గైక్వాడ్ తొలి సెంచరీ దక్షిణాఫ్రికా జట్టు సమిష్టి కృషితో చెలరేగిపోయాయి. బుధవారం భారత్లో జరిగిన రెండో వన్డేలో దక్షిణాఫ్రికా నాలుగు వికెట్ల తేడాతో సిరీస్ను సమం చేసింది. 359 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఐడెన్ మార్క్రామ్ (110) అద్భుతమైన సెంచరీ, డెవాల్డ్ బ్రెవిస్ 34 బంతుల్లో 54 (1x4, 5x6) మరియు మాథ్యూ బ్రీట్జ్కే 68 పరుగులు చేసి బ్యాటింగ్కు దిగారు. సిరీస్ను నిర్ణయించే మూడవ మరియు చివరి వన్డే శనివారం విశాఖపట్నంలో జరుగుతుంది. రెండవ అర్ధభాగంలో భారీ మంచుతో కురుస్తున్న మంచు భారత బౌలర్లకు కష్టతరం చేయడమే కాకుండా, ప్రసిద్ధ్ కృష్ణ (2/79) పేలవమైన రిటర్న్ కూడా వారికి సహాయం చేయకపోవడంతో భారత్ జట్టు భయంకరమైన స్కోరును సాధించిన తర్వాత కూడా ఓడిపోయారు. టెంబా బావుమా (46)ను అవుట్ చేయడం ద్వారా రెండు వికెట్ సెంచరీ భాగస్వామ్యాన్ని బద్దలు కొట్టిన ప్రసిద్ధ్, చివరికి ఆట చివరిలో బ్రీట్జ్కేను లెగ్-బిఫోర్లో పిన్ చేయడంలో సరైన పాత్ర పోషించాడు. ఆ తర్వాత, అర్ష్దీప్ సింగ్ (2/54) ప్రమాదకరమైన మార్కో జాన్సెన్ (2)ను అవుట్ చేశాడు, కానీ కార్బిన్ బాష్ (15 బంతుల్లో 29 నాటౌట్), కేశవ్ మహారాజ్ (14 బంతుల్లో 10 నాటౌట్) ఇంకా నాలుగు బంతులు మిగిలి ఉండగానే ప్రోటీస్ను అధిగమించారు. మార్క్రామ్ లైట్ల కింద ఫ్లాట్ డెక్ను ఉపయోగించి భారత్పై తన తొలి సెంచరీని నమోదు చేశాడు మరియు దక్షిణాఫ్రికాకు పై నుండి భారీ సహకారాన్ని అందించాడు. ఓపెనింగ్ భాగస్వామ్యంలో అతను వొవెన తీసుకున్నాడు, అర్ష్దీప్ తొలి ప్రయత్నంలో క్వింటన్ డి కాక్ (8)ను కోల్పోయినప్పటికీ, రెండవ వికెట్కు 101 పరుగులు జోడించడానికి బావుమాలో స్థిరమైన భాగస్వామిని మార్క్రామ్ కనుగొన్నాడు. బావుమా మరొక చివర నుండి స్ట్రైక్ను పెంచడంతో మార్క్రామ్ దూకుడుగా ఉండాల్సి వచ్చింది. మార్క్రామ్ తన శక్తితో పాటు కొంత కళాత్మకతతో ఇన్నింగ్స్‌ను అంతరాలను ఛేదించాడు. భారత స్పిన్నర్లపై పాదాలను బాగా ఉపయోగిస్తూ అతను లైన్ ద్వారా మరియు బౌలర్ల తలపైకి కొట్టాడు, ఇన్నింగ్స్ ముందుకు సాగుతున్న కొద్దీ భారీ మంచు వారి పనిని మరింత కష్టతరం చేసింది. కానీ ఓపెనర్కు అదృష్టం కూడా ఉంది, ఎందుకంటే కుల్దీప్ యాదవ్ లాంగ్ ఆన్ వైపు చేసిన శక్తివంతమైన హిట్ బంతి యశస్వి జైస్వాల్ చేతుల్లోంచి సిక్సర్గా వెళుతుంది. క్యాచ్ తీసుకుంటే, మార్క్రామ్ 53 పరుగుల వద్ద పెవిలియన్ మంగించేవాడు. హర్షిత్ రాణా (1/70) వేసిన షార్ట్ అఫ్-కట్టర్లో మార్క్రామ్ వెనుదిరిగాడు, కానీ అతని అవుట్లో బ్రెవిస్ మరియు బ్రీట్జ్కే ఆతకట్టారు, వారు తదుపరి 64 బంతుల్లో 92 పరుగులు చేసి దక్షిణాఫ్రికాను పూర్తిగా నియంత్రణలోకి తెచ్చారు. భారీ సిక్సర్లతో కూడిన తన తర్వాత యాభై తర్వాత బ్రెవిస్ వెనుదిరిగాడు, బ్రీట్జ్కే వరుసగా రెండవ అర్ధ సెంచరీకి 68 పరుగులు చేశాడు. యాద్రుచ్ఛికంగా, 350 కంటే ఎక్కువ స్కోరు చేసినప్పటికీ భారత్ వన్డేలో ఓడిపోవడం.

## స్కేటింగ్ టోర్నమెంట్‌కు అడుగడుగునా ఆటంకాలే...!



విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ : జాతీయ రోలర్ స్కేటింగ్ టోర్నీ నిర్వహించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఆచరణలో విఫలం అవుతూనే వున్నాయి. టోర్నమెంట్ కు అంతా సిద్ధం అంటూ ఏపీ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ చేస్తున్న హడావుడి పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉందని క్రీడాకారులు అంటున్నారు. జాతీయ టోర్నమెంట్ కు దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల నుంచి 2వేల మందికి పైగా క్రీడా కారులు విశాఖ లో మకాం వేసినట్టు రోలర్ స్కేటింగ్ క్రీడా ప్రతినిధులు చెప్పిన ప్రకటన వాస్తవంగా లేకపోవడంతో పుడా పార్క్ లోని ఆ క్రీడా ప్రాంగణం బోసిపోయింది. స్థానిక స్కేటింగ్ అసోసియేషన్ ప్రతినిధులు అంతా ఏకమై అధికారులకు తప్పుడు నివేదికలు అందజేశారు. ఆ నివేదిక ఆధారంగానే అనుమతి లభించింది. కానీ అనుమతి లభించిన ఒకే ఒక్క రోజులో వేలాది మంది స్కేటర్లు అండమాన్, అరుణాచల ప్రదేశ్, అస్సాం, బీహార్, చత్తీస్గడ్, చండీఘర్, ఢిల్లీ, గోవా వంటి రాష్ట్రాల నుంచి రెండు వేల మంది ఎలా వస్తారన్న అనుమానం కాస్త ఆలోచిస్తే ఇట్టే అర్థం అయిపోతుంది. కానీ ప్రభుత్వ పెద్దలకు ఈ మర్మం అర్థం కాకపోవడానికి వెనుక లాబీయింగ్ పెద్ద ఎత్తున పని చేస్తున్నట్టు భావించాల్సి వుంది. మొత్తానికి 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు మాత్రం త్రిశంకు స్వర్గం లో కొట్టుమిట్టాడుతున్నాయి.

# సూర్య సినిమా

## 'మన శంకరవరప్రసాద్ గారు' సెకండ్ సింగిల్ శశిరేఖ



మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మాస్-అండ్-ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారులో నయనతార కథానాయికగా నటించింది. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై శ్రీమతి అర్చన సమర్పణలో సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. ఈ సినిమా సంగీత ప్రయాణం ఫస్ట్ సింగిల్ మీసాల పిల్లతో అద్భుతంగా ప్రారంభమైంది. ఇది 75 మిలియన్లం వ్యూస్‌ను సాధించింది. ఫస్ట్ సింగిల్ చార్ట్ బస్టర్ హిట్ తర్వాత, మేకర్స్ ఇప్పుడు సెకండ్ సింగిల్ అప్‌డేట్‌తో వచ్చారు. సెకండ్ సింగిల్ టైటిల్ శశిరేఖ. పోస్టర్ సూచించినట్లుగా, ఫుట్-ట్యాపింగ్ బీట్‌లతో నిండిన మరో మెలోడియస్ ట్రాక్ అవుతుందని హామీ ఇస్తుంది. చిరంజీవి అద్భుతమైన ఎనర్జీతో డ్యాన్స్ చేస్తూ అద్భుతమైన వైబ్‌ను జోడించింది. నయనతార స్టైలిష్ డ్యాన్స్ పోజ్‌లో ఆకట్టుకున్నారు. తెరపై ఈ జంట అద్భుతంగా కనిపించనున్నారు. అందమైన పోర్ట్ నేపథ్యంలో ఆకట్టుకునే కెమిస్ట్రీ విజువల్‌గా గొప్ప కొరియోగ్రఫీని సూచిస్తోంది.

భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూర్చిన ఈ పాట ప్రోమో డిసెంబర్ 6న విడుదల అవుతుంది. లిరికల్ వీడియో డిసెంబర్ 8న విడుదల అవు తుంది. పోస్టర్‌ను బట్టి చూస్తే, ఈ పాట కలర్ ఫుల్ విజు వల్ ట్రీట్‌గా ఉంటుంది. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న విక్టరీ వెంకటేష్ తన షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్నారు. ప్రొడక్షన్ పూర్తయ్యే దశకు చేరుకుంది. చిరంజీవి, వెంకటేష్ ఇద్దరూ కలిసి నటించిన మాస్ డ్యాన్స్ నంబర్ మరో మెయిన్ హైలైట్‌గా ఉండబోతోంది. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తుండగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్, ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్షన్‌ను పర్యవేక్షిస్తున్నారు.

## "కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్" ట్రైలర్ రిలీజ్

వినయ్ వర్మ, తమేశ్వరయ్య అక్కల, చంద్రకళా ఎస్, అర్జున్, సురభి లలిత, శ్రీకాంత్, బుగత సత్యనారాయణ, దినేష్, జోగారావు కీలక పాత్రల్లో నటించిన సినిమా "కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్". ఈ చిత్రాన్ని సుమలీల సినిమా బ్యానర్ పై ఎన్ హెచ్ ప్రసాద్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో పాటు మంచి సందేశాత్మక కథ కథనాలతో రూపొందిన "కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్" సినిమాను ఈ నెల 12న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నారు బాపిరాజు. హైదరాబాద్ ఫిలించాంబర్‌లో "కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్" సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శక నిర్మాత ఎన్ హెచ్ ప్రసాద్ మాట్లాడుతూ - నేను పూణె ఫిలిం ఇనిస్టిట్యూట్‌లో డైరెక్షన్ కోర్స్ చేశాను. గతంలో బంగారు పాదం అనే చిత్రాన్ని రూపొందించాను. ఇప్పుడు "కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్" సినిమాను మీ ముందుకు తీసుకొస్తున్నా. మాది బడ్జెట్ వైజ్ చిన్న సినిమా కానీ క్వాలిటీలో కాదు. నా దృష్టిలో మంచి సినిమా, చెడ్డ సినిమా రెండే ఉంటాయి. మా సినిమాకు శృంగారం, సెక్సువల్ డిజైర్స్ ఇతివృత్తంగా తీసుకున్నా ఎక్కడా అసభ్యత లేకుండా క్లీన్‌గా మూవీ చేశాం. సెన్సార్ వాళ్ల దృష్టి చిన్న సినిమాకు ఒకలా, పెద్ద సినిమాకు ఒకలా ఉంటుందనే విమర్శలు ఉన్నాయి. నాకూ అలాంటి భావనే కలిగింది. మా చిత్రాన్ని పొయెటిక్‌గా రూపొందించాం. కాళిదాసు మేఘదూతం, జయదేవుడి గీత గోవిందం...నుంచి కొన్ని కవిత్వాలు మా సినిమాలో ఉపయోగించాం. మా సినిమా రిలీజ్ అయ్యాక బాక్సాఫీస్ ఫలితం ఎలా ఉన్నా, మంచి సినిమా చేశారు, క్వాలిటీ మూవీ చేశారనే పేరు మాత్రం తప్పకుండా వస్తుంది అన్నారు.



## అర్నాల్డ్ ష్వార్జెనెగర్, డైరెక్టర్ జేమ్స్ కామెరాన్ "అవతార్: ఫైర్ అండ్ ఆష్"

లాస్ ఏంజిల్స్‌లో జరిగిన అవతార్: ఫైర్ అండ్ ఆష్ ప్రీమియర్‌కు టెర్మినేటర్ నటుడు అర్నాల్డ్ ష్వార్జెనెగర్ తన మిత్రుడు జేమ్స్ కామెరాన్‌కు మద్దతుగా హాజరయ్యారు. ఇద్దరూ టెర్మినేటర్ ఫ్రాంచైజీలో కలిసి పనిచేసిన దశాబ్దాల చరిత్రను పంచుకుంటున్నారు. ఇది యాక్షన్ సినిమాలో వారిని లెజెండ్స్‌గా నిలిపింది. ప్రీమియర్ వేడుక భారీ ఉత్సాహంతో నిండిపోయింది. ఈ ఏడాది అత్యంత ఆసక్తికరమైన రిలీజ్‌లలో ఒకటిగా నిలిచిన ఈ చిత్రంకు అభిమానులు, ఇండస్ట్రీ ఇన్‌సైడర్లు, మీడియాతో హోరెత్తించింది. కామెరాన్ సై-ఫై యూనివర్స్‌ను మరింత విస్తరించిన ఈ మూవీలో అద్భుతమైన విజువల్స్, ఎక్స్‌పాండెడ్ వరల్డ్‌బిల్డింగ్ ఉన్నాయి. ష్వార్జెనెగర్ రాకతో వేడుక మరింత ఆకర్షణీయంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం అద్భుతమైన ముందస్తు స్పందనలు అందుకుంది. విమర్శకులు దాని అద్భుత విజువల్స్, కొత్త పాత్రలు, స్కేల్, హార్ట్, సినిమాటిక్ ఆంబిషన్‌లను ప్రశంసించారు. అవ తార్: ఫైర్ అండ్ ఆష్ డిసెంబర్ 19న భారత్‌లో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం భాషల్లో థియేటర్లలో విడుదలవుతుంది.




## కొరియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో కొరియన్ డైరెక్టర్, ప్రొడ్యూసర్ యూ ఇన్-సిక్



ఎక్స్‌ట్రార్డినరీ, అటార్నీ వూ తో పాటు అనేక విజయవంతమైన కొరియన్ డ్రామాలతో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ కొరియన్ దర్శకుడు, నిర్మాత యూ ఇన్-సిక్, 2025 హైదరాబాద్ కొరియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో భాగంగా హైదరాబాద్ లో తన పర్యటనను విజయవంతంగా పూర్తి చేస్తుకున్నారు. డిసెంబర్ 1న, దర్శకుడు యూ హైదరాబాద్‌లోని ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్స్‌లో ఒక ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్‌కు నాయకత్వం వహించారు, అతని సృజనాత్మక, నిర్మాణ శైలి, తెర వెనుక అనుభవాల గురించి అరుదైన ఇన్ సైట్స్ అందించారు. ఈ సెషన్‌లో కె-డ్రామా అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తర్వాత, డైరెక్టర్ యూ హైదరాబాద్‌లోని ది లీలాలో తెలంగాణ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ టాలీవుడ్ నిర్మాతలతో సమావేశమయ్యారు. అభివృద్ధి చెందుతున్న కంటెంట్ ల్యాండ్‌స్కేప్, సహకార నిర్మాణ అవకాశాలు, వినోద రంగంలో కొరియా-భారతదేశ కొలాబరేషన్ బలోపేతం చేయడంపై చర్చలు జరిపారు. ఈ సమావేశంలో శ్రీ దిల్ రాజు, శ్రీ డి. సురేష్ బాబు, శ్రీ అల్లు అరవింద్, శ్రీ కె. ఎల్. నారాయణ, శ్రీ చిరంజీవి, శ్రీ నాగవంశి సూర్యదేవర, శ్రీ బన్నీ వాస్, శ్రీ ధీరజ్ మొగిలినేని, శ్రీ సుధాకర్ చెరుకూరి, శ్రీ శోభు యార్లగడ్డ, శ్రీ ఎస్.కె.ఎన్, శ్రీ రాజీవ్ రెడ్డి, శ్రీ ప్రశాంత్,నటుడు శ్రీ ఆనంద్ దేవరకొండ పాల్గొన్నారు. దర్శకుడు యూ ఇన్-సిక్ విజిట్ కొరియా, భారతదేశం మధ్య లోతైన సాంస్కృతిక, సినిమా సహకారాన్ని పెంపొందించడానికి, కంటెంట్ క్రియేషన్, క్రియేటివ్ ఎక్స్ చేంజ్, భవిష్యత్తులో మరిన్ని భాగస్వామ్యాలకు మార్గం సుగమం చేస్తుంది.

## ఆది పినిశెట్టి ఎంగేంజింగ్ థ్రిల్లర్ "డ్రైవ్" టీజర్

ఆది పినిశెట్టి హీరోగా నటిస్తున్న థ్రిల్లర్ మూవీ "డ్రైవ్". ఈ చిత్రంలో మడోన్నా సెబాస్టియన్ హీరోయిన్‌గా కనిపించనుంది. "డ్రైవ్" సినిమాను భవ్య క్రియేషన్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ వి. ఆనంద్ ప్రసాద్ నిర్మించారు. జెనూస్ మొహమద్ దర్శకత్వం వహించారు. ఈ నెల 12న "డ్రైవ్" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా టీజర్ ను రిలీజ్ చేశారు. "డ్రైవ్" సినిమా టీజర్ ఎలా ఉందో చూస్తే - తన తండ్రి స్థాపించిన ప్రజా మీడియా కార్పొరేషన్ వారసుడిగా సంస్థను విజయవంతంగా నిర్వహిస్తుంటాడు హీరో ఆది పినిశెట్టి. సౌత్ ఇండియాలో పేరున్న ఈ సంస్థ అక్కౌంట్స్ ను ఒక హ్యాకర్ హ్యాక్ చేస్తాడు. ఈ హ్యాక్ తో ప్రజా మీడియా కార్పొరేషన్ గౌరవం, క్రెడిబిలిటీ ప్రశ్నార్థకంలో పడతాయి. ఈ హ్యాకర్ ఎవరు ?, ప్రజా మీడియా కార్పొరేషన్ తో పాటు హీరో పర్సనల్ లైఫ్ ను ఎందుకు టార్గెట్ చేశాడు ?. ఆ హ్యాకర్ ను హీరో పట్టుకోగలిగాడా ? లేదా ? అనేది టీజర్ లో ఆసక్తి కలిగిస్తోంది.



## హారర్ థ్రిల్లర్ 'ఈషా' అందరినీ భయపెడుతుంది

ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి ఇలాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా 'ఈషా' పేరుతో ఓహారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకరాబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ఈ చిత్రాన్నిడిసెంబరు 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల రాజు వెడ్స్ రాంబాయి చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో



హెబ్బాపటేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం టైటిల్ అనౌన్స్‌మెంట్, గ్లింప్స్ విడుదల కార్యక్రమం గురువారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా చిత్ర సమర్పకుడు ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ " ఎన్నిసినిమాలు చేసినా, నా ప్రతి సినిమా తొలిసినిమాలా భావిస్తాను. ఈషా దర్శకుడు శ్రీనివాస్ నాకు పదిహేను సంవత్సరాల నుంచి తెలుసు. సినిమా అంటే ఎంతో పాషన్ ఉన్న వ్యక్తి, ఎంతో ఓపిక, ప్రతిభ ఉన్న దర్శకుడు. 24 క్రాఫ్ట్స్‌పై పట్టు ఉన్న వ్యక్తి. వాసు, వంశీ నాకు సోదరుల లాంటి వారు. నేను ఎప్పట్నుంచో చిన్నసినిమాలను ఆదుకునే వాళ్లు ఎవరైనా ఉండాలని... అనుకునేవాడ్ని. వాసు, వంశీ జర్నీచూస్తే నాకు వాళ్లు చిన్న సినిమాలకు ఇస్తున్న ఆశ, సపోర్ట్ ఎంతో గొప్పది. డబ్బుంటే సినిమా చేయవచ్చు.కానీ ఆ సినిమాను థియేటర్ వరకు తీసుకెళ్లాలంటే కేవలం డబ్బుంటే సరిపోదు. మంచి ప్లానింగ్ కావాలి. అది ఇప్పుడు వాసు, వంశీ చేస్తున్నారు' అన్నారు.

## అంతా దేవుడు దయ అనేసిన నటి!

ప్రణాళిక అన్నది అందరి విషయంలో ఒకేలా ఉండదు. కొందరి ప్రణాళిక సక్సెస్ అవుతుంది. మరికొంత మందిది ఫెయిల్ అవుతుంది. అందుకు కారణాలు అనేకం. కానీ దాని వెనుక దేవుడి రాత అన్నది ఒకటి రాసిపెట్టి ఉంటుందన్నది కొందరు నమ్మరు. మరికొంత మంది బలంగా విశ్వశిస్తారు. ఈ విషయంలో మలయాళ నటి సంయుక్తా మీనన్ తన కన్నా దేవుడినే ఎక్కువగా నమ్ముతానని చెప్పకనే చెప్పింది. కెరీర్ విషయంలో ఎన్నో ప్రణాళికలతో మొదలు పెడుతుంటాను. కానీ పరిణామాలు అందకు పూర్తి విరుద్ధంగా సాగుతుంటాయంది ముందు వెనకా అయిన చిత్రాలు: బింబిసార, విరూపాక్ష, సార్, భీమ్లా నాయక్ చిత్రాలకు ఒకేసారి సంతకం చేసానంది. కానీ వాటి విడుదలలు మాత్రం అనుకున్న విధంగా జరగలేదంది. ముందు అనుకున్నది వెనక్కి వెళ్లింది. వెనుక అనుకున్నది ముందుగా రిలీజ్ అయింది. అదే తరహాలో ఇప్పుడు కూడా జరుగుతుందని తెలిపింది. స్వయంభూ, నారీ నారీ నడుమ మురారీ, అఖండ-2తో పాటు పూరి జగన్నాద్ సినిమాలకు ఒకేసారి సంతకం చేసానంది. కానీ స్వయంభూ, నారీ నారీ నడుమ మురారీ ఇప్పటికే విడుదలవ్వాలి. కానీ అలా జరగలేదు. వాటికంటే ముందే అఖండ 2 రిలీజ్ అవుతుంది. . అదనపు సహాయానికి హామీ.. 2026లో ఆరేడు రిలీజ్ లు: ఇలా రిలీజ్ అన్నది ముందు..వెనుక అవ్వడంపై తానెప్పుడూ నిరుత్సాహపడలేదంది. నా ప్రణాళిక కంటే దేవుడి ప్రణాళికగా అవి రిలీజ్ అవుతున్నాయని పిస్తుంది. ఇలా సాగడమే మేలు అని అనిపిస్తుంది. దైవాన్ని మించి ఏదీ లేదు. అలా జరిగితే సంతోషమే కదా? అని చెప్పుకొచ్చింది. ఏడాది ముగింపులో అఖండ 2 తో రాబోతుంది. ఈ ఏడాది రిలీజ్ అవుతున్న ఒకే చిత్రమిది. కానీ 2026లో మాత్రం సంయుక్త మీనన్ నుంచి వరుస రిలీజ్‌లు కనిపిస్తున్నాయి. దాదాపు ఆరేడు సినిమాలు రిలీజ్ కానున్నాయి. బాలీవుడ్‌లో క్వీన్ ఆఫ్ క్వీన్స్‌లో నటిస్తోంది. రకుల్ ఆ వివరాల్లో మాత్రం గోప్యత: తెలుగులో స్వయంభూ, నారీ నారీ నడుమ మురారీ, పూరి-విజయ్ సేతుపతి సినిమాల్లో నటిస్తోంది. మాలీవుడ్‌లో రామ్, కోలీవుడ్‌లో బెంజ్ లో నటిస్తోంది. ఆన్ సెట్స్‌లో ఉన్న ఈ చిత్రాలన్నీ 2026లో రిలీజ్ అయ్యే చిత్రాలే. వీటిపై మంచి అంచనాలున్నాయి. 2024లో కూడా అమ్మడు హీరోయిన్ గా నటించిన సినిమా ఏదీ రిలీజ్ అవ్వలేదు. లవ్ మీ అనే చిత్రంలో గెస్ట్ అప్పిరియన్స్‌తో అలరించింది.



## 'సైక్ సిద్ధార్థ'లో వెరీ స్ట్రాంగ్ ఇండిపెండెంట్ విమెన్ క్యారెక్టర్ చేశాను

యంగ్ హీరో శ్రీనందు తన అప్ కమింగ్ మూవీ 'సైక్ సిద్ధార్థ'కు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా బ్యాకింగ్‌తో వస్తున్నారు. ఈ చిత్రానికి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి సంయుక్తంగా నిర్మించారు. మ్యాడ్ మాక్స్-స్టైల్ మ్యాడ్‌నెస్‌తో యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన సైక్ సిద్ధార్థ లో హై ఎనర్జీ ఎంటర్టైన్మెంట్ వుండబోతుంది. ఈ చిత్రంలో యామిని భాస్కర్ కథానా యికగా నటించగా, ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రీ, మౌనిక కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. డిసెంబర్ 12న సైక్ సిద్ధార్థ గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ యామిని భాస్కర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టు ఎలా వచ్చింది? కథ విన్నప్పుడు ఎలా అనిపించింది?**

నర్తనశాల తర్వాత రెండేళ్లు గ్యాప్ వచ్చింది. కోవిడ్ తర్వాత ఏం సినిమా, క్యారెక్టర్ చేయాలని ఆలోచిస్తున్నప్పుడు, డైరెక్టర్ వరుణ్ ఫ్రెండ్ మా కమ్యూనిటీ లోనే ఉంటాడు. మేము కలిసి వాకింగ్ చేస్తుంటాము. అప్పుడు ఈ కథ చెప్పాడు. డైవర్స్ తీసుకున్న అమ్మాయి, తనకు ఒక పిల్లాడు కూడా వుంటాడు. ఈ క్యారెక్టర్ చేస్తావా అని అడిగారు. కొత్తగా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ ఇప్పటివరకు నేను చేయలేదు. తర్వాత డైరెక్టర్ వరుణ్ ని కలిశాను. ఆయన కథ చెప్పిన విధానం నాకు చాలా నచ్చింది. వెరీ స్ట్రాంగ్ ఇండిపెండెంట్ విమెన్ క్యారెక్టర్ చేశాను. పర్ఫార్మెన్స్‌కి చాలా స్కోప్ ఉంది. కచ్చితంగా ఈ సినిమా తర్వాత నాకు మరిన్ని అవకాశాలు వస్తాయనే నమ్మకం ఉంది.

**ఈ సినిమా టీజర్ ట్రైలర్ బయటకు వచ్చిన తర్వాత అర్జున్ రెడ్డి తో పోలికలు వచ్చాయి కదా?**

పోస్టర్ లుక్కు అలా ఉంటుందేమో కానీ ఈ కథకు అర్జున్ రెడ్డికి సంబంధం లేదు. అర్జున్ రెడ్డి, సిద్ధార్థ ఈ రెండు క్యారెక్టర్‌లో టోటల్ డిఫరెంట్.

**ఈ సినిమాలో హీరోతో మీ జర్నీ ఎలా ఉండబోతుంది?**

ఇందులో నా క్యారెక్టర్ పేరు శ్రావ్య. ఒక హానికరమైన రిలేషన్ నుంచి బయటకు వచ్చి స్వతహాగా బ్రతకాలనుకుంటుంది. ఇదే సమయంలో సిద్ధార్థకి బ్రేక్ అప్ అయి ఉంటుంది. తను అన్ని వదిలేసి ఒక బస్తీలో ఉండడానికి వస్తాడు. అక్కడ మేము కనెక్ట్ అవుతాము. అప్పుడు ఒక ప్రేమ కథ మొదలవుతుంది. అక్కడి నుంచి చాలా బ్యూటిఫుల్ జర్నీ ఉంటుంది. ఇది ఒక సహజమైన ప్రేమ కథ. అందరూ రిలేట్ అయ్యేలా ఉంటుంది.



## 'బ్యాడ్ బాయ్ కార్తీక్' ఎమోషనల్ సాంగ్

హీరో నాగ శౌర్య యాక్షన్ ఎంటర్టైనర్ 'బ్యాడ్ బాయ్ కార్తీక్' తో అలరించబోతున్నారు. నూతన దర్శకుడు రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహించారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్ పై శ్రీనివాస రావు చింతలపూడి నిర్మించారు. ఇప్పటివరకు విడుదలైన పాటలు సూపర్ హిట్ అయ్యాయి, టీజర్ కూడా అద్భుతమైన స్పందన అం దుకుంది. సినిమాలోని పొమ్మంటే అనే ఎమో షనల్ పాటను విడుదల చేశారు. హారిస్ జయరాజ్ స్వరపరిచిన పొమ్మంటే, మెలోడీ, ఎమోషన్ ఆక ట్టుకుంది. విడిపోవడం వల్ల కలిగే బాధను, తోబుట్టువుల అనుబం ధాన్ని అందంగా ప్రజెంట్ చేసింది. రచయిత చంద్ర బోస్ మనసుకి హత్తుకునే సాహిత్యం రాశారు, గాయకులు విజయ్ యేసుదాస్, శక్తిశ్రీ గోపాలన్ తమ వోకల్స్ తో మరింత హార్ట్ టచ్చింగ్ గా మలిచారు. ఈ పాట చాలా కాలం పాటు నిలిచిపోతుంది. విజువల్ గా ఈ పాటలో నాగ శౌర్య, శ్రీదేవి విజయ్ కుమార్ మిస్ అండర్ స్టాండింగ్ ద్వారా విడిపోయిన బ్రదర్, సిస్టర్స్ గా కనిపించారు. వారి అద్భుతమైన పెర్ఫామెన్స్, అజయ్ ప్రజెన్స్ ట్రాక్ ఎమోషన్ ని మరింత పెంచింది. ఇది తోబుట్టువుల ప్రేమకు మనసుని కదిలించే సాంగ్. రసూల్ ఎల్లోర్ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు, ఎడిటింగ్ కోటగిరి వెంకటేశ్వర రావు, ఆర్ట్ డైరెక్షన్ రామాంజనేయులు నిర్వహిస్తున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044